www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శుక్రవారం | 4-8-2017 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 26 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: ద్వాదశి రా. 6.52 తదుపరి త్రయోదశి; నక్షత్రం: మూల రా. 9.02 తదుపరి పూర్వాషాఢ; వర్జ్యం: రా. 7.15-9.02; దుర్ముహూర్తం: ఉ. 8.32-9.23, మ. 12.47-1.38; అమృతఘడియలు: మ. 1.58-3.41; రాహుకాలం: ఉ. 10.30-12.00; సూర్యోదయం: 6.00; సూర్యాస్తమయం: 6.44 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

కేసీఆర్‌ది అధికార మదం..

పైశాచికత్వం

మా సంయమనానికీ హద్దుంటుంది: జానా



గురువారం విలేకరుల సమావేశంలో జానారెడ్డి

- సర్కారుది అనుభవరాహిత్యం, అడ్డగోలుతనం
- కడుపు మండినపుడు జనం కోర్టుకు వెళ్తారు
- కాంగ్రెస్‌కు సంబంధం లేదు: జానా, షబ్బీర్ అలీ
- కేసీఆర్‌లో ఓటమి భయం కనిపిస్తోంది: ఉత్తమ్
- మీడియా భేటీలో జడ్జిలకు అప్పీలు చేస్తారా?: భట్టి
- తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ పిశాచా?
- ముక్కు నేలకు రాస్తే కేసీఆర్‌కు ముక్కే మిగలదు
- న్యాయవ్యవస్థను కించపరిచేలా సీఎం వ్యాఖ్యలు
- కేసీఆర్.. తెలంగాణకు పట్టిన శని: జీవన్‌రెడ్డి
- కేసీఆర్.. కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకో: లెఫ్ట్
- సీఎంను 'కొడుకా' అంటే భరిస్తారా: రేవంత్
- మోదీ మాటల్ని కేసీఆర్ వక్రీకరించారు: బీజేపీ

హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్‌ది అధికార మదం అని, ముఖ్యమంత్రిగా ఉండి పైశాచికంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత కె.జానారెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా, జాతీయ పార్టీగా తాము కూడా ఓపికగా, సంయమనం పాటించడానికీ ఒక హద్దు ఉంటుందన్నారు. సీఎం అనేకసార్లు అనుచిత భాష ఉపయోగించినా తాము సున్నితంగా వ్యవహరించామని, కానీ.. ఇప్పుడు పరిస్థితి హద్దు దాటిపోయిందని అన్నారు. తాము కూడా తీవ్ర పదజాలం ఉపయోగించాల్సిన అవసరం ఉందని, కానీ.. తమకు సంస్కారం అడ్డువస్తోందని తెలిపారు. అయితే సీఎం పీఠంపై కూర్చొన్న వ్యక్తి ఏహ్యం కలిగేలా మాట్లాడుతున్న భాష చూస్తే అంతకు రెండు మూడు రెట్లు అధికంగా మాట్లాడాలనిపిస్తోందని, తెలంగాణ

మిగతా 11వ పేజీలో...



రియల్ దందాకు చెల్లు

ఇంటికి భరోసా

డెవలప్‌మెంట్‌కు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- ఏజెంట్లు, బ్రోకర్లూ రెరా పరిధిలోకి
- వారూ రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందే
- లేటైతే కొనుగోలుదార్లకు పరిహారం
- వ్యయం పెరిగితే బిల్డర్లకు చెల్లించాలి
- నిర్ణీత ఫార్మాట్‌లో అమ్మకపు ఒప్పందం
- 2017 జనవరి 1 నుంచే అమలు
- ఉల్లంఘిస్తే జైలు శిక్ష, జరిమానా

రియల్ ఎస్టేట్ చట్టం రూల్స్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రియల్ దందాలకు ముకుతాడు వేసేలా కేంద్రం తెచ్చిన స్థిరాస్తి నియంత్రణ, అభివృద్ధి చట్టం తెలంగాణలో అమల్లోకి వచ్చింది. అనుమతి పొందిన ప్రాజెక్టులన్నీ 2017 జనవరి 1 నుంచి ఈ చట్టం పరిధిలోకి రానున్నాయి. రియల్ వ్యాపారులు, సంస్థలు, సొసైటీలతో పాటు భూములు అమ్మిపెట్టే బ్రోకర్లు కూడా యాక్ట్ పరిధిలోకి వచ్చారు. వారంతా రిజిస్ట్రేషన్ చేసుకొన్నాకే పక్కాగా వ్యాపారం చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు 'రియల్ ఎస్టేట్ (నియంత్రణ, అభివృద్ధి) చట్టం నిబంధనలు-2016'ను తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పురపాలకశాఖ ఇన్‌చార్జి ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ ఈమేరకు జీవో నెం.202తో రూల్స్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో.. రాష్ట్రంలోని రియల్ వ్యాపారమంతా చట్టం పరిధిలోకి, ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చింది. దేశంలో విచ్చలవిడిగా జరుగుతున్న స్థిరాస్తి వ్యాపారాన్ని కట్టడి చేయడానికి కేంద్రప్రభుత్వం 2016 మార్చిలో పార్లమెంట్‌లో చట్టాన్ని

మిగతా 5వ పేజీలో...


సర్కారు ఎట్లుంది?
కేశవరం, లక్ష్మాపూర్ ప్రజలను ఆరా తీసిన ముఖ్యమంత్రి కేసీఆర్



గొర్రెల రీసైక్లింగ్!

మన గొర్రెలే పక్క రాష్ట్రాలకు తరలింపు.. తిరిగి తీసుకొచ్చి లబ్ధిదారులకు పంపిణీ

- దళారులు, పశు వైద్యుల మాయాజాలం
- యూనిట్ మీద రూ.20 వేల వసూళ్లు
- పక్కదారి పడుతున్న గొర్రెల పథకం
- ఆసక్తి లేని వారికీ యూనిట్ల పంపిణీ
- ఎంతకైనా అమ్మేస్తున్న లబ్ధిదారులు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

గొల్ల కుర్మలకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'గొర్రెల పంపిణీ' పథకానికి దళారులు, పశు వైద్యులు దారుణంగా గండికొడుతున్నారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాన్ని పక్క దోవ పట్టిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కొన్న గొర్రెలను మాత్రమే పంచాలనే నిబంధనకు తూట్లు పొడిచి.. తెలంగాణ జిల్లాల్లో కొన్న గొర్రెలను ఇతర రాష్ట్రాలకు మళ్లించి, అక్కడ కొన్నట్టుగా చూపి, మళ్లీ వాటిని



మిగతా 11వ పేజీలో...

లొద్దిగూడలో ఇంటింటి సర్వే

- తెలంగాణ ఉద్దానానికి చేరిన వైద్య బృందం
- రోగులపై ఆరా.. కొందరికి ప్రాథమిక పరీక్షలు
- పదిమందికి కిడ్నీవ్యాధి?.. రిమ్స్‌కు తరలింపు
- నేడు గ్రామంలో రక్త, నీటి నమూనాల సేకరణ
- రేపు ఊరికి చేరుకోనున్న నిమ్స్ వైద్యులు


లొద్దిగూడలో పరీక్షలు నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో కుమరం బాలు

'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

ఆసిఫాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆ గ్రామస్థుల కన్నీటి చెమ్మలో ఇప్పుడో ఆశాజ్యోతి! ఇకనైనా తమకు పూర్తిస్థాయి చికిత్స అందుతుందని.. కిడ్నీవ్యాధి నుంచి పూర్తి స్వస్థత చేకూరుతుందని వారిలో ఓ నమ్మకం! ఈ మహమ్మారి తమ ఊరును పట్టిపీడించడం వెనుక ఉన్న కారణాన్ని ఇప్పటికైనా అధికారులు తెలసుకొని.. నివారణ చర్యలు చేపడతారని ఓ విశ్వాసం! కుమరంభీం జిల్లా లింగాపూర్ మండలం లొద్దిగూడ గ్రామస్థుల్లో నెలకొన్న ఆశలివి!! "తెలంగాణ ఉద్దానం" శీర్షికన కిడ్నీ వ్యాధిగ్రస్తులపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగంలో కదలిక తెచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప అధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌వో) కుమరం బాలు నేతృత్వంలోని ప్రత్యేక వైద్యబృందం గురువారం లొద్దిగూడను సందర్శించింది. మూత్రపిండాల వ్యాధి బారిన పడిన రోగుల గురించి ఆరా తీసింది. ఈ మేరకు వ్యాధితో

మిగతా 2వ పేజీలో...

ఇంగ్లిష్ వస్తేనే అమెరికాకు

16

- పాయింట్ల ఆధారంగా గ్రీన్‌కార్డు
- అమెరికాలో కొత్త వలస బిల్లు
- పూర్తిగా సమర్థించిన ట్రంప్

శ్రావణంలో గ్రీష్మతాపం!

2

- హిమాలయాల చెంతకు రుతుపవనద్రోణి
- అల్పపీడనం ఏర్పడేదాకా చెదురుమదురే
- 2వవారం నుంచి పవనాల్లో చురుకుదనం?
- తెలుగు రాష్ట్రాలపై కమ్ముతున్న వర్షాభావం



• అరుదైన గణపతి..

నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని శివాలయం పక్కన పురాతన గణపతి విగ్రహాన్ని గుర్తించారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన టంగుటూరి సైదులు ఇచ్చిన సమాచారంతో పురావస్తు పరిశోధకులు, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గురువారం ఈ విగ్రహాన్ని పరిశీలించారు. నల్ల శానపు రాతి గణేషుని విగ్రహం లలితాసనంలో కూర్చుని ఉంది. రెండు చేతులు, సహజ సిద్ధ ఏనుగు ముఖంతో కిరీటం లేకుండా ఉండడం ఈ విగ్రహం ప్రత్యేకత అని శివనాగిరెడ్డి తెలిపారు. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ అరుదైన విగ్రహానికి తెలంగాణ పురావస్తుశాఖ భద్రత కల్పించి సంరక్షించాలని ఆయన కోరారు.

- నకిరేకల్

సందర్శక వీసాలతో ఉద్యోగాలు

ఏజెంట్ల మోసం.. దుబాయ్‌లో భారతీయుల ఇక్కట్లు

- తిప్పిపంపేందుకు రాయబార కార్యాలయం ఏర్పాట్లు
- ఉద్యోగాల కోసం విజిట్ వీసాతో రావొద్దని సూచన



(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జింక గుర్నాథం.. చిత్తూరు జిల్లాకు చెందిన హర్షిత ఓ ఏజెంట్ ద్వారా దుబాయ్‌లో అడుగుపెట్టారు. అక్కడ జాబ్స్ కోసం కాళ్లరిగేలా తిరిగారు. ఇద్దరిలో ఒకరు ఎలాగోఅలా స్వదేశానికి వెళ్లిపోగా.. మరొకరు భారత్‌కు తిరిగి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కారణం.. వీరిని ఏజెంటు సందర్శకుల వీసాలతో ఇక్కడకు రప్పించడమే! వీరి మాదిరే సందర్శకుల వీసాతో చాలా మంది ఇక్కడకు ఉద్యోగాల కోసం వస్తున్నారు. ఇలా అభ్యర్థులు మోసపోతున్న కేసుల్లో భారతీయులే ఎక్కువగా ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. సందర్శకుల వీసా మాటున ఉద్యోగాల కోసం దుబాయ్‌కి రావొద్దని స్పష్టం చేసింది. ఉపాధి అవకాశాల తాలూకు పత్రాలు, పూర్తి వీసా అనుమతి పత్రాలతోనే ఇక్కడికి రావాలని సూచించింది. ఇటీవల సందర్శకుల వీసాతో ఉద్యోగాల కోసం దుబాయ్‌కి వెళ్లి పట్టుబడుతున్న కేసులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మోసాల గురించి తమకు అందుతున్న ఫిర్యాదుల్లో అధిక భాగం సందర్శక వీసాలపై వచ్చి ఉద్యోగాలు చేస్తున్నవారు, ఉద్యోగవకాశాలను అన్వేషిస్తూ దగాపడుతున్న వారు ఉంటున్నారని భారత రాయబార కార్యాలయ అధికారి విపుల్ పేర్కొన్నారు. కొంతమంది మహిళలను కూడా సందర్శక వీసాలపై తీసుకోవచ్చి ఇళ్లలో పనులు చేయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. అత్యవసర కేసుల్లో జోక్యంచేసుకోని యాజమానుల నుంచి బాధితుల అసలు పాస్‌పోర్టులను తీసుకోని స్వదేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. సందర్శక వీసాలపై వచ్చి ఉద్యోగాలు చేయడం సరికాదని, ఇలా వచ్చిన వారెంత మంది అనే విషయంలో తమ వద్ద పూర్తి సమాచారం లేదని తెలిపారు. అనేక కేసుల్లో ఏజెంట్లు... విమానాశ్రయాల్లో ఫోర్జరీ ఉపాధి వీసా చూపించి, అ తర్వాత దుబాయ్‌లో దిగినప్పుడు సందర్శక వీసాను అభ్యర్థుల చేతికి అందిస్తున్నట్లుగా తమకు తెలిసిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 186 మందిని స్వదేశానికి పంపించామని, నిరుడు 225 మందికి విమాన టికెట్లను ఇవ్వడం జరిగిందని విపుల్ చెప్పారు. గత ఆరు నెలలుగా తమకు 540 కార్మికులకు సంబంధించి ఫిర్యాదులు అందగా.. 250 కేసులను పరిష్కరించామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల నుంచి దుబాయ్‌కి సందర్శక వీసాలపై వచ్చే వారిలో వ్యభిచారిణులు మొదలు సాఫ్ట్‌వేర్ నిపుణుల దాకా ఉన్నారని వెల్లడించారు.

లోకం తీరు



6వ తరగతిలో 6 మార్కులు, 7వ తరగతిలో 7 మార్కులు వచ్చినప్పుడేమీ అనలేదు ఇప్పుడు కోప్పడితే ఎలా..

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	22.3	32.3
మహబూబ్‌నగర్	23.0	32.5
హైదరాబాద్	23.8	33.5
వరంగల్	26.0	34.5
నల్లగొండ	26.6	35.0
ఖమ్మం	27.0	34.0

• బడి కోసం జడ్జికి లేఖ!!



మూసివేసిన పాఠశాలను తెరిపించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులు హైకోర్టు జడ్జికి లేఖలు రాశారు. పాఠశాల తెరవాలంటూ 10 రోజులుగా ఆందోళన చేస్తున్నారు.

- పెద్దపల్లి

• బడి పిల్లల బహిర్భూమి వెతలు !



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల విద్యార్థులు వీరు. బహిర్భూమికి వెళ్లడానికి పాఠశాల నుంచి అర కిలోమీటరు దూరాన ఉన్న పొలాల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి వీరిది.

- సంగారెడ్డి



మండుటెండలో పరీక్ష

నారాయణపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట గ్రౌండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పరీక్ష రాసేందుకు 'పరీక్ష' తప్పలేదు. పాఠశాలలో అధికంగా ఉన్న విద్యార్థులకు సరిపడ గదులు లేవు. 6, 7, 8 తరగతుల విద్యార్థులకు పాఠశాల పక్కనే ఉన్న క్రీడా మైదానంలో ఏకంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు ఎండలోనే పరీక్షలు నిర్వహించారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు లోనయ్యారు. 6వ తరగతిలో తెలుగు, ఇంగ్లిష్ మీడియం కలిపి 89 మంది, 7లో 96 మంది, 8లో 160 మంది విద్యార్థులు ఉండడంతో తరగతి గదుల కొరతతో మూడు తరగతుల విద్యార్థులతో క్రీడా మైదానంలోనే పరీక్షలు రాయించారు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.



రుణ ఎగవేతదారులు టెర్రరిస్టుల కన్నా హీనం

బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఎగవేసే వారు టెర్రరిస్టుల కంటే హీనం. వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టొద్దు. మొండి బకాయి లవసూలుపై గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. రైతుల మొండి బకాయిల కన్నా కార్పొరేట్ కంపెనీల మొండి బకాయిలేఅత్యధికంగా ఉన్నాయి.

- లోక్‌సభలో టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్



తెలంగాణకు కేసీఆర్ దేవుడిలా దొరికారు

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో రాష్ట్రానికి సీఎం కేసీఆర్ దేవుడిలా దొరికారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. దేశంలోనే ఆదర్శ సీఎంగా నిలిచారు. అలాంటి సీఎంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు.

- హోంమంత్రి నాయిని

శ్రావణంలో గ్రీష్మతాపం!

హిమాలయాల చెంతకు రుతుపవన ద్రోణి.. అల్పపీడనం ఏర్పడేదాకా చెదురుమదురే

తెలుగు రాష్ట్రాలపై కమ్ముతున్న వర్షాభావం.. రెండోవారం నుంచి పవనాల్లో చురుకుదనం?

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

శ్రావణ, భాద్రపద మాసాలను కలిపి వర్ష రుతువుగా పిలుస్తారు. ముసురు వర్షాలుంటాయని శ్రావణంలో రైతుల ఇళ్లల్లో సాధారణంగా పెళ్లిళ్లు చేయరు. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. శ్రావణమాసంలో గ్రీష్మ రుతువు కొనసాగుతోంది. మేఘాల జాడ కనుచూపుమేరలో లేదని వాతావరణ నిపుణుడు ఆర్.మురళీకృష్ణ పేర్కొన్నారు. అందుకు తగినట్టుగానే తెలుగు రాష్ట్రాలను వర్షాభావం వెంటాడుతున్నది. ఉదయం నుంచే ఎండలు అదరగొడుతున్నాయి. మరోవైపు పంటలు ఎండుతున్నాయి. స్థానికంగా ఏర్పడిన క్యుములోనింబస్ మేఘాలతో అడపాదడపా వర్షాలు కురవడం తప్ప, రెండు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే పరిస్థితులు లేవు. సాధారణంగా ఈ సీజన్‌లో రుతుపవనాలు చురుగ్గా మారి, విస్తారంగా వర్షాలు కురవాలంటే రెండు అంశాలను ప్రాతిపదికగా తీసుకుంటారు. ఒకటి రుతుపవన ద్రోణి, రెండోది అల్పపీడనం. రెండు వారాల నుంచి ఉత్తరాదిలో తిష్ఠవేసిన రుతుపవన ద్రోణి ఈ సీజన్‌లో తొలిసారి గురువారం హిమాలయాల చెంతకు వెళ్లింది. అంటే వర్షాలు కురిసే వాతావరణం యావత్తూ హిమాలయాల పరిసరాల్లోని రాష్ట్రాలకే పరిమితమయిందన్నమాట! దీంతో దేశంలో మిగిలినచోట్ల వర్షాలు గణనీయంగా తగ్గుతాయి. అయితే తమిళనాడు, దానికి ఆనుకొని రాయలసీమలో వర్షాలు పెరుగుతాయి. గురువారం ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలపడే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు. కాగా ఈనెల రెండో వారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో రుతుపవనాలు తిరిగి పుంజుకుంటాయని వాతావరణ శాఖ, ఇస్రో అంచనా వేస్తున్నాయి. రానున్న 24 గంటల్లో రెండు రాష్ట్రాల్లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.



వాన కోసం వరదపాశం

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామంలో గురువారం వరుణుడి కరుణ కోసం పెద్ద ఎత్తున గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. అనంతరం వరద పాశం పోసి నాలుకతో నాకుతూ వరుణుడికి మొరపెట్టుకున్నారు. కాగా, వర్షాలు కురవాలని దేవుళ్లను ప్రార్థిస్తూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట గ్రామస్థులు గురు వారం మధ్నాహ్నం నుంచి 24 గంటల పాటు భజన కార్యక్రమం చేపట్టారు.

-మల్యాల/అచ్చంపేట



ఒకప్పుడు ఎండకు వానకు తడిసి బిక్కుబిక్కుమంటూ జీవనం గడిపిన పిట్టలోళ్లు నేడు డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి అడుగు పెట్టనున్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మందపల్లి మదిర పిట్టల వాడలో 20 కుటుంబాలు నివాసముంటున్నాయి. అడవిలోని పిట్టలను కొట్టుకొచ్చి వాటిని అమ్ముకుని జీవనం సాగించేవారు. గతేడాది దసరా రోజున మంత్రి హరీశ్‌రావు పిట్టల వాడలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తానని చెప్పి, శంకుస్థాపన కూడా చేశారు. అనుకున్న గడువు కన్నా (దసరా) ముందే పూర్తయిన ఆ ఇళ్లను శుక్రవారం దేవాదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

డ్రగ్స్‌ను పెంచింది టీడీపీ, కాంగ్రెస్సే

- ఉపాధ్యాయ ఖాళీలు త్వరలో భర్తీ
- గీత కార్మికులను వేధిస్తే వదలం: హరీశ్



సంగారెడ్డి (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్‌ను గత టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలే పెంచి పోషించాయని నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సంగారెడ్డి పాత డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో గురువారం ఎక్సైజ్‌శాఖ ఏర్పాటు చేసిన గుడుంబా నిర్మూలన - పునరావాస పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ భూతాన్ని విద్యార్థుల వరకు పాకించి వారి జీవితాలు నాశనమయ్యేలా కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు చేశాయన్నారు. గీత కార్మికులను వేధిస్తే ఉపేక్షించేది లేదని ఎక్సైజ్‌శాఖ అధికారులను హెచ్చరించారు. గుడుంబా తయారీని మానేసిన 7,086 మంది జీవితాల్లో వెలుగులు నింపేందుకు రూ.2 లక్షల సాయం ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.157 కోట్లు మంజూరు చేసిందన్నారు. కల్తీ విక్రయాలను అరికట్టేందుకు పీడీ యాక్టును అమల్లోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా హరీశ్‌రావు చెప్పారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతుల దిశగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.



లొద్దిగూడలో గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

లొద్దిగూడలో ఇంటింటి సర్వే

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నట్టుగా అనుమానిస్తున్న కొందరికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. గ్రామస్థుల్లో చౌహాన్ ఆనంద్‌రావు, ఆయన సతీమణి కమలాబాయి, రాథోడ్ చలాబాయి, సావిత్రిబాయి జాదవ్, కరుణజాదవ్, భీంరావు జాదవ్, రాథోడ్ జయవంత్‌రావు, శివలాల్ సహా పదిమందిని అనుమానిత వ్యాధిగ్రస్తులుగా వైద్యబృందం గుర్తించింది. ఈ మేరకు పూర్తి వైద్య పరీక్షల కోసం వారిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించాలని అధికారులు నిర్ణయించారు. కొందరు రోగులకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అధికారులు.. గ్రామంలో ఈ వ్యాధి ప్రబలడానికి దారి తీస్తున్న పరిస్థితులను తెలుసుకునేందుకు సిద్ధమయ్యారు. పూర్తి స్థాయిలో అధ్యయనం చేసేందుకు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల నుంచి రక్తనమునాలను సేకరించాలని నిర్ణయించారు. నీటి నమునాలనూ సేకరించనున్నారు. అలాగే గ్రామంలో కిడ్నీ వ్యాధి కారణంగా 60మంది మృతి చెందడంతో వారి కుటుంబాలకు సంబంధించిన నేపథ్యంపైనా అధ్యయనం చేయనున్నట్లు వైద్య బృందం 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించింది. కాగా, వ్యాధి తీవ్రత ఆధికంగా ఉన్న 10 మంది నుంచి వైద్య బృందం వివరాలను తెలుసుకుంది. కిడ్నీ వ్యాధిగ్రస్థులుగా అనుమానిస్తున్న భార్యాభర్తలు చౌహాన్ ఆనంద్‌రావు, కమలాబాయిలకు ముఖం వాచి, కాళ్ల చేతుల్లోకి నీరు చేరడాన్ని గుర్తించారు. ఆలాగే రాథోడ్ చలాబాయి, సావిత్రిబాయి జాదవ్‌లను పరీక్షించిన బృందం ప్రాథమికంగా వారి ఇద్దరికి ఒకే రకమైన వ్యాధి లక్షణాలున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా నడుం వద్ద విపరీతమైన నొప్పి ఉన్నట్లు బాధితులు వైద్య బృందానికి చెప్పడంతో వారికి పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. జాదవ్ కరుణ ఆనే అవివాహితకు నడుం నొప్పితో పాటు కాళ్లు, చేతులు, ముఖంలో వాపులు రావడాన్ని గుర్తించారు. భీంరావు జాదవ్ అనే బాధితున్ని పరీక్షించి కడుపు ఉబ్బడం, నడుమునొప్పి లక్షణాలను గుర్తించారు. రాథోడ్ జయవంత్‌రావు, శివలాల్ అనే బాధితులకు కాళ్లు, చేతుల వాపుతో పాటు రెండు మూత్ర పిండాలకు కూడా ఇన్‌ఫెక్షన్ సోకినట్లు గుర్తించి వారికి ఆత్యవసర వైద్యం చేయించాలని నిర్ధారణకు వచ్చారు.

బాధితులకు మెరుగైన చికిత్స: లక్ష్మారెడ్డి

హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి): లొద్దిగూడ కిడ్నీ బాధితులకు మెరుగైన చికిత్సను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామస్థులకు పరీక్షలు నిర్వహించేందుకు శనివారం నిమ్స్ బృందాన్ని లొద్దిగూడకు పంపనున్నారు. లొద్దిగూడ గ్రామస్థులను మూత్ర పిండాల వ్యాధి పీడిస్తున్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో గురువారం వైద్యశాఖ అధికారులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నేటి పెట్రో ధరలు (లీ.)


పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.69.54	పాత ధర 60.67
కొత్త ధర రూ.69.87	కొత్త ధర 60.95
పెరుగుదల 0.23 పైసలు	పెరుగుదల 0.28 పైసలు



కీళ్లవాతం ఔషధంతో రక్త కేన్సర్‌కు చికిత్స

లండన్: రక్త కేన్సర్‌తో బాధపడే రోగులకు కీళ్లవాతానికి ఉపయోగించే ఔషధంతో చికిత్స చేయొచ్చని యూకేలోని వర్సిటీ ఆఫ్ షెఫీల్డ్ పరిశోధకులు తెలిపారు. కీళ్లనొప్పులు నివారించేందుకు వాడే మెథోట్రెక్సేట్(ఎమ్‌టీఎక్స్)పై ప్రాథమిక పరీక్షలు నిర్వహించగా పాలీసైథేమియా వెరా(పీవీ) రక్త కేన్సర్‌కు చికిత్స అందించే ఆశాజనక ఫలితాలు వచ్చాయని వివరించారు. కాగా, అలర్జీ నివారణకు వాడే ఔషధాలతో కాళ్లలో రక్తం గడ్డకట్టడాన్ని సమర్థంగా తగ్గించొచ్చని తాజా అధ్యయనం తేల్చింది. శస్త్ర చికిత్స తర్వాత, లేక ఎక్కువ దూరం విమాన ప్రయాణం వల్ల వచ్చే డీప్ వీన్ థ్రాంబోసిస్ రాకుండా ఉండడానికి అలర్జీ మందులు బాగా పనిచేసినట్లు ఎలుకలపై చేసిన పరిశోధనల్లో వెల్లడైందని యూకే వర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్ పరిశోధకులు పేర్కొన్నారు.

సోలార్ కళ్ల జోడు



బెర్లిన్: సౌరశక్తిని ఉత్పత్తి చేసే స్మార్ట్ సోలార్ కళ్ల జోడును జర్మనీలోని కార్ల్‌స్రుహర్ ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నాలజీ(కిట్) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రంగురంగులతో, సగం పారదర్శకత, తేలికగా ఉండే ఆర్గానిక్ సోలార్ సెల్స్‌ను కలిగి ఉండే ఈ కళ్లజోడు కరెంట్‌ను ఉత్పత్తి చేసి వినికిడి పరికరాలు, స్టెప్ కౌంటర్లు పనిచేయడానికి ఉపయోగపడతాయట.



విఠల్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నేడు కామారెడ్డిలో విఠల్‌రెడ్డి అంత్యక్రియలు

కామారెడ్డి/హైదరాబాద్, ఆగస్టు 3: కామారెడ్డి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆయన చిన్న కుమారుడి ఇంట్లో మృతి చెందారు. మృతదేహాన్ని కామారెడ్డికి తరలించి స్వగృహంలో ఉంచారు. ఆయన భౌతికాయాన్ని గురువారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ తిర్మల్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. విఠల్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం నేతాజీ కాలనీలోని భూపుత్రమ్మ కల్యాణ మండపం సమీపంలో నిర్వహించనున్నారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

విఠల్‌రెడ్డి మృతిపై సీఎం కేసీఆర్ సంతాపం

కామారెడ్డి మొదటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మృతిపై సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విఠల్‌రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సిరిసిల్లలో కాంగ్రెస్, టీఆర్ఎస్ లొల్లి

- నేరెళ్ల, ముస్తాబాద్ ఘటనలపై పోటాపోటీ ధర్నాలు
- పెద్దపల్లిలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్

సిరిసిల్ల, పెద్దపల్లి ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీలు మృత్యు శకటాలై ప్రజల ప్రాణాలు తీస్తుంటే.. ప్రభుత్వ చర్యల మాట ఎలా ఉన్నా కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య మాత్రం అగ్గి రాజుకుంటోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరెళ్ల శివారులో జూలై 2న ఇసుక లారీ ఢీకొని బానాపురం భూమయ్య మృత్యువాత, ఆందోళన చేసిన 8 మంది గ్రామస్థులపై పోలీసుల థర్డ్ డిగ్రీని కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్రంగా దుయ్యబట్టగా.. ఈ నెల 2న ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెలో గన్నె శంకరయ్య అనే మరో రైతు అదే రీతిలో ఇసుక లారీ ఢీకొని మృతిచెందాడు. ఆ లారీ కాంగ్రెస్ నేతకు చెందిందని టీఆర్ఎస్ నాయకులు గురువారం గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. వారికి పోటీగా కాంగ్రెస్ పార్టీ కూడా ధర్నాకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మరోవైపు సీఎం కేసీఆర్ బాధిత కుటుంబాల పక్షాన మాట్లడకపోవడం, కాంగ్రెస్‌ను కేసుల పిశాచిగా అనడంపై తంగళ్లపల్లి మండలం తాడూర్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ నేతలు పూనుకున్నారు. ఈ విషయం తెలిసి దాదాపు 50 మంది టీఆర్ఎస్ నాయకులు తాడూరుకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వారిని నిలువరించారు. ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీపై సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు, నేరెళ్ల ఘటన దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి జిల్లాలో ఆ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేశారు.



పెద్దపల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్



గంభీరావుపేటలో ధర్నా చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

పసుపు బోర్డు ఏర్పాటు చేయండి

- ప్రధాని మోదీకి నిజామాబాద్ ఎంపీ కవిత వినతి

న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రధానిమోదీకి ఎంపీ కవిత, నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు విన్నవించారు. పసుపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, బోర్డు ఏర్పాటు ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఇంత సాంకేతిక వచ్చినా పసుపు పంట సాగు విధానంలో మార్పు రాలేదన్న విషయాన్ని వివరించగా ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారని, బోర్డు ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారన్నారు. బీడీ పరిశ్రమను జీఎస్టీ నుంచి మినహాయించాలని కూడా కోరామన్నారు. జగిత్యాల జిల్లాలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటు కోసం కేంద్ర గిరిజన శాఖమంత్రి జౌల్ ఓరంను కోరామని, రూ.350 కోట్ల విద్యుత్ బకాయిల కోసం విద్యుత్ శాఖ మంత్రి పియూష్ గోయల్‌ను కలిశామన్నారు.గల్ఫ్ వెళ్లి ఇబ్బంది పడుతున్న తెలంగాణ కార్మికుల సమ్యను విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.




ఢిల్లీలో ప్రధాని మోదీతో ఎంపీ కవిత

'సిస్టర్ ఫర్ ఛేంజ్'పై ప్రధాని ఆరా

రాఖీ పౌర్ణమి రోజు సోదరుడికి హెల్మెట్ బహుమతిగా ఇవ్వాలంటూ కవిత ప్రారంభించిన 'సిస్టర్ ఫర్ ఛేంజ్' ఆలోచన బాగుందని, రహదారి భద్రతపై సమాజానికి మేలు చేస్తుందని ప్రధాని అభినందించారని ఎంపీ కవిత అన్నారు. హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ కొట్టేలా నిబంధన పెడదామా అని ప్రధాని అడిగారన్నారు.

కేసీఆర్‌కు మతి భ్రమించింది: కూనంనేని



ఖమ్మం అర్బన్: సీఎం కేసీఆర్‌కు మతి భ్రమించిందని, ఆయన నోటి దురుసు వ్యాఖ్యలు మానుకోక పోతే ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఖమ్మంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులను పరుషపదజాలంతో దూషించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఆయనను ఖమ్మం జిల్లాలో అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆయన దొర పోకడలకు అద్దం పడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేనన్న భయం పట్టుకోవడం వల్లే కేసీఆర్ ఇలా పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కించ పరిచే విధంగా మాట్లాడటం, కమ్యూనిస్టులను నోటికొచ్చిన భాషతో దూషించటాన్ని తీవ్రంగా ఖండించారు.

వీధి కుక్కలా మొరగొద్దు: మల్లు రవి

బాలానగర్: సీఎం కేసీఆర్ తన స్థాయిని మరిచి, ముఖ్యమంత్రి పదవిని దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలపై వీధి కుక్కలా మొరగడం, బజారు కుక్కలా అరవడం ఎంత వరకు సమంజసమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శించారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్‌లో మాట్లాడారు. ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిసి కూడా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, అలాంటి సోనియాపై, కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్ తీవ్ర విమర్శలు చేస్తూ విశ్వాసఘాతుకానికి పాల్పడడం శోచనీయమని అన్నారు.

'నేరెళ్ల'పై చీఫ్ మినిస్టర్ చీప్‌గా మాట్లాడారు

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు
- ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్: ఎమ్మెల్యే చింతల



ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ : ప్రధాని మోదీ పరిపాలనలో, అమిత్ షా నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో మిషన్ సౌత్, మిషన్‌తెలంగాణే లక్ష్యంగా పెట్టుకున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. జగిత్యాలలో గురువారం జగిత్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మ్యూజియంలోకి వెళ్లడానికి పోటీ పడుతున్నాయని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్‌ను తెలంగాణలో దీటుగా ఎదుర్కొనే దమ్మున్న పార్టీ బీజేపీయే అని ధీమా వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల బాధితులను కలిసి మాట్లాడానని, వారిని చూస్తే బాధ వేసిందని, అలాంటి ఘటనపై చీఫ్ మినిస్టర్ చీప్‌గా మాట్లాడారని అన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను ఖర్చు చేస్తూ, తామే అభివృద్ధి చేసినట్లుగా సీఎం కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ఆరోపించారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురంలో ఆయన మాట్లాడారు

మాదిగలను విస్మరిస్తే బీజేపీని వదలం

- ఏపీ, టీఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీల ఆగ్రహం

న్యూఢిల్లీ: ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను విస్మరిస్తే బీజేపీ ప్రభుత్వాన్ని వదిపెట్టబోమని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎమ్మార్పీఎస్, మాదిగల జేఏసీ నాయకులు హెచ్చరించారు. మాదిగ మహిళా ఫోర్స్ ప్రెసిడెంట్ ఎబ్బెజీవ మాదిగ అధ్యక్షతన వర్గీకరణపై తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో జాతీయ సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి హాజరయ్యారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా నిరసనలు, ధర్నాలు జంతర్‌మంతర్‌లో చేస్తున్నా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని తప్పుపట్టారు.



సదస్సులో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పిడమర్తి రవి

ప్రసవాల్లో భద్రాద్రి ఏరియా ఆస్పత్రి ఫస్ట్

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రసవాల్లో రికార్డు సాధించింది. ఎక్కువ సంఖ్యలో ప్రసవాలు చేసి మరోసారి ప్రథమస్థానంలో నిలిచింది. నెలకు 91 ప్రసవాలను నిర్వహించాలనే లక్ష్యం ఉండగా భద్రాద్రి వైద్యశాల వైద్యులు 455 ప్రసవాలను చేశారు. ఇందులో సాధారణ ప్రసవాలు 234, సిజేరియన్‌లు 221. 431 ప్రసవాలను చేసి భద్రాచలం వైద్యశాల అధికారులు 2015లో రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలిచింది. తాజాగా మూడోసారి భద్రాద్రి వైద్యశాల 455 ప్రసవాలను నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా భద్రాచలం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ తమ వైద్యులు, సిబ్బంది సమష్టి కృషితోనే ఈ ఘనతను సాధించినట్లు తెలిపారు.

అత్యధిక పింఛన్లు ఇస్తున్నాం



- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి: జగదీష్‌రెడ్డి

నిర్మల్/నల్లగొండ, ఆగస్టు 3: పేద, బడుగు, బలహీన వర్గాలకు, బీడీ కార్మికులకు పెద్ద ఎత్తున పింఛన్లను మంజూరు చేసిన ఘనత టీఆర్ఎస్‌దేనని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నిర్మల్‌లో విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. 2018 జనవరి 1న ఇంటింటికి నీటిని భగీరథ పథకం ద్వారా అందిస్తామన్నారు. కడ్తాల్ నుంచి చించోలి వరకు రూ. 50 కోట్లతో నాలుగు లైన్‌ల రోడ్డు ఏడాదిలోగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. మెడిగడ్డ, సుందూరు, అన్నార, మిడ్ మానేరు ద్వారా వరద కాలువల్లో ఎల్‌యండికి నీరు పంపింగ్ చేసి లిఫ్టుల ద్వారా ఎస్సారెస్పీకి నీరందించనున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనం కోసం సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్‌ను ఇస్తున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలో జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. 24 గంటల కరెంట్‌ను తగ్గించాలని కోరడం సమంజసం కాదని, రైతులే ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకొని ఆన్-ఆఫ్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు వేముల వీరేశం, గ్యాదరి కిశోర్, పలువురు జడ్పీటీసీలు 24 గంటల కరెంట్ విషయంలో పునరాలోచన చేయాలని, రైతులకు కూడా ఆసక్తి లేదని, మోటార్లు నడవటం లేదన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ 24 గంటల కరెంట్ ఇవ్వాలన్న నిర్ణయం సీఎం కేసీఆర్ లక్ష్యమని, రైతులను బాగు చేయాలన్న ఉద్దేశంతో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొర్రెల రీసైక్లింగ్‌ను అరికట్టడం కోసం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో నిఘా ఉంచాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణాకు రోజు వారీ టార్గెట్

- సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

హైదరాబాద్: సింగరేణి సంస్థ ఈ ఏడాది నిర్దేశించుకున్న 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని చేరుకోవడానికి రోజు వారీ టార్గెట్‌లు పెట్టుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏరియా జనరల్ మేనేజర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. లక్ష్యాలను చేరుకోవడంలో ఇబ్బందులను చర్చించి, వాటి పరిష్కారానికి సూచనలు చేశారు. ఈఏడాది రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థల నుంచి బొగ్గుకు డిమాండ్ వచ్చిందని, దీన్ని అందుకోవడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సింగరేణిలో మరోసారి సమ్మె నోటీస్

మంచిర్యాల: సింగరేణి కాలరీస్‌లో వారసత్వ ఉద్యోగాల కోసం మరోసారి జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, బీఎంఎస్ సమ్మె నోటీసు జారీ చేశాయి. సమస్య పరిష్కారం కోసం జూలై 27న చీఫ్ లేబర్ కమిషనర్ న్యూ ఢిల్లీ, సింగరేణి సీఎండీ, తదితరులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు గురువారం జాతీయ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ తెలిపారు. తాము వారసత్వ ఉద్యోగాలు సాధించే వరకు పోరాడుతామని జనక్ ప్రసాద్ అన్నారు.

జూరాలకు తగ్గిన ఇన్‌ఫ్లో

గద్వాల: నారాయణపూర్ నుంచి జూరాలకు ఇన్‌ఫ్లో తగ్గింది. ప్రస్తుతం జూరాలకు 3800 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోంది. రెండురోజులుగా నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నీరు వస్తుందని ఆశించినా ఫలితం కానరాలేదు. నారాయణపూర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు 10 వేల క్యూసెక్కులు, కుడి కాలువకు 6వేల క్యూసెక్కులు విద్యుతుత్పత్తి కోసం మరో 6వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాలకు మాత్రం కేవలం 3800 క్యూసెక్కులకు మించి ఇన్‌ఫ్లో రావడం లేదు. జూరాల సామర్థ్యం 9టీఎంసీలకు గాను, ప్రస్తుతం 5.5 టీఎంసీల నీరుంది. నీరు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కాలువలకు వదులుతున్నారే తప్పా కృష్ణానదిలోకి విడుదల చేయకపోవడంతో జూరాలకు నీరు రావడం లేదు.

ఆ సమావేశాలతో మాకు సంబంధం లేదు

- డీఎస్‌వో తెలంగాణ ప్రకటన

హైదరాబాద్: ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ(డీఎస్‌వో) పేరుతో ఈ నెల 5,6 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలతో తమకు సంబంధం లేదని డీఎస్‌వో ప్రకటించింది. డీఎస్‌వో నుంచి రాష్ట్ర అ ధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మిగితా ప్రతినిధులు నవీన్‌రెడ్డి, ఎర్రబాబు, లెనిన్‌లను తొలగిస్తున్నట్లు డీఎస్‌వో ప్రకటించింది. డీఎస్‌వో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులకు, ప్రధాన కార్యదర్శికి సంబంధం లేకుండానే కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌వో ప్రధాన కార్యదర్శి జె ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెజారిటీ ఈసీ సభ్యులు ప్రధాన కార్యదర్శి పక్షాన్నే ఉన్నారని, ఒకరిద్దరు ఈసీ సభ్యుల సహకారంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాస్తవానికి డీఎస్‌వో స్వతంత్ర సంఘమని, దీనిపై భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మార్క్సిస్టు-లెనినిస్టు) యసీసీఆర్ఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ డీఎస్‌వోపై అధిపత్యం చెలాయిస్తుందన్నారు.

ఆర్డీవో, తహసీల్దార్ సహా ఐదుగురిపై కేసు నమోదు

- ముందే వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'

జనగామ, ఆంధ్రజ్యోతి: భూమి ఆక్రమణ, నష్టపరిహారం స్వాహా విషయంలో మాజీ సైనికోద్యోగి భార్య కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కేసుతో కోర్టు ఆదేశాల మేరకు జనగామ పోలీసులు మాజీ కౌన్సిలర్ పులిస్వామి, ఆర్డీవో ఎ.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, ఓ వీఆర్వో, మరో మహిళపై కేసు నమోదు చేశారు. భూ ఆక్రమణ, పరిహారం స్వాహా విషయమై కేసు నమోదు చేయాలని జనగామ కోర్టు ఏసీపీని ఆదేశించినట్లుగా ఆంధ్రజ్యోతి మినీలో జూలై 20న కథనం ప్రచురితమైన విషయం విదితమే. పత్రికలో వచ్చిన వార్తను జీర్ణించుకోలేని మాజీ కౌన్సిలర్ పులిస్వామి ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసంతో పాటు విలేకరి పాషాపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు విచారణ జరిపి వివిధ సెక్షన్ల కింద ఐదుగురి పై కేసు నమోదు చేశారు.

ప్రతి జిల్లాలో పోలీస్ క్వార్టర్స్

- హడ్కో ద్వారా రుణం: ఛైర్మన్ దామోదర్

హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి జిల్లాలో పోలీస్ సిబ్బందికి అన్ని సౌకర్యాలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మించనున్నట్లు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ వెల్లడించారు. వాటి నిర్మాణానికి అవసరమైతే హడ్కో రుణం పొందేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారని ఆయన తెలిపారు. కొత్త జిల్లాల్లో పోలీస్ భవనాల నిర్మాణం చేపట్టినట్లు గురువారం విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. ఆదిభట్లలో రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలీస్‌స్టేషన్ కార్పొరేట్ కార్యాలయాన్ని తలపిస్తోందని అన్నారు. కొత్త జిల్లాలలో నాలుగు ఎస్పీ కార్యాలయాలకు టెంటర్లు పిలవాల్సి ఉండగా, మిగతా వాటి పనులు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కేవలం పోలీస్ భవనాలే కాకుండా, ఇతర శాఖలు, విశ్వవిద్యాలయాల భవనాల నిర్మాణం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఈ ఏడాది రూ.300 కోట్ల టర్నోవర్ సాధించడం లక్ష్యంగా సంస్థ పని చేస్తోందన్నారు. కొత్తగా 116 పోలీస్‌స్టేషన్ భవనాలు, క్వార్టర్ల నిర్మాణానికి రూ.93.07 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, బడ్జెట్‌లో రూ.43కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో 74 పనులు చేపట్టామని వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో 24 పోలీస్ స్టేషన్లు రూ.48 కోట్ల వ్యయంతో నిర్మించినట్లు ఎండీ మల్లారెడ్డి తెలిపారు.



మాట్లాడుతున్న ఛైర్మన్ దామోదర్, ఎండీ మల్లారెడ్డి

ముగ్గురు రైతుల ఆత్మహత్య

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: అప్పుల బాధతో గురువారం ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం మాన్కపురంలో బాంద్రే అమర్‌సింగ్(20)దిగుబడులు రాక, అప్పులు పెరిగిపోయి పురుగు మందు తాగాడు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన బోడ కృష్ణ మూడెకరాలు కౌలు తీసుకుని పత్తివేశాడు. గతేడాది చేసిన అప్పులు అలాగే ఉండటం, ఈ సారి వేసిన పంట కూడా ఆశాజనకంగా లేకపోవటంతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వికారాబాద్ జిల్లా బూర్గుపల్లి గ్రామానికి చెందిన గంగారం నర్సింహులు తన రెండు ఎకరాలతో పాటు మరో మూడెకరాలు కౌలు తీసుకుని పత్తి, మొక్కజొన్న సాగు చేస్తున్నాడు. మూడేళ్లుగా పంటలు పండక అప్పుల్లో కూరుకుపోయాడు. ఈ సంవత్సరం కూడా మొక్కజొన్న, పత్తి పంటలు ఎండుముఖం పట్టడంతో పొలం వద్ద పురుగు మందు తాగాడు.

కాంగ్రెస్ విలవిల!

భారతీయ జనతాపార్టీకి అవకాశాలు తన్నుకొస్తుంటే, కాంగ్రెస్‌కు క్రమంగా చేజారిపోతున్నాయి. అష్టకష్టాల్లో ఉన్న కాంగ్రెస్ తనను చివరకు సుప్రీంకోర్టయినా ఆదుకోపోతుందా అని ఎంతగానో ఆశపడింది. 'నోటా'కు న్యాయస్థానం నో చెబుతుందని ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ ఎదురుదెబ్బతిన్నది. బ్యాలెట్‌పేపరుమీద ఉన్న అభ్యర్థులెవరికీ ఓటేసేది లేదనే హక్కు ప్రత్యక్ష ఎన్నికల్లోనే తప్ప, రాజ్యసభ ఎన్నికల్లో ఉండదన్న ఆ పార్టీ వాదనను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించడంతో ఎన్నికల సంఘం నిర్ణయమే అంతిమంగా నిలిచింది. 'నోటా' ప్రభావం గుజరాత్ రాజ్యసభ ఎన్నికలపైన, ప్రధానంగా అహ్మద్‌పటేల్ భవితవ్యంపైన తీవ్రంగా ఉండబోతున్నది. బీజేపీ తన్నుకుపోగా మిగిలిన ఎమ్మెల్యేలను కర్ణాటకలోని ఓ రిసార్టులో దాచుకుని, పటేల్ ఎన్నికకు ఇక ఢోకా లేదని ఊపిరిపీల్చుకున్న కాంగ్రెస్‌ను ఇలా వరుస సమస్యలు వెంటాడుతున్నాయి. బీజేపీ దాడినీ, దూకుడును తట్టుకోలేక అది విలవిల్లాడుతోంది.

అధికారిక లెక్కల ప్రకారం దేశంలో రెండవ ధనిక రాజకీయవేత్త అయిన కర్ణాటక కాంగ్రెస్ మంత్రి శివకుమార్‌పైన ఇన్‌కమ్‌టాక్సు అధికారులు సకాలంలో విరుచుకుపడి ఓ ఇరవైకోట్ల రూపాయల నగదూనట్రా పట్టుకున్నారు. ఆయనకు సంబంధించిన ఇతరత్రా 40 ఆస్తిపాస్తులను గాలించారు. ఈగల్టన్ రిసార్టులో బసచేసివున్న గుజరాత్ ఎమ్మెల్యేల జోలికి అధికారులు పోనేలేదని జైట్లీతో సహా బీజేపీ పెద్దలంతా వాదిస్తుంటే, అధికారులతో పాటు పారామిలటరీ సిబ్బంది కూడా లోపల ఎలా కదం తొక్కారో తెలియచెప్పే వీడియోను ఒక ఎమ్మెల్యే పోస్టు చేశారు. బిల్లు ఎవరుకడుతున్నారో, ఎంత కట్టారో అడుగుతూ అందరినీ తిరిగి గుజరాత్ పంపేయమని కౌంటర్ దగ్గర అధికారులు వీరంగం వేశారంటూ కొందరు ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. అక్కడున్న ఎమ్మెల్యేలతో మాకేం పని, పైగా ఇదేమైనా కొత్త కేసా? అంటూ అధికారులు సమర్థించుకుంటున్నారు. రిసార్టుమీద దాడి ఎమ్మెల్యేలను బెదిరించడానికేనన్న కాంగ్రెస్ విమర్శలో వాస్తవం లేదన్నప్పుడు ఆ దాడి ఇప్పుడే ఎంచుకొని జరపాల్సిన అవసరం ఏమాత్రం లేదు. ఎదుటిపక్షం ఎమ్మెల్యేలను ఎత్తుకుపోకుండా మూకుమ్మడిగా ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి తరలించడం, రహస్యంగా దాచడం, వారిని ఎవరితోనూ మాట్లాడనివ్వకపోవడం, ఫోన్లు లాక్కోవడం వంటివే నిజానికి వెగటు కలిగించే చర్యలు. ప్రజాస్వామ్య వాసనలు ఏమాత్రం లేని ఈ పోకడలను ఇంతకాలమూ భరిస్తూ వచ్చిన ప్రజలకు, ఇప్పుడు దాచివుంచిన ఎమ్మెల్యేలున్న చోటకు ప్రభుత్వాధికారులే నేరుగా ఏదో పనిగట్టుకొని పోయిన దృశ్యం మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నది. అధికార విపక్షాల ఈ వికృత క్రీడ ప్రజాస్వామ్య విలువలు ఎంతగా పతనమైపోయాయో తెలియచెబుతున్నది.

గుజరాత్‌లో కాంగ్రెస్‌కు 57 మంది ఎమ్మెల్యేలున్నందున నిజానికి సోనియా రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ విజయం నల్లేరుమీద నడక. కానీ, మోదీ బద్ధశత్రువు, విపక్ష కాంగ్రెస్ నాయకుడు శంకర్‌సిన్హ్ వాఘేలా ఈ ఎన్నికల ముందే పార్టీనుంచి బయటకు రావడం, ఆ తరువాత ఓ ఆరుగురు ఎమ్మెల్యేలు ఫిరాయించడం, మరో ఐదారుగురిని బీజేపీ అప్పటికే దారిలో పెట్టడంతో కాంగ్రెస్ విజయావకాశాలు ఒక్కసారిగా తారుమారైనాయి. అహ్మద్ పటేల్ ఓడిపోయిన పక్షంలో అది వ్యక్తిగతంగా సోనియాకు పెద్ద దెబ్బ. యావత్ కాంగ్రెస్ పార్టీని ఆమె మనసెరిగి నడిపిస్తున్న విశ్వాసపాత్రుడు ఆయన. అటువంటి వ్యక్తి ఓడిపోతే, తన మనిషినే గెలిపించుకోలేని దుస్థితిలోకి ఆమె జారిపోయిందన్న సందేశంతో పార్టీ అదుపు తప్పుతుంది. వాఘేలా దెబ్బకు ఓ ఇరవై మంది కాంగ్రెస్‌కు బై చెబుతారన్న భయం ఉన్న నేపథ్యంలో, రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేల ఓట్లు గంపగుత్తగా పడటం, అహ్మద్‌పటేల్ సునాయాసంగా నెగ్గడం అత్యంత ముఖ్యం. పటేల్ నెగ్గడమంటే సోనియా గెలవడమే. ఈ విజయం ప్రభావం ఈ ఏడాది చివర్లో గుజరాత్‌లో జరిగే శాసనసభ ఎన్నికలపై కచ్చితంగా ఉంటుంది. రిజర్వేషన్ వివాదంతో పాటీదార్లు, ఊనా ఘాతుకంతో దళితులు, జీఎస్టీతో వ్యాపారులు దూరమైపోయినందున శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం చాలా కష్టమని విశ్లేషకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో మరింత ఊపిరి పోసుకున్న కాంగ్రెస్, ఈ నాలుగు నెలల కాలంలో పార్టీని యుద్ధానికి సిద్ధం చేసి బీజేపీని బలంగా ఢీకొట్టడానికి సిద్ధపడుతున్నది. ఇంతలోగా కాంగ్రెస్ జవసత్వాలు తీసేయాలంటే రాజ్యసభ ఎన్నికల్లోనే పెద్ద దెబ్బ పడాలన్నది బీజేపీ భావన. పటేల్ ఓటమి, అమిత్‌షా విజయంతో రాష్ట్రంలో తాను బలం పుంజుకొని, కాంగ్రెస్ ఉసురు తీసేయాలన్నది లక్ష్యం. ఇందుకు బీజేపీ కనీవినీ ఎరగని రీతిలో అడ్డదారులన్నీ తొక్కుతుంటే కాంగ్రెస్‌కు కాళ్ళూచేతులూ ఆడటం లేదు. పార్టీలను చీల్చడంలో, ఫిరాయింపులు ప్రోత్సహించడంలో కాంగ్రెస్‌కు సాటిలేదని ప్రజాస్వామ్యప్రియులు దానిని ఆడిపోసుకొనేవారు. మోదీ–షా ద్వయం రాకతో ఈ విషయంలో కాంగ్రెస్ వెలవెలబోతున్నది. కమలం ధాటికి కాంగ్రెస్ విలవిల్లాడుతోంది. దాని దుస్థితిపట్ల సానుభూతి కలిగినా, అది నీతిసూత్రాలు వల్లిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. గోవా, అరుణాచల్‌ప్రదేశ్, బిహార్, తమిళనాడు, ఇప్పుడు గుజరాత్‌లో బీజేపీ నెరపుతున్న రాజకీయాన్ని చూసినప్పుడు అధికారం కోసం అది సర్వవ్యవస్థలను భ్రష్టుపట్టించడానికీ, ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేయడానికీ ఏమాత్రం వెనకడుగువేయబోదని అర్థమవుతోంది. పంజరంలో చిలక అంటూ సీబీఐని గతంలో సుప్రీంకోర్టు ఘాటుగా విమర్శించింది. మోదీ పాలనలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఇన్‌కమ్ టాక్స్ ఇత్యాది సంస్థలనేకం దానికి తోడైనాయి. బీజేపీ వికృత క్రీడను రాజకీయంగా తీసిపారేయడం దేశానికీ, ప్రజాస్వామ్యానికీ ఏమాత్రం మంచిది కాదు. పౌర సమాజం నుంచి బలమైన ప్రతిఘటన లేనిదే దీనికి ముగింపు ఉండదు.

శాస్త్రవేత్తలకో దిక్సూచి

భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించే ఉపన్యాసాలు చేసినపుడు ఉన్నతమైన కలలు కనండి, అందుకు మార్గం సుగమం చేసుకోండి, వాటిని వాస్తవ రూపం దాల్చేందుకు కృషి చేయండి అని చెప్పేవారు. దాంతో పాటు ఆయన చేసిన సూచన ఒక్కటే ప్రశ్నించండి... అనుమానం వచ్చిన అంశంపై ప్రశ్నించినపుడే మీకు గోప్యంగా ఉన్న అర్థంకాని అంశాలపై మీరు దృష్టిసారించేలా అదో మార్గదర్శనం అవుతుంది అని చెప్పేవారు.



ప్రపంచంలో గొప్పవారిగా ఖ్యాతి గడించిన వారంతా చెప్పేది... 'ప్రశ్నించండి... అది మిమ్మల్ని పరిశోధనల వైపు మళ్లిస్తుంది' అని. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రస్తుత విద్యారంగం నీరుగారుస్తోంది. గొప్పవాళ్లయిన ప్రతి ఒక్కరూ తమ ఉపన్యాసాల్లో చెప్పే అంశం ప్రశ్నించడం. సీసీఎంబీ వ్యవస్థాపక శాస్త్రవేత్త పుష్పమిత్ర భార్గవ కూడా అదే రీతిన ఎదిగిన వ్యక్తి. ఆయన శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్త. అనేక సమస్యలకు పరిష్కారాలు సూచించిన సామాజిక వేత్త. విజ్ఞాన శాస్త్రాన్ని, సామాజిక శాస్త్రాన్ని, హేతువాద దృక్పథాన్ని మేళవించి మార్గదర్శకంగా నిలిచారు. మూఢనమ్మకాలను వ్యతిరేకించారు. ఎవరూ అశాస్త్రీయంగా అద్భుతాలు సృష్టించలేరని, ప్రతిదానికీ శాస్త్రీయ ఆధారం, పునాది అవసరమని పదే పదే చెప్పేవారు. నిరంతరం అధ్యయనం చేసేవారికి ఆయనో దిక్సూచి. మాలిక్యులర్ బయాలజీని ఈ దేశానికి అంకితం చేసి, జెనిటిక్ ఇంజనీరింగ్‌కూ జీవం పోసిన వ్యక్తి పి.ఎం. భార్గవ. ఆయన ఉద్యమాలు కొంత మందికి అర్థం కాకపోవచ్చు. కానీ దానికీ సకారణాలు ఎన్నో ఉన్నాయని తరచి చూస్తే అర్థం అవుతుంది. ఆయన చేసిన అలాంటి ఉద్యమాల్లో ఒకటి అద్దెగర్భాల హక్కు. సామాజిక సమస్యలు, విజ్ఞానశాస్త్ర సమస్యలపై ఆయన గొంతెత్తిన సైనికుడు.

■ చుక్కా రామయ్య

ప్రజాక్షేమం అవిభాజ్యం

■ రాజ్‌దీప్ సర్దేశాయి



దీపశిఖ

'నరేంద్ర మోదీ– అమిత్ షా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లను ఓడించి లౌకికవాదాన్ని పరిరక్షించడానికై మేము సమైక్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని' లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. 2015 సెప్టెంబర్‌లో, బిహార్ శాసనసభా ఎన్నికలు సమీపించిన సందర్భంలో నాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తన విలక్షణ శబ్దాడంబరంతో ఘోషించారు. 'మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న శక్తులను ఓడించడం మా ముందున్న అతి పెద్ద సవాల్ అని నితీశ్‌కుమార్ తీవ్రంగా వాదించారు. 2015 శరత్కాలంలో సమరరంగం సిద్ధమయింది. లౌకికవాద కోటను కాషాయ సేనల దండయాత్ర నుంచి పరిరక్షించడానికి లాలూ, నితీశ్‌లు సమైక్యంగా ప్రజల ముంగిటకు వెళ్ళారు.

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. గంగా నదిలో చాలా నీరు ప్రవహించింది. బిహార్‌లో రాజకీయం మారిపోయింది. కొత్త చాణక్యం అమల్లోకి వచ్చింది. పోరాడి సంరక్షించుకోవల్సిన ఆదర్శంగా లౌకికవాదం ఇంకెంత మాత్రం కన్పించడం లేదు. ఎందుకని? అవినీతిపై యుద్ధానికే ఇప్పుడు అందరూ ప్రాధాన్యమిస్తున్నారు. అవినీతిని ఇంకెంతమాత్రం సహించమని, ఆ దుష్టశక్తిని నిర్మూలించడంలో రాజీపడే ప్రసక్తేలేదని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ విస్పష్టంగా అన్నారు మరి.

ఒక అంతిమ పోరాటంలో ఉన్న వ్యతిరేక శక్తులుగా అవినీతి, మతతత్వంను ఇప్పుడు చిత్రీకరిస్తున్నారు. దీనికి సంబంధించిన రాజకీయ కథనాన్ని చాలా నైపుణ్యంతో అల్లారు. ఎంత నైపుణ్యంతో అంటే అవినీతిపై పోరు, మతతత్వం నిర్మూలనలో మీరు ఏదో ఒక దాన్ని మాత్రమే చాలా జాగ్రత్తగా ఎంచుకోవల్సి వుంటుంది. మీరు ఆ రెండు లక్ష్యాల పరిపూర్తికి అంకితమై, సుస్థిర రాజకీయ మనుగడతో వర్థిల్లగలగడం ఇంకెంత మాత్రం సాధ్యంకాదు సుమా! ఈ క్రమంలో మన నేతల నైతిక దివాళాకోరుతనం నగ్నంగా బయట పడింది. శంకర్షన్ ఠాకూర్ (లాలూ, నితీశ్‌ల జీవితచరిత్రకారుడు) ఇటీవల ఒక వ్యాసంలో ఇలా వ్యాఖ్యానించారు: 'అవినీతిపై పోరు లేదా మతతత్వ నిర్మూలన అనేవి ఇంకెంత మాత్రం అంతరాత్మ ప్రేరణలు కావు, అవసరార్థ ప్రతిస్పందనలు'.

అవును, ఇప్పుడు 'లౌకికవాదం', 'అవినీతి వ్యతిరేకత' అనేవి ఆకర్షణీయమైన నినాదాలు. రాజకీయ కపటత్వానికి అందమైన ముసుగులు. ఉదాహరణకు నితీశ్‌కుమార్ వ్యవహారాన్నే చూద్దాం. మోదీ వ్యతిరేక 'మహాగట్‌బంధన్'లో భాగస్వామిగా ఉన్నప్పుడు 'లౌకికవాది' అయి, ఇప్పుడు మోదీతో చేతులు కలిపిన దృష్ట్యా 'మతతత్వ వాది' అవుతాడా? మోదీత్వ వ్యతిరేకత అనేది లౌకికవాదంను నిర్వచించే ఏకైక అంశమా? లేక, రాజ్యవ్యవస్థ అధిక సంఖ్యాకులకు మాత్రమే అధిక ప్రాధాన్యమిచ్చేదిగా వుండాలన్న వాదనకు మద్దతునిచ్చే వారితో ఎలాంటి రాజీకి అంగీకరించని బహుళత్వ దార్శనికతకు ప్రగాఢ నిబద్ధతా?

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో నితీశ్‌కుమార్ 17 సంవత్సరాల పాటు ఒక ప్రధాన భాగస్వామిగా ఉన్నారు. వాజపేయి ప్రభుత్వంలో నితీశ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలోనే 2002 గుజరాత్ మారణకాండ సంభవించింది. అయితే ఆ దారుణాన్ని ఖండిస్తూ ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదు! 2013 జూన్‌లో బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్ర మోదీని ఖరారు చేసినప్పుడు మాత్రమే ఆరెస్సెస్ హిందుత్వ భావజాలం నితీశ్‌కు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానిదయిందా?

'అవినీతి' కళంకితులయిన లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యుల పక్షాన తాను ఉన్నట్టు ప్రజలు అనుకోకూడదని నితీశ్ ఇప్పుడు భావిస్తు



న్నారా? నిజంగా ఆయన అలా విశ్వసిస్తున్నట్లయితే ముందుగా తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, రాష్ట్ర శాసనసభను రద్దు చేయించి, బిహార్ ప్రజల తాజాతీర్పును కోరడం సముచితంగా వుంటుంది. అలా వ్యవహరించడం విలువలతో కూడిన రాజకీయమవుతుంది. తాను మతతత్వ వాదిని కానని, చట్టం ప్రకారం నడుచుకొనే పాలనాదక్షుడినని ప్రజలచేత అన్పించుకోవాలని నితీశ్ ప్రగాఢంగా కోరుకొంటున్నారు. మరి అటువంటప్పుడు బీజేపీ, రాష్ట్రీయ జనతాదళ్ రెండిటికీ దూరంగా వుంటూ తన సొంత రాజకీయవేదికతో ప్రజారంగంలో ఎందుకు పనిచేయకూడదు? ఒక నాయకుడుగా తన సొంత పరిమితుల గురించి ఆయన ఎట్టకేలకు తెలుసుకున్నారా? నైతిక నిష్ఠ వున్న నాయకుడుగా ప్రజల్లో నితీశ్‌కు గుర్తింపు వుండవచ్చు గానీ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీచేసేందుకు అవసరమైన ప్రజా మద్దతు కొరవడిన నాయకుడు.

స్వీయ విశ్వాసాల కంటే పరిస్థితుల అనివార్యతకు ప్రాధాన్యమివ్వాల్సిన పరిస్థితి నాయకులకు ఎదురవుతుంటుంది. ఇప్పుడు నితీశ్ ఇటువంటి పరిస్థితిలో వున్నారు. ఆయనకొక్కరికే ఆ పరిస్థితి ఏర్పడలేదన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. ముంబై కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ నిరుపమ్ శివసేన ఎంపీగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1992–93లో, అయోధ్య ఘటన అనంతరం ముంబైలో అల్లర్లు, హింసాకాండను రెచ్చగొట్టిన శివసేన పత్రిక ఒకదానికి ఆయన ఎడిటర్‌గా కూడా వున్నారు. మరిప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న దృష్ట్యా సంజయ్ నిరుపమ్ నిఖార్సైన లౌకికవాద పరిరక్షకుడు అవుతారా? ఇక శంకర్ సింహ్ వాఘేలా విషయం చూద్దాం. ఆయన తన రాజకీయ జీవితంలో అత్యధిక భాగం సంఘ్ పరివార్ సభ్యుడుగా వున్నారు. ఆరెస్సెస్ సిద్ధాంతాలకు పూర్తిగా అంకితమైన కార్యకర్త. అయితే గత పదిహేనేళ్ళుగా గుజరాత్‌లో భారత జాతీయ కాంగ్రెస్ ముఖం వాఘేలా మహాశయుడే! ఇప్పుడు ఆయన కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి మోదీ మహాశక్తితో రాజీపడిన దృష్ట్యా తన 'లౌకికవాది' గుర్తింపును కోల్పోయారా? విచారకరమైన విషయమేమిటంటే లౌకికవాదం మద్దతుదారులుగా పరిగణన పొందుతున్న వారందరూ తమ సంకుచిత రాజకీయాల కారణంగా నైతిక భ్రష్టులయ్యారు.

> అవినీతి, మతతత్వం రెండిటినీ రాజీ లేకుండా, పక్షపాతరహితంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఆ హానికర శక్తులలో ఏ ఒక్కదాన్ని ఉపేక్షించినా ప్రజలకు నిజమైన శ్రేయస్సు సమకూరదు.
>
> akbar

సరే, అవినీతిపై యుద్ధం కూడా ఇదే విధంగా బలహీనపడింది. రాజకీయంగా ఇబ్బందులు ఏర్పడతాయనుకున్నప్పుడు అవినీతిని ఉద్దేశపూర్వకంగా ఉపేక్షించడం వల్లే ఇటువంటి దుస్థితి ఏర్పడింది. 2015లో లాలూప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణంలో దోషిగా నిర్ధారితుడైవున్నాడు. అయితే మోదీ వ్యతిరేక కూటమిలో ఒక ప్రధాన నాయకుడుగా ఉన్నాడు. ఎందుకంటే ఆయన వెనుక ఒక కీలక ఓటు బ్యాంకు వున్నది. మోదీపై విజయం సాధించడానికి ఆ ఓటు బ్యాంకు మద్దతు తప్పనిసరి. తత్కారణంగానే లాలూ 'జంగిల్‌రాజ్'ను ఉద్దేశపూర్వకంగా మరచిపోయారు. ఎందుకంటే లౌకిక విలువలు ప్రమాదంలో పడ్డాయి. ఆ ప్రమాదాన్ని అధిగమించాలంటే ఎన్నికలలో విధిగా విజయం సాధించవలసి వున్నది. మరి ఇప్పుడు ఆ లాలూ మహాశయుడిని నితీశ్ ఉన్న పాటున పక్కన పెట్టేశారు. మోదీ పక్షాన చేరారు. మరి నిన్నటివరకు మోదీని హిట్లర్ తరహా నియంత అని బిహార్ ముఖ్యమంత్రి, ఆయన మద్దతుదారులు అనునిత్యం విమర్శిస్తుండేవారు. ఇంతలో ఎంత మార్పు:

ఇక కాంగ్రెస్ 'యువరాజు' రాహుల్ గాంధీ విషయానికి వద్దాం. లాలూ ప్రసాద్‌ను అవినీతి కేసుల నుంచి గట్టెక్కించడానికై 2013 అక్టోబర్‌లో అప్పటి రెండవ యూపీఏ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. కాంగ్రెస్ 'యువరాజు' గారు ఆ ఆర్డినెన్స్‌ను తిరస్కరించారు. మరి రెండేళ్ళు తిరగక ముందే లాలూ మహాశయుడితో రాహుల్ పొత్తు కుదుర్చుకున్నారు! రాజకీయ నైతికతా కారణాలతో ఒకసారి తిరస్కరించిన వ్యక్తితో, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పొత్తుపెట్టుకోవడం ఎలా సమర్థనీయం?

ఇటువంటి రాజకీయ కాపట్యానికి ఏ ఒక్క పార్టీ కూడా మినహాయింపు కాదు. రాజకీయ అవినీతికి అంతిమ చిహ్నంగా లాలూను లక్ష్యంగా చేసుకొంటోన్న బీజేపీ, కర్ణాటకలో అవినీతిపరులైన రెడ్డి సోదరుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఎలా నడిపింది? ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన వారితో ఎలా రాజీపడింది? ఆ ఫిరాయింపుదారులు కాంగ్రెస్ పక్షాన ఉన్నప్పుడు అంతు లేని అవినీతిపరులని శాసనసభలోను, వెలుపల వారిపై బీజేపీ నాయకులు ఎడతెగని విమర్శలు చేయలేదా? బీజేపీ రాజకీయ ప్రత్యర్థులపై కేసుల దర్యాప్తు వేగవంతంగా జరుగుతుండగా బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో భారీ కుంభకోణాలపై దర్యాప్తు నత్తనడక ఎలా నడుస్తోంది? ఈ వైరుధ్యాలను ఎలా అర్థం చేసుకోవాలి?


నిజమేమిటంటే అవినీతి, మతతత్వం రెండిటినీ రాజీలేకుండా, పక్షపాతరహితంగా ప్రతిఘటించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఆ రెండిటిలో ఒక దానికి ప్రాధాన్యమిచ్చి రెండోదాన్ని ఉపేక్షించిన పక్షంలో విపత్కర పరిస్థితులేర్పడుతాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి యోగి ఆదిత్యనాథ్ ఎంపికే ఇందుకొక నిదర్శనంగా చెప్పక తప్పదు. మత విద్వేషాన్ని నిస్సిగ్గుగా రెచ్చగొట్టిన చరిత్ర వున్న నాయకుడు యోగి ఆదిత్యనాథ్. అటువంటి నేత రాష్ట్రంలో నేరాలను అవినీతిని, సంపూర్ణంగా నిర్మూలిస్తానని హామీ ఇస్తే విశ్వసించడమేనా? తనను తాను అవినీతికి వ్యతిరేకంగా పోరాడే యోధుడినని ప్రకటించుకోగానే అభ్యంతరకరమైన అతని గతాన్ని మరచిపోవడమేమిటి?

తాజా కలం: గత వారం బీజేపీ ఇంటర్నెట్ సైనికులు, నితీశ్ మద్దతుదారులు గత నాలుగేళ్ళుగా సామాజిక మాధ్యమాలలో పరస్పరం చేసుకున్న వ్యాఖ్యలను తొలగించడంలో నిమగ్నమైపోయారు. ఆ వ్యాఖ్యలను తీసివేయడం కంటే పరస్పర విమర్శలకు విరామం పాటించడం మంచిదని నేను సూచించదలిచాను. ఎందుకంటే రాజకీయ పవనాలలో తదుపరి మార్పు ఎప్పుడు సంభవిస్తుందో ఎవరికి తెలుసు?

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

విద్యుత్ వెలుగుల వెల్లువ

'దొంగోలె వచ్చే కరెంట్‌తో ఎవసమెట్ల చేద్దాం' అని తెలంగాణ ఉద్యమ కాలంలో పాడుకున్న రోజుల నుంచి ఇప్పుడు 24 గంటల కరెంట్ వద్దు మహాప్రభో 12 గంటలు ముద్దు అని రైతులే రోడ్లపైకొచ్చి ప్రభుత్వానికి వినతి చేసే పరిస్థితి వచ్చింది. ఉమ్మడి పాలకుల కాలంలో అన్ని రంగాల్లో అన్ని రకాలుగా నష్టపోయి చివరకు కేసీఆర్ నాయకత్వంలో ఉవ్వెత్తున ఉద్యమం ఎగసిపడిన నేపథ్యంలో 29వ రాష్ట్రంగా అవతరించిన అతి చిన్న వయసు గల తెలంగాణ నేడు విద్యుత్ రంగంలో దేశంలోనే నెంబర్–1గా నిలిచింది. దేశ రాజకీయ రంగమే కాకుండా విద్యుత్ రంగ నిపుణులు సైతం పటిష్ఠ స్థితిలో ఉన్న తెలంగాణ విద్యుత్ వ్యవస్థను చూసి విస్తుబోయే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ఉద్యమ మంటలకు కరెంట్ కూడా ఓ ప్రధాన కారణం. కేసీఆర్ నాయకత్వంలో మొదలైన మలి విడత ఉద్యమమంతా రైతులు, కరెంట్ చుట్టే తిరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీకి డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టుపట్టించే చర్యలను,



> తెలంగాణ ఏర్పడే నాటికి అందుబాటులో ఉన్న విద్యుత్ కేవలం 2200 మెగావాట్లు మాత్రమే. అవసరం మాత్రం 6000 మెగావాట్లు. అయితే ఈ రోజు 9200 పైచిలుకు మెగావాట్ల విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నామంటే కేవలం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేయడమే.

ముఖ్యంగా కరెంట్ విషయంలో రైతన్నల నడ్డి విరిచే కుట్రలను సహించలేకే తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆ తిరుగుబాటులో నుంచి పుట్టిందే మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమం. ఇక సమైక్య రాష్ట్రంలో ఉండలేమని, మన రాష్ట్రం మనకొస్తేనే మన జీవితాలు కుదుటపడతాయని భావించిన కేసీఆర్ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులను గడ్డిపోచల్లా త్యజించి తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. తెలంగాణ ఉద్యమం వైపు కదిలేలా ఓ వైపు ప్రజలను చైతన్యం చేస్తూనే మరోవైపు రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ కష్టాలపై పోరాడేందుకు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసే కార్యక్రమాలను టీఆర్ఎస్ ద్వారా కొనసాగించారు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ, ఆ తరువాత 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలించినప్పుడు రాష్ట్రంలో విద్యుత్ రంగం పూర్తిగా విధ్వంసమైంది. టీడీపీ, కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరాలో ఏమాత్రం నియంత్రణ లేని కారణంగా లోఓల్టేజీ, హైఓల్టేజీతో మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు టపాసుల్లా పేలిపోయేవి. కాలిపోయిన మోటార్లకు వైండింగ్ చేయించుకునే స్తోమత కూడా లేక రైతులు అల్లాడిపోయేవారు. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్త వాటిని సమకూర్చే దిక్కు కూడా ఉండేది. కాదు. ఫలితంగా రోజుల తరబడి విద్యుత్ లేక పంటలు ఎండిపోయేవి. రైతులు అప్పుల పాలై ఎక్కడికక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించి విద్యుత్ సిబ్బందిని నిర్బంధించిన సందర్భాలు కోకొల్లలు. వ్యవసాయానికి రాత్రి సమయంలో ఒకటి రెండు గంటల పాటు కరెంట్ సరఫరా చేసేవారు. అది ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. రైతులు ఆ చీకట్లోనే పంటలు కాపాడుకునేందుకు బావుల వద్దే పడిగాపులు కాసేవారు. కరెంటు వచ్చినప్పుడు హడావుడిగా మోటార్లను ఆన్‌చేసే ప్రయత్నంలో షాక్‌లు కొట్టి ఎందరో రైతులు బావుల వద్దే కన్నుమూశారు. మరెందరో రైతులు కరెంటు కోసం పడిగాపులు కాసే క్రమంలో పాములు కరిచి, ఇతరత్రా ప్రమాదాలు జరిగి చనిపోయారు. కాంగ్రెస్, టీడీపీల హయాంలో ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా ఎండిపోయిన వరికంకులు, లోఓల్టేజీ కారణంగా కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించి సిబ్బందిని నిర్బంధించిన ఫోటోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లతో సభలోకి వచ్చేవారు. గృహావసరాలకూ సరఫరా సక్రమంగా జరగలేదు. నగరాల్లోనే ఎనిమిది గంటలకు పైగా కోతలు విధించారు. ఇక గ్రామాల్లోనైతే రాత్రి సమయంలో ఒకటో రెండు గంటలు తప్ప పగలంతా కరెంట్ ఉండేది కాదు. వేల గ్రామాలు అంధకారంలో అల్లాడాయి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ ఉద్యమాలే. రైతులపై అప్పటి ప్రభుత్వ నిర్బంధకాండే.

తెలంగాణలో కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులు కట్టలేదు. ఎన్నికల కోసం కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసినా అవి ఏండ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. చిన్ననీటిపారుదల రంగం కుదేలైంది. నీటి వనరులు లేక తెలంగాణ రైతాంగం విద్యుత్‌పైనే ఆధారపడి సాగుచేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. కానీ అప్పటి ఉమ్మడి పాలకులు కరెంట్ సరఫరా అనేది బ్రహ్మపదార్థం అని, నాణ్యమైన కరెంట్ సరఫరా మానవుల శక్తి వల్ల కాదని, గంధర్వులో, కిన్నెర్లో దిగివస్తేనే సాధ్యమవుతుందన్న రీతిలో వ్యవహరించారు. ఈ క్రమంలోనే తెలంగాణ రైతన్నలు వ్యవసాయం వదిలి వలస బాట పట్టారు. హైదరాబాద్‌కో, ముంబాయికో, దుబాయికో ఉపాధి కోసం వెళ్లి నానా అవస్థలు పడ్డారు. ఒక్క పాలమూరు జిల్లా నుంచే 15 లక్షలకు పైగా వలస పోయారంటే సేద్యం ఎంత అసాధ్యంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాక ఉమ్మడి పాలకుల నాటి చేదు గుర్తులు దాదాపు చెరిగిపోయాయి. ఈ మూడేండ్లలో కరెంట్ కష్టాలు తీరడంతో గత చేదు అనుభవాలను గుర్తుచేసుకుంటూనే ఇప్పటి ప్రభుత్వం సాధించిన 'కరెంట్ విజయం' గురించి ప్రజలు, అధికారులు చర్చించుకుంటున్నారు. ఈ మూడేండ్లలో తెలంగాణ అసెంబ్లీలో ఒక్కరోజు కూడా ఎండిపోయిన వరి కంకులు, కాలిపోయిన కరెంట్ మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు కనిపించలేదు. ఒక్కడైనా ఒక్క సబ్‌స్టేషన్ ముందు రైతులు ధర్నాలు చేసినట్లు, సిబ్బందిని నిర్బంధించిన ఘటనలూ లేవు. ఉమ్మడి పాలనలో 9 గంటల కరెంట్ కావాలని పోరాడిన ప్రజలు నేడు 24 గంటల విద్యుత్ సరఫరా వద్దు అని పోరాడుతున్నారు. ఇది చాలా విచిత్రమైన పరిస్థితి. దేశంలో మరే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటుందని భావించడం లేదు. అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ ఇవ్వండి అని ఆందోళనలు చేస్తుంటే ఒక్క తెలంగాణలోనే విద్యుత్ సరఫరా వద్దని ఆందోళనలు చేస్తున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో చర్చ జరగాలి. మనం చాలా సందర్భాల్లో అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో అరగంట సేపు కరెంట్ సరఫరా నిలిచిపోయినా పతాకశీర్షిక వార్తగా ఉంటుంది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం గురించి దేశంలో అదే విధమైన చర్చ జరుగుతున్నది. 2014లో రాష్ట్రం వస్తే 2017 కల్లా మెదక్, నల్గొండ లాంటి విద్యుత్ వాడకం ఉన్న జిల్లాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఎలా సాధ్యమైంది. ఈ ప్రభుత్వం వద్ద అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఏమైనా ఉందా? లేక సీఎం కేసీఆర్ వద్ద ఏమైనా మంత్రదండం ఉందా? తెలంగాణ ఏర్పడే నాటికి అందుబాటులో ఉన్న విద్యుత్ కేవలం 2200 మెగావాట్లు మాత్రమే. అవసరం మాత్రం 6000 మెగావాట్లు. అయితే ఈ రోజు 9200 పైచిలుకు మెగావాట్ల విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నామంటే కేవలం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేయడమే. శిథిల దశలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పునరుద్ధరించడం, వివక్షకు గురై ప్రారంభానికి నోచుకోని భూపాలపల్లి, జైపూర్ లాంటి విద్యుత్ కేంద్రాలను ప్రారంభించటం, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాల నుంచి విద్యుత్ ఒప్పందాలు చేసుకోవడం, విద్యుత్ రంగంపై సీఎం కేసీఆర్ దృష్టి సారించడం, ఆ శాఖ మంత్రి, అధికారుల నిరంతర పర్యవేక్షణ. ఒక్కమాటలో చెప్పాలంటే సీఎం, మంత్రి, సీఎండీ మొదలు కరెంట్ పోల్ ఎక్కే హెల్పర్ వరకూ చేస్తున్న అవిశ్రాంత శ్రమ ఫలితమే ఈ రోజు సాగుతున్న నిరంతర విద్యుత్ సరఫరా తెలంగాణ విజయగాథ.

■ కర్నె ప్రభాకర్
శాసనమండలి సభ్యులు

నెత్తురోడుతున్న నేరెళ్ల

నేరెళ్ల, సిరిసిల్లా ప్రాంతం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇప్పుడు వార్తల్లో నానుతున్నది. అక్కడి దళిత బహుజన జీవితాలు, అమాయక ప్రాణాలు అన్ని కూడా ఇసుక క్వారీల, లారీల క్రింద నలిగిపోతున్నాయి. 'నెత్తురు పారని దెన్నడో నా తెలంగాణ పల్లెలో..' అది విప్లవోద్యమాల కాలంలో పాడుకున్న పాత పాట, ఇపుడు అనేక త్యాగాల మీద ఏర్పడ్డ తెలంగాణ కొత్తగా మళ్లీ ఇదే పాట పాడుకుంటుంది. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ వనరుల దోపిడీకి కేంద్రం. తెలంగాణ పల్లెల్లో మళ్లీ పోలీసుల లారీలు, సివిల్ డ్రెస్‌లో వచ్చి అబద్ధాలు చెప్పి అర్ధరాత్రి మనుషులని ఏరి కోరి తీసుకుపోవడాలు, ప్రశ్నించిన వాడి మీద బైండోవర్‌లు, రౌడీ షీట్ ఓపెన్ చేసి బెదిరింపులు మొదలయ్యాయి.

జూలై 2న ఎరుకల కులానికి చెందిన 55 ఏండ్ల బదనపురం భూమయ్య, రామచంద్రాపురం, హనుమాన్ గుడి దగ్గర, బస్‌స్టాప్ ప్రాంతంలో, సాయంత్రం ఐదున్నర సమయంలో ఒక ఇసుక టిప్పర్ ఢీ కొనడంతో మరణించాడు. భూమయ్యని ఇసుక లారీ మింగేయడం ఇదే మొదటిది కాదు. బహుశా అక్కడ ఇసుక అయిపోయే వరకు చివరిది కూడా కాకపోవచ్చు. గతంలో ఇదే తరహా సంఘటన జరిగినప్పుడు ప్రజల డిమాండ్లు 1. స్పీడ్ బ్రేకర్లు ఉండాలి. 2. స్పీడ్‌ని నియంత్రించాలి. 3. డ్రైవర్లు తాగి నడపకుండా టెస్ట్‌లు చేయాలి. 4. ఆ ప్రాంతం నుంచి లారీలు రాకుండా నిలిపివేయాలి. ఆ ఆందోళనకి అక్కడి రెవెన్యూ అధికారులు, తహసీల్దారులు, పోలీసువారు డిమాండ్లకు తలొగ్గినట్టు నటించారు. కానీ వాళ్ళచేతిలో కూడా ఏమి లేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థితిలో నేడు సాధారణ ఉద్యోగులు లేరు.

ఒక చావు మరిచిపోక ముందే మరొక చావు, వరుస ప్రమాదాలు, దాదాపు 45 మంది కొద్ది నెలలోనే గాయపడినట్టు అక్కడి ప్రజలు మా నిజ నిర్ధారణ బృందానికి ఇచ్చిన సమాచారం. భూమయ్య చనిపోయిన రాత్రి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అందులో భాగంగానే కొన్ని లారీలకు నిప్పు పెట్టినరు. మరుసటి రోజు అర్ధరాత్రి అనుమానితుల పేరుతో కొందర్ని అదుపులోకి తీసుకున్నారు. అందరూ చెప్పింది ఒక్కటే, సివిల్ డ్రెస్‌లో వచ్చి, వారితో పని ఉందని, రమ్మని చెప్పి కారులో తీసుకుని పోయినారు. ఇక ఇసుక లారీల వెనుక ఉన్న కథ. మిడ్ మానేరు ప్రాజెక్ట్ క్రింద 14 ఊర్లు మునిగి పోతున్నాయి. కొన్నింటికి నష్ట పరిహారం, ఆర్ ఆర్ ప్యాకేజీ కింద డబ్బు ఇచ్చినరు. ఒక్క మనువాడ వూర్లో 18 సంవత్సరాలు నిండిన వారికి 8 లక్షలు ఇచ్చి మిగిలిన గ్రామాలలో 2 లక్షలు ఇస్తున్నారని గొడవ జరుగుతుంది. ఈ ప్రాంతంలో రెండు ఇసుక రీచ్‌లు ఉన్నాయి. 1000 లారీలు అధికారికంగా మరొక 500 లారీలు అనధికారికంగా తిరుగుతాయని అంచనా. ఇక్కడ ఉన్న కోదురుపాక ఇసుక రీచ్ మాత్రమే అధికారికంగా మనకి కనపడేది. ఇక్కడి నుంచి వచ్చే ఇసుక లారీల లెక్క ఎవరికీ తెలియదు, వే బిల్లు (అనుమతితో నడిచే బండ్లకి ఇచ్చేవి)లు ఉండొచ్చు కానీ చింతల్ ఠాణా/వీర్లవంచ ఇసుక రీచ్ మాత్రం ఎటువంటి వే బిల్స్ లేకుండా యథేచ్ఛగా నడుస్తాయి. ఇసుకకు సంబంధించిన ఏ సమాచారం మామూలు జనాలకి చేరదు. ఈ వ్యాపారం వెనుక వినిపిస్తున్న పెద్ద పెద్ద పేర్లను బట్టి ఈ పరిణామాల నేపథ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇది ముంపు ప్రాంతం అని ఇక్కడ దొరికే ఇసుక ప్రభుత్వానిదే నని, దాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకి, ప్రాజెక్టులకి వాడుతామని ప్రజలకు చెపుతున్నారు. ఇసుక తవ్వకాలు గత కొన్ని సంవత్సరాలుగా యథేచ్ఛగా జరుగుతున్నాయి. అడిగినవాణ్ణి జైలుకి పంపడమో, చంపడమో ఏదో ఒకటి తప్పకుండా జరుగుతుంది. దాదాపుగా 1000 లారీలు తిరిగే చోట 1500 లారీలు చిన్న చిన్న గ్రామాల నుంచి, నేరెళ్ల నుంచి హైదరాబాద్‌కి పోతాయి. అక్కడ ఈ లారీల నుంచి తప్పించుకోవడానికి ప్రజలు అంబేడ్కర్ విగ్రహాన్ని రోడ్డుమీద పెడితే దానిపై కూడా గొడవ జరిగి విగ్రహానికి అనుమతి ఇవ్వలేదని చెపుతున్నారు.

> తమకి జరిగిన అన్యాయం కంటే ముఖ్యమంత్రి స్పందించిన తీరు నేరెళ్ళ ఇసుక లారీ బాధితుల్ని, వాళ్ళ కొరకు పనిచేసే హక్కుల సంఘాలని, ప్రజాస్వామికవాదులని మరింత బాధపెట్టింది. ఇంకా ఈ లారీలు ఎంత మందిని పొట్టన బెట్టుకోవాలి? అసలు ఒక చిన్న ఊర్లో అతి స్పీడ్‌తో ఇసుక లారీలు నడపొచ్చా? హైదరాబాద్ లాంటి బస్తీలలోనే ఎన్నో స్పీడ్ బ్రేకర్‌లు వేస్తాం, లారీలని వేరే రోడ్డు మీదుగా కేవలం రాత్రి వేళలో మాత్రమే నడుపుతాం. అలాంటిది పేద ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?

ఎందుకు నేరెళ్ల జాతీయ వార్త అయింది? పోలీసులు మొత్తం 12 మందిపై కేసులు పెట్టారు. తంగెళ్లపల్లిలో ఉన్న పాత బీఈడీ కళాశాల, ఇపుడు పోలీసు స్టేషన్‌లో ఒక్కొక్కరిని 20 మందికి పైగా కొట్టారు. స్థానికులను కడుపులో తొక్కడం, అనేక రకాలుగా దూషిస్తూ కొట్టడం, క్రిందా పైనా కర్రలు దింపి, చెవులకి, మర్మాంగాలకి కరెంట్ షాక్‌లు పెట్టి, వేడి నీళ్ల పోసి చిత్రహింసలు పెట్టారు. జైలరు వారి ఆరోగ్య స్థితి చూసి జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకునేందుకు నిరాకరించారు. అప్పుడు మాత్రమే అది బయటి ప్రజలకి తెలిసింది. జైలర్‌ని ప్రభుత్వ పెద్దలు స్వయంగా బెదిరించారని కూడా తెలిసింది. అసలు విచారణ జరగకుండా, సాక్ష్యాలు లేకుండా ఎందుకు దొంగతనంగా తీసుకపోయినారు? నేరస్థులో కాదో తెలుసుకోకుండా ఇంత చిత్ర హింసలకు దారితీసిన సంఘటనలు ఏమిటి? జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ముందు బాధితులు తమని కులం పేరుతో దూషించారని చెప్పినా కూడా సంబంధిత పోలీసు అధికారిపై ఎందుకు చర్య తీసుకోలేదు? తెలంగాణ తెచ్చుకుంది ఇందుకేనా? అసలు ఇక్కడి వనరులు ఎక్కడికి తరలుతున్నాయి? రాష్ట్ర మొత్తం మీద ఇసుక నుంచి 400 వందల కోట్లు వస్తున్నాయని చెపుతారు కానీ సిరిసిల్ల ప్రాంతం గురించి ఎందుకు చెప్పరు? ఒక ఊర్లో ఒక లాగా మిగిలిన ఊళ్ళకి మరొక లాగా నష్టపరిహారం చెల్లించడంలో అర్థం చెప్పగలరా?

ఈ ఘటన వెనుక కులం, వర్గం, వనరుల దోపిడీ, నిరంకుశ పాలన స్పష్టంగా కనపడుతుంది. ఏది ఏమైనా పెద్ద ప్రజా పోరాటాలకు మరొక భూమిక ఏర్పడడము నేరెళ్ల సంఘటనతో ప్రారంభం అయిందని చెప్పవచ్చు. ప్రజాసంఘాల నాయకుల ధర్నాని అడ్డుకున్నా, నిన్న ఢిల్లీ నుండి వచ్చిన మీరా కుమార్‌ని అడ్డుకోలేక పోయినారు, ఆ ఒక్క రోజే వెయ్యిమంది పోలీసులు ఉన్నట్టు సమాచారం. తెలంగాణ ప్రాంతం అన్యాయాన్ని సహించదు. పోరాటాలు, జైళ్లు, కేసులు కొత్త కాదు. రక్తాలొడ్చిన నేల ఇది. ప్రజాస్వామ్య, సామాజిక, హక్కుల పోరాటాలకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందనే విషయాన్ని ఇక్కడి పాలకులు తెలుసుకుంటే మంచిది. నేరెళ్ల బాధితులకి న్యాయం జరిగే వరకు ప్రజలు, ప్రజా సంఘాలు పెద్దఎత్తున ఆందోళనకి సిద్ధమౌతున్నాయి.

తమకి జరిగిన అన్యాయం కంటే ముఖ్యమంత్రి స్పందించిన తీరు నేరెళ్ళ ఇసుక లారీ బాధితుల్ని, వాళ్ళ కొరకు పని చేసే హక్కుల సంఘాలని, ప్రజాస్వామిక వాదులని మరింత బాధపెట్టింది. కేవలం ఇద్దరో ముగ్గురో దళితులు ఉన్నరు అని, అది దళిత సమస్య కాదని అనడం సరికాదు. ఇద్దరో ముగ్గురో ఉంటే దళిత సమస్య కాదా? అక్కడ ఉన్న ఇతర బీసీ కులాలు మనుషులు కారా? వాళ్ళని ఎన్ని చిత్రహింసలైనా పెట్టొచ్చా? అసలు ఇసుక లారీల మీద ప్రేమ అక్కడ మనుషుల మీద ఉన్నదా? ఇంకా ఈ లారీలు ఎంత మందిని పొట్టన బెట్టుకోవాలి? అసలు ఒక చిన్న ఊర్లో అతి స్పీడ్‌తో ఇసుక లారీలు నడపొచ్చా? హైదరాబాద్ లాంటి బస్తీలలోనే ఎన్నో స్పీడ్ బ్రేకర్‌లు వేస్తాం, లారీలన్నీ వేరే రోడ్డు మీదుగా కేవలం రాత్రి వేళలో మాత్రమే నడుపుతాం. అలాంటిది పేద ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా? ఢిల్లీ నుండి వచ్చిన మీరా కుమార్‌ని వ్యంగ్యంగా మాట్లాడడం ఎంతవరకు సబబు? ఇంత జరిగినా పట్టించుకోని దళిత ఎమ్మెల్యేల్ని చూసి జాలిపడుతున్నారు ప్రజలు.

■ సుజాత సూరేపల్లి
శాతవాహన యూనివర్సిటీ



చాప్టర్-9 నేరమూ... శిక్ష

- రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు రెరా చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానా, జైలుశిక్ష... రెండూ విధించవచ్చు.
- సెక్షన్ 59(2), సెక్షన్ 64 కింద ఉల్లంఘనలకు జైలుశిక్షతో పాటు ప్రాజెక్టు అంచనా ధరలో పదిశాతం జరిమానా వేయొచ్చు.
- సెక్షన్ 66, సెక్షన్ 68 కింద ఉల్లంఘనలకు జైలు శిక్ష. అంచనా ధరలో పదిశాతం మేరకు జరిమానా విధించవచ్చు.
- జరిమానా, జైలుశిక్షలపై నెల రోజుల్లో అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు.

రెరాకు ఫిర్యాదు చేసే విధానం ఇదీ

- బాధితుడు తనకు జరిగిన అన్యాయంపై రెరాకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్లోనే దరఖాస్తు ఫారాన్ని నింపి ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించవచ్చు. డీడీలు, చెక్ రూపంలోనూ సంబంధిత అధికారికి చెల్లించవచ్చు.
- బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును అథారిటీ స్వీకరిస్తుంది. విచారణ చేపడుతుంది. రెస్పాండెంట్‌కు నోటీసులు జారీ చేస్తుంది
- ఫిర్యాదుదారు పేర్కొన్న ఉల్లంఘనలు, సమర్పించిన డాక్యుమెంట్లు, చట్టంలో ఉన్న నిబంధనలను నిర్ణయించిన తేదీలో ప్రతివాదికి అథారిటీ వివరిస్తుంది.
- ప్రతివాది నేరాన్ని అంగీకరిస్తే అతని విన్నపాన్ని నమోదు చేసి, నిబంధనల ప్రకారం నిర్ణీత అపరాధ రుసుం విధిస్తుంది. నేరాన్ని అంగీకరించకపోతే ప్రతివాది నుంచి వివరణ కోరుతుంది.
- ప్రతివాది వివరణతో అథారిటీ సంతృప్తి చెందితే ఫిర్యాదును వెంటనే డిస్మిస్ చేయవచ్చు.
- డాక్యుమెంట్లు, సబ్‌మిషన్ల ఆధారంగా విచారణ చేపట్టే అధికారమూ అథారిటీకి ఉంది.
- విచారణకు హాజరు కావాలంటూ ఎవర్నయినా ఆదేశించే, సమన్లు జారీచేసే అధికారం ఉంది.
- అమ్మకపు ఒప్పందం నిర్ణీత ఫార్మట్‌లో ఉండాలి.
- రిజిస్ట్రేషన్‌కు ముందు దరఖాస్తు ఫారం, అలాట్‌మెంట్ లెటర్, అగ్రిమెంట్, ఏ ఇతర డాక్యుమెంట్లపైన కొనుగోలుదారు చేసిన సంతకాలేవీ ఆస్తిపై కొనుగోలుదారుకు ఉన్న హక్కులకు భంగం కలిగించవు.



ఇంటికి భరోసా

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించి ఆ ఏడాది మే నుంచి అమల్లోకి తేగా.. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నిరీక్షణ అనంతరం దానికి సంబంధించి రూల్స్ నోటిఫికేషన్‌ను జూలై 31వ తేదీ అర్ధరాత్రి జారీ చేసింది. దీని ప్రకారం.. రియల్ వ్యాపారం చేసేవారంతా ఇకపై రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ట్రైబ్యునల్ కూడా ఏర్పాటు చేయనుంది. అథారిటీ తీసుకున్న చర్యలపై అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో సవాలు చేసే అవకాశం ఉంటుంది. అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో జిల్లా జడ్జి లేదా జిల్లా మాజీ జడ్జి చైర్‌పర్సన్‌గా ఉంటారు. ఒప్పందం ప్రకారం నిర్ణీత వ్యవధిలోగా రియల్ ప్రాజెక్టును పూర్తిచేయకపోతే భూమి యాజమానులు లేదా/ఫ్లాట్‌ల కొనుగోలుదారులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ప్రాజెక్టు నిర్ణీత వ్యవధిలోగా పూర్తవుతున్నక్రమంలో వ్యయం పెరిగితే ఆ మొత్తాన్ని ఇదివరకే కొనుగోలు చేసిన ఫ్లాట్‌ల యాజమానులు నిర్ణీత మొత్తాన్ని బిల్డర్లకు చెల్లించాల్సి ఉంటుంది.

చట్టం ఎప్పటి నుంచి?

2017 జనవరి 1 తర్వాత నగర పంచాయతీలు, మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, డీటీసీపీ అనుమతి పొందిన ప్రాజెక్టులన్నీ ఈ చట్టం పరిధిలోకి వచ్చేసినట్లే. దీనిప్రకారం ఫ్లాట్‌ల కొనుగోలుదారులకు పార్కింగ్‌ను విధిగా కేటాయించాల్సి ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యాకే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్/కంప్లీషన్ సర్టిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది.



రియల్ ఏజెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే

ఈ యాక్ట్‌లోని చాప్టర్-3 ప్రకారం రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసే ఏజెంట్ తప్పనిసరిగా పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే.

- వ్యక్తిగతంగా లేదా సంస్థ పేరున లేదా సొసైటీ లేదా కంపెనీ పేరుతో సమగ్ర వివరాలతో అథారిటీ వద్ద వివరాలు నమోదు చేసుకోవాలి.
- పేరు, చిరునామా, వివరాలు, ఫొటోతో పాటు పాన్ కార్డును కూడా జతచేయాలి.
- ఏ ప్రాంతంలో వ్యాపారం చేస్తున్నారో ఆ ప్రాంత చిరునామాను సమర్పించాలి.
- వ్యక్తిగతంగా రియల్‌ఎస్టేట్ ఏజెంట్‌గా నమోదు కావాలంటే రూ.10 వేల ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ సంస్థ రూపంలో వ్యాపారమయితే రూ.50 వేలను ఫీజుగా ఆన్‌లైన్ రూపంలో లేదా బ్యాంకులో చెల్లుబాటయ్యేలా చెక్కులు, డీడీల రూపంలో సమర్పించాలి.
- దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోగా ఆ దరఖాస్తును ఆమోదించే/ తిరస్కరించే అధికారం అథారిటీకి ఉంటుంది. ఒకసారి జారీ చేసే రిజిస్ట్రేషన్ కాల వ్యవధి ఐదేళ్లు.
- నిర్ణీతవ్యవధి పూర్తికాగానే మూడునెలల్లోపు తాజా రెన్యూవల్‌కు దరఖాస్తు చేసుకోవాలి. రెన్యూవల్ ఫీజు వ్యక్తిగతంగా అయితే రూ.5 వేలు, సంస్థలకు రూ.25 వేలు. రెన్యూవల్ చేస్తే ఆ సర్టిఫికెట్ ఐదేళ్ల దాకా చెల్లుతుంది.
- రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఏజెంట్లు గనక అథారిటీకి సరైన వివరాలు సమర్పించిన పక్షంలో ఆ దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉంటుంది.
- రియల్‌ఎస్టేట్ ఏజెంట్లు తమ కార్యకలాపాల వివరాలను, అకౌంట్స్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

కేంద్ర సలహా మండలి

రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు కేంద్ర సలహా మండలి (సెంట్రల్ అడ్వయిజరీ కౌన్సిల్)ని ఏర్పాటు చేశారు. ఇది సిఫారసులు చేసే అధికారం కలిగి ఉంటుంది. రియల్ ఎస్టేట్ చట్టం సెక్షన్ 42 , సబ్ సెక్షన్ (1) ప్రకారం సలహాలు ఇస్తుంది.

- కేంద్ర సలహా మండలి కొన్ని సంబంధిత శాఖలు, ప్రజా సంఘాల నుంచి సూచనలు సలహాలను ఆహ్వానిస్తుంది.
- వాటిని క్రోడీకరించి, కేంద్రానికి పంపాలనుకునే విషయాలకు తుది రూపం ఇస్తుంది. ఇవి అమలయ్యేలా చూస్తుంది.
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, చట్టసభల సిఫారసులను కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా కృషి చేస్తుంది.

అలాట్‌మెంట్ లెటర్ ఒప్పందం వివరాలు

- ల్యాండ్ సెర్చ్ రిపోర్ట్(పది సంవత్సరాలకు పైబడి అనుభవమున్న న్యాయవాది నుంచి తీసుకోవాలి).
- ఆయా ప్రాజెక్టుల్లో నిర్మించ తలపెట్టిన భూములకు సంబంధించిన హక్కులు, టైటిళ్లు, బకాయిలు, లిటిగేషన్లు వంటి అంశాల ప్రాతిపదికన... తహసిల్దార్ ర్యాంకు లేదా ఆ పైబడి హోదా కలిగిన అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం.
- తనఖా ఉంటే ఆ వివరాలు.
- ప్రమోటర్ సహా ఇతర అధీకృత వ్యక్తుల చిరునామాలు, కాంటాక్టు నంబర్లు.
- ప్రమోటర్ల వద్ద రిజిస్టరైన ఏజెంట్ల వివరాలు, చిరునామా, రిజిస్ట్రేషన్ నంబరు, పాన్‌కార్డు నంబరు(ఫోటోలు సహా).
- ప్రొప్రైటర్‌షిప్, పార్ట్‌నర్‌షిప్, సొసైటీలైతే ఆయా వివరాలు, బైలాలు, మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ వివరాలు.
- ఏవైనా సందర్భాల్లో... ఫ్లాట్ కొనుక్కున్న వ్యక్తికి ప్రమోటర్ కానీ, లేదా ప్రమోటర్‌కు కొనుగోలుదారు గానీ వడ్డీ చెల్లించాల్సి వస్తే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్న అధిక వడ్డీరేటు కన్నా ఎక్కువ వసూలు చేయరాదు. ఈ చెల్లింపులకు వ్యవధి 90 రోజులుగా ఉంటుంది.



నెట్‌లో పెట్టాల్సినవి మరికొన్ని..

- ప్రాజెక్టులో చేపట్టదలచిన అభివృద్ధి పనుల ప్రణాళిక, ఇతరత్రా అందించే సౌకర్యాలు, వాటిని పూర్తిచేసేందుకు ఎంత సమయం పడుతుంది.. తదితర వివరాలు.
- సివిల్ నిర్మాణం సహా విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యం తదితర వ్యవస్థల ఏర్పాటు సహా నిర్మాణానికి సంబంధించి దశలవారీగా పట్టే సమయం (షెడ్యూలు), ప్రమోటర్ పాన్‌కార్డు (అధీకృత ప్రతి)లను పొందుపరచాలి.
- నిర్మించ తలపెట్టిన అపార్ట్‌మెంట్ సంఖ్య, కేటగిరీ, గ్యారేజీలు, పార్కింగ్ స్లాట్ల సంఖ్య (అమ్మదలచిన వాటికి సంబంధించి), సదరు ప్రాజెక్టులోని నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ల ఫోటోలు దశలవారీగా, అలాగే ఒక్కో ఫ్లోర్‌కు సంబంధించిన నిర్మాణాల ఫోటోలు దశలవారీగా.
- ప్రాజెక్టుల నిర్మాణాలకు తీసుకున్న అనుమతులు సమర్పించాలి. ఒకవేళ అప్రూవల్‌కు దరఖాస్తు చేసుకున్నట్లైతే.. అనుమతులు రావడానికి ఎంత సమయం పడుతుంది తదితర వివరాలు.
- ప్రాజెక్టు నిర్మించ తలపెట్టిన భూమి వినియోగానికి సంబంధించిన అధీకృత అనుమతి ప్రతి, భవన నిర్మాణానికి జారీ అయిన ప్లాన్ ప్రతి, సైట్ మ్యాప్. లే ఔట్ ప్లాన్. అంతకుముందు పెట్టుకున్న దరఖాస్తులు సహా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ప్రతులు.

భూములు అభివృద్ధి చేయాలంటే..

చట్టంలోని చాప్టర్-3 ప్రకారం స్థలాన్ని అభివృద్ధి చేయాలంటే యాక్ట్‌లోని సెక్షన్ 81(4) ప్రకారం సదరు సంస్థ తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించే కాంపిటెంట్ అథారిటీ వద్ద రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టు కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

- దీనికి పాన్ కార్డును జతచేయాలి.
- సంస్థ తన లాభనష్టాల వార్షిక నివేదికను, బ్యాలెన్స్‌షీట్‌ను, నగదు నిల్వలు, డైరెక్టర్లు, ఆడిటర్ల నివేదికతో పాటు మూడేళ్ల ఆర్థికసంవత్సరం వివరాలను సమర్పించాలి.
- రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టులో ఎంత స్థలం పార్కింగ్ కోసం వదిలారో ఆ వివరాలు పొందుపరచాలి.
- ప్రతిపాదిత భూమి యాజమానులెవరు? ఆ భూమి ఏదైనా వివాదంలో ఉందా? దానిపై రుణాలు ఏమైనా తీసుకున్నారా? నాన్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ లేని పక్షంలో), పదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న న్యాయవాది జారీ చేసిన సర్టిఫికెట్ లేదా తహసీల్దార్ (తత్సమాన కేడర్) అధికారులు జారీ చేసిన సర్టిఫికెట్‌ను సమర్పించాలి.
- భూమిని యాజమాని కాకుండా ఇతరులు అభివృద్ధి చేస్తే యాజమాని అంగీకార పత్రాన్ని సమర్పించాలి. భూమిపత్రాలు, ఒప్పందం తాలూకు డాక్యుమెంట్లు సమర్పించాలి.
- రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ప్రమోటర్ ఫొటోలు, పూర్తి వివరాలను సమర్పించాలి.
- రియల్ ప్రాజెక్టుదారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తాన్నీ ఆన్‌లైన్‌లోనే చేపట్టాలి. దరఖాస్తు ఫీజు సైతం ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి.
- ఒకవేళ గ్రూప్ హౌసింగ్ ప్రతిపాదిస్తే 1000 చదరపు మీటర్ల లోపు ప్రాజెక్టుకైతే ప్రతి చదరపు మీటర్‌కూ రూ.5, ఆపైన భూమికి ప్రతి చదరపు మీటర్‌కూ రూ.10, రూ.5 లక్షలకు మించకుండా ఫీజు రూపేణా చెల్లించాలి.
- నివాస, వాణిజ్య సముదాయాల అభివృద్ధి ప్రాజెక్టు అయితే 1000 చదరపు మీటర్లలోపు.. ప్రతి చదరపు మీటర్‌కూ రూ.10 ఫీజుగా చెల్లించాలి. ఆ పైన స్థలానికి ప్రతి చదరపు మీటర్‌కూ రూ.15 చొప్పున రూ.7 లక్షలకు మించకుండా ఫీజులు చెల్లించాలి.
- పూర్తిగా వాణిజ్య సముదాయాల నిర్మాణం.. 1000 చదరపు మీటర్లలోపు అయితే ప్రతి చదరపు మీటర్‌కూ రూ.20, ఆపైన స్థలమయితే రూ.25 చొప్పున రూ.10 లక్షలకు మించకుండా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- నిర్మాణం కోసం కాకుండా కేవలం భూమిని ప్లాట్ల రూపంలో అభివృద్ధి చేయదలిస్తే ప్రతి చదరపు మీటర్‌కూ రూ.5 చొప్పున రూ.2 లక్షలకు మించకుండా ఫీజు చెల్లించాలి.
- నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులయితే ఒరిజనల్ మంజూరు ప్లాన్, లే అవుట్ ప్లాన్ (సవరణలుంటే వాటితో సహా, పాత ప్లాన్‌ను కూడా) జతచేయాలి.
- ప్రాజెక్టు ఎంత వ్యవధిలోగా పూర్తిచేయనున్నారో.. సదరు ఫ్లాట్ కొనుగోలుదారులకు ఎప్పటిలోగా ఇవ్వాలనుకున్నారో.. ఆ వివరాలన్నీ ఇంజనీర్ లేదా ఆర్కిటెక్ట్, సీఏల చేత సర్టిఫై చేయించాలి.
- ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న ప్రమోటర్ ప్రతిపాదిత అపార్ట్‌మెంట్ కార్పెట్ ఏరియా ఎంత... ఇదివరకే విక్రయిస్తే సూపర్ ఏరియా, సూపర్ బిల్టర్ ఏరియా, బిల్టప్ ఏరియా వంటి వివరాలు, ఫ్లాట్ కొనుగోలుదారులతో చేసుకున్న ఒప్పందం వివరాలు కూడా అందించాలి.

వెబ్‌సైట్‌లో ఏం చెప్పాలి..

వ్యక్తి లేదా సంస్థ పేరు, రిజిస్టరైన చిరునామా, సదరు సంస్థకు సంబంధించిన ప్రొప్రయిటర్‌షిప్/ భాగస్వాముల వివరాలు, ప్రధాన వ్యక్తి(కాంపిటెంట్ అథారిటీ), కొత్తగా ఏర్పాటైనట్లైతే... ఆ సంస్థ రిజిస్ట్రేషన్ వివరాలు, ప్రమోటర్ల వివరాలను తప్పనిసరిగా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచాలి.

- ప్రమోటర్ నేపథ్యం, అనుభవం.. ఒకవేళ కొత్తగా ఏర్పాటైన సంస్థ అయితే సంబంధిత ఛైర్మన్‌తోపాటు భాగస్వాములు, డైరెక్టర్ల నేపథ్యం, అనుభవం తదితర వివరాలు సహా ప్రమోటర్ పేరు, చిరునామా, సంప్రదించాల్సిన వివరాలు, ఫొటోలను పొందుపరచాలి.
- ప్రమోటర్/మాతృసంస్థ ట్రాక్ రికార్డుకు సంబంధించి.. తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్ని సంవత్సరాల అనుభవం ఉంది? ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్మాణ అనుభవం, పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలు, గత ఐదేళ్లలో చేసిన నిర్మాణాల వివరాలు, ఆయా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి (స్టేటస్), ఎంత విస్తీర్ణంలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది, ఒకవేళ నిర్మాణాల్లో జాప్యం జరిగితే... అందుకు గల కారణాలు, ఆయా భూముల వివరాలు, చెల్లింపుల వివరాలు సమర్పించాలి.



- ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల సంఖ్య, సంబంధిత భూముల వివరాలు, పెండింగ్‌లో ఉన్న చెల్లింపుల వివరాలు తెలపాలి.
- ప్రమోటర్ చేపట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించి... ఇప్పటికే పూర్తైన, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులకు సంబంధించి లిటిగేషన్ల వివరాలు.
- ప్రమోటర్/మాతృ సంస్థకు సంబంధించిన వెబ్ లింకు, ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్ లింకు, ఆయా ప్రాజెక్టుకు సంబంధించి జారీ చేసిన ప్రకటనలు, ఇతరత్రా బ్రోచర్లు, ప్రాజెక్టుకు సంబంధించి ప్రమోటర్/మాతృసంస్థ అంగీకరించిన అంశాలు సమర్పించాలి.
- ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి తీసుకున్న అధీకృత అనుమతుల ప్రతులు, అధికారులు జారీ చేసిన కమెన్స్‌మెంట్ సర్టిఫికెట్(నిర్మాణం ప్రారంభమైనట్లుగా ఇచ్చే ధ్రువీకరణ పత్రం), రిజిస్ట్రేషన్ వివరాలు.
- విక్రయించాల్సి ఉన్న అపార్ట్‌మెంట్ల సంఖ్య, కేటగిరీ, వీటితోపాటు ఎక్స్‌క్లూజివ్ బాల్కనీ/వరండా విస్తీర్ణం, విక్రయించాల్సి ఉన్న గ్యారేజీల సంఖ్య, విస్తీర్ణం, ఓపెన్ పార్కింగ్ ప్లేస్‌ల సంఖ్య, కవర్డ్ పార్కింగ్ ఏరియాల గురించి తెలపాలి.
- కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు, సదరు ప్రాజెక్టు నిర్మాణంతో సంబంధమున్నవారి పేర్లు, చిరునామాలు, ప్రమోటర్ల వివరాలు, సదరు సంస్థ స్థాపితమైన సంవత్సరం, ఇప్పటికే పూర్తి చేసిన ప్రాజెక్టుల పేర్లు, ప్రొఫైళ్ల వివరాలు ఇవ్వాలి.
- ప్రాజెక్టులు నిర్మితమైన ప్రాంతాల వివరాలు, సరిహద్దులు సహా ప్రాజెక్టు హద్దులకు సంబంధించిన వివరాలు తెలపాలి.
- ఆయా ప్రాజెక్టుల్లో పొందుపరచాల్సిన అభివృద్ధి పనులు, సౌకర్యాల(అగ్నిమాపక వ్యవస్థ, తాగునీరు, అత్యవసర ద్వారాలు, రెన్యువబుల్ ఎనర్జీ వ్యవస్థ) వివరాలు.
- ప్రాజెక్టుకు దారి, వీధి దీపాలు సహా విద్యుత్ సరఫరాకు సంబంధించిన డిజైన్, మంచినీటి సరఫరా ఏర్పాట్లు, మురుగునీరు వెళ్లేందుకు నిర్దేశించిన వ్యవస్థ వివరాలు, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన వ్యవస్థ వివరాలు.

తెలంగాణ అపిలేట్ ట్రైబ్యునల్

రియల్ ఎస్టేట్ వివాదాలను పరిష్కరించడానికి తెలంగాణ రియల్ ఎస్టేట్ అపిలేట్ ట్రైబ్యునల్ ఏర్పాటు చేశారు. వివాదాలపై ఫైల్ చేసే ప్రతి కేసుకు రూ.5 వేలు చెల్లించాలి. ఫైల్ చేసే ప్రతి కేసుకు ఫారం-ఎల్ ఉపయోగించాలి. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

- అపిలేట్‌లో ఏర్పడే ఖాళీలను భర్తీ చేయడానికి సెలక్షన్ కమిటీ ప్రతి ఖాళీకి ఇద్దరు పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. ప్రతి ఖాళీకి అరవై రోజులకోసారి సిఫారసులను చేస్తుంది. ఇవి అందుకున్న 30 రోజుల్లో సభ్యులను నియమిస్తుంది.
- ఛైర్‌పర్సన్, ఇతర సభ్యుల జీతభత్యాల అంశాలను అపిలేట్ ట్రైబ్యునల్ పరిశీలించి అమలు చేస్తుంది. హైకోర్టు జడ్జి మాదిరిగా ఛైర్‌పర్సన్ నెలవారీ జీతం లేదా దానికి సమాన మొత్తాన్ని డ్రా చేసుకునే అధికారం ఉంటుంది. సభ్యులు నెల జీతం లేదా దానికి సమాన మొత్తాన్ని పొందవచ్చు.
- ఛైర్‌పర్సన్, లేదా ట్రైబ్యునల్ సభ్యులపై విచారణ జరిపే అధికారం అపిలేట్ ట్రైబ్యునల్‌కు ఉంటుంది. సెక్షన్-26 సబ్ సెక్షన్ (1) ఆఫ్ సెక్షన్ 49 ప్రకారం వారిపై వచ్చే ఫిర్యాదులను సుమోటోగా తీసుకుని ప్రిమిలినరీ స్క్రూటినీ ద్వారా విచారణ చేపట్టగలదు.
- ప్రభుత్వం ఇంకా లోతుగా విచారణ జరపాలనుకుంటే తన వద్ద ఉన్న ఆధారాలతో సిట్టింగ్, లేదా రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో విచారణ జరిపించడానికి అవకాశం ఉంటుంది.
- ప్రభుత్వం జడ్జి నియామకానికి ముందుకు వస్తే వారిపై వచ్చిన ఆరోపణలు, అంటే ఛైర్‌పర్సన్ లేదా సభ్యులపై అపిలేట్ అథారిటీ స్టేట్‌మెంట్ ఛార్జి చేసే అవకాశం ఉంటుంది. అలాగే సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించవచ్చు.

ట్రైబ్యునల్ అదనపు అధికారాలు

- సెక్షన్- 53, సబ్ సెక్షన్ (4) ప్రకారం అపిలేట్ ట్రైబ్యునల్‌కు పలు అధికారాలు ఉన్నాయి. ఏ సమయంలోనైనా సంబంధిత కార్యాలయాల తనిఖీ, డాక్యుమెంట్లను పరిశీలన అధికారం ట్రైబ్యునల్‌కు దఖలుపరిచారు.
- వివిధ రంగాల కన్సల్టెంట్లను పిలిపించి ట్రైబ్యునల్ జరిపే విచారణలో వారి సహకారం తీసుకునే అధికారం ఉంటుంది.

చేయాల్సినవి మరికొన్ని..

- డెవలప్‌మెంట్ అనంతరం ప్లాట్‌లను ప్రతిపాదిత ప్లాన్ ఆధారంగా విక్రయించాల్సి ఉంటుంది.
- నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు ఆక్యుపెన్సీ/కంప్లీషన్ సర్టిఫికెట్ తీసుకోని ఎడల మూడునెలల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.
- రిజిస్ట్రేషన్ అథారిటీ ప్రతిపాదిత ప్రాజెక్టుకు మంజూరు పత్రం (ఫామ్-సీ)ని జారీ చేయాల్సి ఉంటుంది. తిరస్కరించదలిస్తే ఫామ్-డీని ఇవ్వాలి.
- ప్రాజెక్టు రిజిస్ట్రేషన్‌ను పొడిగించే అధికారం అథారిటీకి ఉంటుంది. అయితే, గడువు పూర్తికి మూడునెలల ముందు దరఖాస్తు చేసుకోవాలి.
- అనుమతినిచ్చిన ప్రాజెక్టులను నిర్ణీత వ్యవధిలోగా పూర్తిచేయని పక్షంలో ఆ అనుమతిని రద్దుచేసే అధికారం సంస్థకు ఉంటుంది.

రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల వేలం..!

• ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయం: ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల విక్రయాలను ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. బండ్లగూడ, పోచారంలో నిర్మించిన 3,719 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ద్వారా ఈ నెలాఖరులో విక్రయిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఈ ఫ్లాట్లలో మౌలిక వసతులన్నీ ఉన్నాయని, గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఈ ఫ్లాట్లను కొనాలనుకునే ప్రభుత్వ ఉద్యోగాలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలన్నారు. మొదటి దశలో బండ్లగూడలో 2245 ఫ్లాట్లను, పోచారంలో 1474 ఫ్లాట్లను విక్రయిస్తామని గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిత్రరామచంద్రన్ తెలిపారు. బండ్లగూడ ఫ్లాట్ల ధరను చదరపు అడుగుకు రూ.1900, పూర్తికాని వాటికి 1700గా నిర్ణయించామన్నారు. పోచారం ఫ్లాట్ల ధరను చదరపు అడుగుకు రూ.1700, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లకు 1500గా నిర్ణయించామన్నారు.

సర్కారు పనితీరు ఎట్లుంది?

• కేశవరం, లక్ష్మాపూర్ గ్రామ ప్రజలను ఆరా తీసిన సీఎం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): 'ప్రభుత్వ పథకాల అమలు ఎట్లుంది? సమస్యలు ఏమేం ఉన్నయ్? మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నయా? కరెంటు సరఫరా మంచిగున్నదా? పింఛన్లు అందుతున్నయా?' అంటూ మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం కేశవరం, లక్ష్మాపూర్ ప్రజల్ని సీఎం కేసీఆర్ అడిగారు. గురువారం హైదరాబాద్ నుంచి ఫాంహౌజ్‌కు వెళ్తూ మార్గమధ్యలో ఆయన ఈ రెండు గ్రామాలను సందర్శించారు. ముందుగా కేశవరం వెళ్లిన సీఎం.. ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. భగీరథ నీరు అందడం లేదని, వ్యవసాయానికి 15 గంటల కరెంటు కావాలని రైతులు సీఎంకు మొర పెట్టుకున్నారు. క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకునేందుకు టి.కృష్ణాగౌడ్ అనే రైతును సీఎం తన వాహనంలో కూర్చోబెట్టుకుని లక్ష్మాపూర్‌కు బయలుదేరారు. అక్కడ హరితహారంపై గ్రామస్థులను ఆరా తీశారు. నాటిన మొక్కలను సంరక్షిస్తున్నరా? మొక్కలను నీళ్లు పోస్తున్నరా? అని అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి చెందిన డప్పు నర్సయ్యను తన వాహనంలో వెంటపెట్టుకుని ఫాంహౌజ్‌కు బయలుదేరారు. వీరిద్దరి వద్ద వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. తరుచుగా ఇదే ప్రాంతం నుంచి తన ఫాంహౌజ్‌కు వెళ్లే సీఎం ఒక్కసారిగా గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆనందంలో తేలియాడుతున్నారు. ఇక, స్థానిక సమస్యలు తెలుసుకునేందుకు ఈ రెండు గ్రామాల్లో సీఎం శుక్రవారం గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పలు సమస్యలపై ఆరా తీయనున్నారు. రూ.20కోట్లు కేటాయించే అవకాశం ఉంది.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సీఎం కేసీఆర్

ఫారం - VI
(రూల్ - 19లో సబ్‌రూల్ (1)) మరియు చట్టం - 30/2013 లోని సెక్షన్ - 11(1) చూడండి.
తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ :
కలెక్టర్/జాయింట్ కలెక్టర్ ప్రిలిమినరీ నోటిఫికేషన్

నం.G /1762/2017 తేది: 26-07-2017
గజిట్ నం.61/2017 తేది: 26-07-2017

నాగర్‌కర్నూలు జిల్లా, నాగర్‌కర్నూలు డివిజన్, తిమ్మాజిపేట మండలంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎ. 83.17 1/2 గుంటల మొత్తం విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా పోతిరెడ్డిపల్లి గ్రామం వద్ద పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద వట్టెం బ్యాలన్సింగ్ రిజార్వ్యాయర్ కొరకు అవసరమై ఉందని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ భావిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట మండలంలో పోతిరెడ్డి పల్లి గ్రామంలో పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంకు సేకరణ కొరకు ఎ. 83.17 1/2 గుంటలు ఎక్కువగా లేదా తక్కువగా ప్రామాణిక కొలతలు గల భూమి భాగం ఇందుమూలంగా ప్రకటించబడింది.

సేకరణ క్రింద దిగువ తెలిపిన విధంగా వివరాలు ఉన్నాయి.

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	తండ్రితో సహా యజమాని/పట్ట దారు పేరు	భర్త చిరునామా	సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ.గుంటలు)	సరిహద్దులు N	S	E	W	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	239/ఎ1	పట్టా	రాచూరి చంద్రయ్య	జంగయ్య	2.00	291 238	240	237	286	-	-
2	251/సి	పట్టా	జకినపల్లి బాలయ్య	బాలయ్య	1.20	250	252	249	274	-	-
3	253/ఎ/1/ఎ	పట్టా	అంగోతు దేవ్య	గోర్యా	0.17	252 266	265	254	266	-	-
4.	253/బి1/జి	పట్టా	అంగోటి లక్ష్మి	దాసు	2.00	252 266	265	254	266	-	-
5.	253/డి2/ఇ	పట్టా	సందీప్‌పవార్	దాసు నాయక్	1.07	252 266	265	254	266	-	-
6.	253/డి2/ఇ	పట్టా	అంగోతు లక్ష్మణ్	చంద్రు	0.36	252 266	265	254	266	-	-
7.	253/ఎఫ్	పట్టా	అంగోతు హన్య	లచ్చు	1.00	252 266	265	254	266	-	-
8.	255/ఎ	పట్టా	రమావత్ మాను	సక్రు	1.16	249	254	256	252	-	-
9.	255/బి	పట్టా	రమావత్ పాండు	సక్రు	3.11	249	254	256	252	-	-
10.	255/డి/1	పట్టా	రమావత్ ప్రసాంత్	రాములు	0.301/2	249	254	256	252	-	-
11.	255/డి/2	పట్టా	రమావత్ లంబడి గోప్య	రాము	2.12	249	254	256	252	-	-
12.	257/డి	పట్టా	రమావత్ బాస్య	బాజ్య	2.14	256	265	265	255	-	-
13	258/ఎ	పట్టా	రమావత్ బాస్య	బాజ్య	2.26	259	265	265	257	-	-
14	258/బిఎ	పట్టా	రమావత్ లక్ష్మ	బాస్య	3.20	259	265	265	257	-	-
15.	260/ఎ	పట్టా	రమావత్ తవుర్యా	సక్రు	1.20	244 245	265	261	246 259	-	-
16.	260/ఎఆర్‌యు	పట్టా	రమావత్ శ్రీనివాసులు	టాక్య	0.30	244 245	265	261	246 259	-	-
17.	260/బి	పట్టా	రత్లావత్ శంకర్	రాములు	1.00	244 245	265	261	246 259	-	-
18.	260/బి/1	పట్టా	రాంగల్ల బాలయ్య	పెంటయ్య	3.00	244 245	265	261	246 259	-	-
19.	264/సి	పట్టా	రమావత్ అంజమ్మ	తవుర్యా	2.00	265	265	265	265	-	-
20	266/బి	పట్టా	అంగోతు అంజమ్మ	చందు	2.02	274	265	273	267 268	-	-
21	266/డి	పట్టా	అంగోతు మంగ్లీ	మాంగ్య	0.28	274	265	253	267 268	-	-
22.	266/ఇఎ	పట్టా	అంగోతు వెంకటయ్య	మాంగ్య	1.12	274	265	253	267 268	-	-
23.	266/ఎఫ్	పట్టా	అంగోతు హన్య	లచ్య	2.04	274	265	253	267 268	-	-
24.	267/ఎ	పట్టా	అంగోతు దేవ్యా	గోర్యా	0.05	273	268	266	270	-	-
25.	267/ఎ	పట్టా	అంగోతు బాస్కర్	గోర్యా	1.00	273	268	266	270	-	-
26.	267/ఇ	పట్టా	అంగోతు లక్ష్మణ్	చంద్రు	0.20	273	268	266	270	-	-
27.	268/ఎ	పట్టా	అంగోతు దేవా	గోర్యా	0.18	267	కాకుకొండ సివార్	266	269	-	-
28.	268/డి2	పట్టా	అంగోతు వెంకటయ్య	మాంగ్య	0.01	267	కాకుకొండ సివార్	266	269	-	-
29.	268/ఇ	పట్టా	అంగోతు మంగ్లీ	మాంగ్య	0.32	267	కాకుకొండ సివార్	266	269	-	-
30.	269/ఎ	పట్టా	దేగావత్ బాలు	రామోజీ	2.30	270 271	కాకుకొండ సివార్	268	వట్టెం సివార్	-	-
31.	269/సి	పట్టా	దేగావత్ రాంచందర్	లర్సిరామ్‌జీ	3.17	270 271	కాకుకొండ సివార్	268	వట్టెం సివార్	-	-
32.	270/బి	పట్టా	పత్లావత్ సేవ్యా	గోబ్ర్యా	2.24	272	269	267	271	-	-
33.	270/సి1	పట్టా	పత్లావత్ పాండు	సెలియా	0.29	272	269	267	271	-	-
34.	270/సి2	పట్టా	ముదావత్ రాము	లచ్చా	1.20	272	269	267	271	-	-
35.	271/ఎ	పట్టా	అంగోతు సీతారాం	మాంగ్య	2.08	272	269	270	వట్టెం సివార్	-	-
36.	271/ఎ1	పట్టా	అంగోతు రఘు	మాంగ్య	2.09	272	269	270	వట్టెం సివార్	-	-
37.	271/బి	పట్టా	అంగోతు మాత్రు	మాంగ్య	1.38	272	269	270	వట్టెం సివార్	-	-
38.	271/సి1	పట్టా	అంగోతు హీర్య	మాంగ్య	2.08	272	269	270	వట్టెం సివార్	-	-
39.	271/సి2	పట్టా	అంగోతు నార్య	మాంగ్య	2.09	272	269	270	వట్టెం సివార్	-	-
40.	272/బి1	పట్టా	పాత్లావత్ సేవ్యా	గోబ్ర్యా	1.21	276	271 270	273	వట్టెం సివార్	-	-
41.	272/సి/1	పట్టా	పాత్లావత్ పాండు	సెలియా	0.18	276	271 270	273	వట్టెం సివార్	-	-
42.	272/సి3	పట్టా	ముదావత్ రాము	లచ్చా	0.20	276	271 270	273	వట్టెం సివార్	-	-
43.	272/డి	పట్టా	అంగోతు మాత్రు	మాంగ్య	0.22	276	271 270	273	వట్టెం సివార్	-	-
44.	273/ఎ	పట్టా	అంగోతు కిష్త్యా	టుడే	0.10	275	267	274	272	-	-
45.	273/ఇ1	పట్టా	అంగోతు కాలమ్మ	గోప్యా	1.14	275	267	274	272	-	-
46.	273/ఇ3	పట్టా	అంగోతు రమేష్	దేవ్లా	1.13	275	267	274	272	-	-
47.	274/ఎ1	పట్టా	సందీప్‌పవార్	దాసు నాయక్	0.33	280 275	266	254	273	-	-
48.	274/ఎ4	పట్టా	అంగోతు రాజు	సోనులు	2.00	280 275	266	254	273	-	-
49.	274/ఎ4/1	పట్టా	అంగోతు బోదియా	సోమ్లా	2.00	280 275	266	254	273	-	-
50.	281/ఎ	పట్టా	కావలి పుల్లయ్య	నారాయణ	2.12	282	280	250 283	280	-	-
51.	281/ఎ2	పట్టా	ఎర్కలి యాదమ్మ	తిరుపతయ్య	1.30	282	280	250 283	280	-	-
52.	282/ఎ1	పట్టా	కావలి పుల్లయ్య	నారాయణ	1.32	287	281	283	330 329	-	-
53.	327/ఎ1	పట్టా	రాచూరి నారమ్మ	భగవంతు	0.28	326 330	329	287	328	-	-
54.	327/ఎ2	పట్టా	రాచూరి నారమ్మ	భగవంతు	0.08	326 330	329	287	328	-	-
55.	327/యు3	పట్టా	రాచూరి లక్ష్మమ్మ	యాదయ్య	1.17	326 330	329	287	328	-	-
56.	330/ఎ1/బి	పట్టా	రాచూరి లక్ష్మమ్మ	యాదయ్య	0.06	328 329	280 282	329 282	331	-	-
	Total				83.17 1/2						

జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూలు & రెవెన్యూ డివిజనల్ అఫీసర్, నాగర్‌కర్నూలు కార్యాలయంలో భూమిప్లాన్‌ను కార్యాలయవేళల్లో పనిరోజుల్లో తనిఖీ చేసుకొనవచ్చును. జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూలు వారు సదరు చట్టంలో సెక్షన్ (12)లో నిర్ధేశపరచిన మరియు ఏర్పాటు చేయబడిన విధంగా వారి పని కొరకు తిమ్మాజిపేట మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామం వద్ద పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద వట్టెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు అవసరమైన విధంగా సబ్-సాయిల్‌లో త్రవ్వుట మరియు బోర్‌వేయుట & ఏదేని ఎక్కువ భూమిని చదునుచేయుట, భూమిని సర్వే చేయుట, అన్ని ఇతర చర్యలు చేపట్టుటకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నాగర్‌కర్నూలు మరియు వారి సిబ్బందికి అధికారమిచ్చారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, కలెక్టర్ మందస్తు ఆమోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదని లేదా ఎటువంటి భూమి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు వగైరా లావాదేవీలను ఎటువంటి వ్యక్తి కూడా పాల్పడరాదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సేకరణకు ఎవరికైనా అభ్యంతరాలు ఏమైనా ఉంటే చట్టంలోని సెక్షన్ (15) క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ప్రకటన ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా ప్రయోజనం గల వ్యక్తి జిల్లా కలెక్టర్ సమక్షంలో వాటిని దాఖలు చేయవచ్చును.

సం/- భూసేకరణాధికారి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నాగర్‌కర్నూల్	సం/- జాయింట్ కలెక్టర్ నాగర్‌కర్నూల్	సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

ప్రస్తుతానికి జూరాల ఆయకట్టుకే నీరు

- **సాగునీటి సరఫరాపై ప్రభుత్వం నిర్ణయం**
- **సింగూరు, కడెం, దేవాదుల నుంచి నీటి విడుదల**



హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతానికి జూరాల ప్రాజెక్టు ఆయకట్టు వరకే సాగు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నదిలో అంచనా మేరకు నీటి ప్రవాహం లేకపోవడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అలాగే సింగూరు, కడెం, దేవాదుల ప్రాజెక్టుల నుంచి ఈ ఖరీఫ్ సీజన్‌కు నీటిని ఇవ్వనున్నారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించి భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసి, నీటి ప్రవాహాలు నమోదయిన తర్వాత తుది నిర్ణయాన్ని తీసుకోనున్నారు. ఈ ఏడాది సీజన్ మొదట్లో రాష్ట్రంలో వర్షాలు బాగానే కురిసినప్పటికీ.. తర్వాత వాన జాడే లేదు. దాంతో ప్రాజెక్టుల్లోకి కొత్త నీరు రాలేదు. ఇటు గోదావరి, అటు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల పరిస్థితి అలాగే ఉంది. కృష్ణా నదికి సంబంధించి ఎగువ భారీగా నీటి ప్రవాహం ఉన్నప్పటికీ ఆ నీరంతా కర్ణాటక ప్రభుత్వం తమ తమ ప్రాజెక్టుల్లోనే నింపుకొంది. దిగువకు నీరు రావడం లేదు. ప్రస్తుతం కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు సుమారు 18 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో ప్రస్తుతం జూరాలలోకి 4 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం మాత్రమే వస్తున్నది. జూరాల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 9.6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.5 టీఎంసీల నీరు ఉంది. ఈ ప్రాజెక్టు పరిధిలోని 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. అలాగే ఈ ప్రాజెక్టు ఆధారంగా ఉన్న నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ లిఫ్టులను కూడా మొదలు పెట్టారు. ఈ మూడు ప్రాజెక్టుల పరిధిలో సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని నిర్ణయించారు. కాగా, గోదావరి బేసిన్‌కు సంబంధించి సింగూరు నుంచి ఈ ఏడాది సుమారు 40 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. గత ఏడాదిలో ఈ ప్రాజెక్టుకు వచ్చిన నీరు ఇంకా ఉంది. దాంతో ఈ ఖరీఫ్‌కు ఆ నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. అలాగే కడెం నుంచి కూడా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సుమారు 40 వేల ఎకరాలకు సాగునీటిని అందించే అవకాశం ఉంది.

బోర్డు చేతుల్లో కాళేశ్వరం భవిష్యత్తు!

- **ఇతర ప్రాజెక్టులకు కాళేశ్వరం లాభమా?**
- **లేక నష్టమా?.. బోర్డు అధ్యయనం**

హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం.. ఇప్పటికే గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న అంశంపై గోదావరి బోర్డు అధ్యయనం చేపడుతోంది. సమగ్ర అధ్యయనం తర్వాత బోర్డు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. ఈ క్రమంలో గోదావరి బోర్డు ఇవ్వబోయే నివేదిక కాళేశ్వరం ప్రాజెక్టుకు కీలకం కానుంది. గురువారం లోక్‌సభలో టీడీపీ సభ్యుడు గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ అంశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉందా? లేదా? అనే ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చింది. ఈ ప్రాజెక్టు వల్ల.. నీటి కేటాయింపుల్లో ఇతర ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం పడనుందనే విషయంపై అధ్యయనం చేయాల్సిందిగా గోదావరి బోర్డుకు సూచించినట్లు కేంద్రం వెల్లడించింది. కాగా, ఈ ప్రాజెక్టుకై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించిందని, అలాగే అటవీ పర్యావరణ శాఖ నిపుణుల కమిటీకి సంబంధించిన 'టర్మ్స్ అఫ్ రెఫరెన్స్' (టిఓఆర్)కు అనుమతి జారీ చేశామని తెలిపింది.

రాష్ట్రానికి అనుకూలం: అధికారులు

కాగా, తాజాగా కేంద్రం ఇచ్చిన సమాధానం కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుకూలంగా ఉందని రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కొత్తదా? పాతదా? అన్న చర్చకు బోర్డు తీసుకోబోయే నిర్ణయం సమాధానం చెబుతుందని వారు పేర్కొంటున్నారు. ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం గోదావరి నదిలో సుమారు 954 టిఎంసీల నీటిని రాష్ట్రం వాడుకోవచ్చు అయితే ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల ద్వారా సుమారు 450 టిఎంసీల నీటినే ఉపయోగించుకునే వీలుంది. అంటే ఇంకా 504 టిఎంసీలు వాడుకునే అవకాశం ఉంది. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టామని..అయితే ఇది కొత్తది కాదని వారంటున్నారు. నాడు ఉమ్మడి ప్రభుత్వంలో చేపట్టిన ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇప్పటికే ఉన్న ఇతర ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బంది కలగదని చెబుతున్నారు. వీటన్నింటినీ పరిగణించే గోదావరి బోర్డు, ప్రాజెక్టుపై సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నారు. అందువల్ల కాళేశ్వరానికి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

సమాచారం కోసం బోర్డు లేఖ

హైదరాబాద్: గోదావరిపై ఇరు రాష్ట్రాలు నిర్మించిన, ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టులపై పూర్తి సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి గోదావరి బోర్డు కోరింది. ఈ మేరకు గోదావరి బోర్డు ఛైర్మన్ హెచ్.కె.సాహూ కేంద్ర జలవనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శికి తాజాగా ఓ లేఖ రాశారు. ఈ విషయంలో తాము ఎన్నిసార్లు కోరినా, రెండు తెలుగు రాష్ట్రాలు స్పందించడం లేదని ఆయన తన లేఖలో ప్రస్తావించారు.

ఫారం - VII
(సెక్షన్ సబ్ రూల్-(1) ఆఫ్ రూల్ - 25 మరియు సెక్షన్ -19 (1) చట్టం-30/2013)
తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ.సే)విభాగము
కలెక్టర్/సంయుక్త కలెక్టర్ / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే)
(పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

ఉత్తర్వు నెంబరు. జి1/463/2017 తేది : 03-08-2017

భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) రూల్ 25 సబ్ సెక్షన్ (1) ననుసరించి.

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలములోని ఖాసిపేట్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము 69.14 ఎకరాలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా " 160 టీ.యం.సి. నీటిని అన్నారం బ్యారేజీ నుండి సుందిల్ల బ్యారేజీలోకి పంప్ హౌజ్ ద్వారా ఎత్తిపోయుటకు అవసరమగు అదనపు భూమి గురించి" పట్టా భూములకు నష్టము వాటిల్లిన దాని నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించనైనది.

కావున పెద్దపల్లి జిల్లా మంథని మండలములోని ఖాసీపేట్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము 69.14 ఎకరాల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్ జారీచేయనైనది.

గ్రామము : ఖాసీపేట్ మండలము : మంథని జిల్లా : పెద్దపల్లి

వ సం	సర్వే నెం	భూమి విధం (పట్టా/ప్రభుత్వ భూమి)	భూమి రకం (తరి/ఖుష్కి)	భూ సేకరణ చేయు విస్తీర్ణము (ఎ.లలో)	పట్టాదారు మరియు అనుభవదారు	బావుల్లు / చెట్లు / కట్టడములు ఇతరములు
1	2	3	4	5	6	7
1	2	పట్టా	ఖుష్కి	0-11	**పట్టాదారులు & అనుభవదారులు:** శ్రీరాంబట్ల కిష్టయ్య తండ్రి సత్తయ్య సాదుల సమ్మయ్య తండ్రి దుర్గయ్య ముచ్చకుర్తి శేఖర్ తండ్రి రాములు జాడి లక్ష్మీ భర్త రాజేశ్వర్ సాదుల కిష్టస్వామి తండ్రి లస్మయ్య జాడి పోశమ్మ భర్త మల్లయ్య సాదుల ఓదమ్మ భర్త లస్మయ్య సాదుల రాజమల్లమ్మ భర్త లింగయ్య	
2	3	పట్టా	ఖుష్కి	7-17	**పట్టాదారులు & అనుభవదారులు:** గొల్ల లింగయ్య తండ్రి దుర్గయ్య మార్వక విశ్వనాథం తండ్రి కిష్టయ్య	
3	4	పట్టా	ఖుష్కి	4-05	**పట్టాదారులు & అనుభవదారులు:** బుర్ర రాజీరు తండ్రి బాలయ్య సాదుల శ్రీకాంత్ తండ్రి చంద్రయ్య బుర్ర రామస్వామి తండ్రి బాలయ్య కొప్పుల రాజయ్య తండ్రి బుచ్చయ్య బుర్ర బుచ్చయ్య తండ్రి బాలయ్య	
4	5	పట్టా	ఖుష్కి	2-36	**పట్టాదారులు & అనుభవదారులు:** అయిలి పోచమల్లు తండ్రి బుచ్చయ్య అయిలి సత్తయ్య తండ్రి బుచ్చయ్య అయిలి శంకరయ్య	
5	6	పట్టా	ఖుష్కి	2-00	**పట్టాదారులు & అనుభవదారులు:** సాదుల సదానందం తండ్రి లింగయ్య సాదుల కిష్టస్వామి తండ్రి లస్మయ్య	
6	7	పట్టా	ఖుష్కి	2-17	**పట్టాదారులు & అనుభవదారులు:** బోగె బానయ్య తండ్రి రాజయ్య సాదుల ఓదమ్మ భర్త లక్ష్మీరాజం	
7	8	పట్టా	ఖుష్కి	6-18	**పట్టాదారులు & అనుభవదారులు:** ఆరెల్ల మల్లమ్మ భర్త రాజయ్య అక్కపాక మల్లమ్మ భర్త దుర్గయ్య కాసిపేట నర్సమ్మ భర్త రాములు కాసిపేట సాలమ్మ భర్త నర్సయ్య	4-తుమ్మ, 1-వేప
8	33	పట్టా	ఖుష్కి	6-24	**పట్టాదారులు & అనుభవదారులు:** కనుకుట్ల రవివర్మ తండ్రి శంకర్ కనుకుట్ల బాలమ్మ భర్త శంకరయ్య	2-తాటి, 5-తుమ్మ 2-రేగి, 2-పైప్‌లైన్లు 2-బోర్,
9	36	పట్టా	ఖుష్కి	1-08	**పట్టాదారు & అనుభవదారు:** కర్నె అయిలయ్య తండ్రి మల్లయ్య	1-పైప్‌లైన్
10	37	పట్టా	ఖుష్కి	3-08	**పట్టాదారు & అనుభవదారు :** పానుగంటి అజయ్ కుమార్ తండ్రి కొమురయ్య	1-పైప్‌లైన్
11	39	పట్టా	ఖుష్కి	11-15	**పట్టాదారులు & అనుభవదారులు:** గుడెల్లి చంద్రయ్య తండ్రి రామయ్య ఉడుత కొమురయ్య తండ్రి లస్మయ్య	2-పైప్‌లైన్లు
12	40	పట్టా	ఖుష్కి	4-11	**పట్టాదారులు & అనుభవదారులు:** కర్నె అయిలయ్య తండ్రి మల్లయ్య తోట అంజనేయులు తండ్రి నర్సయ్య కాసర్ల రాజనర్సు తండ్రి పోసం	3-పైప్‌లైన్లు
13	41	పట్టా	ఖుష్కి	1-06	**పట్టాదారులు & అనుభవదారులు:** కర్నె అయిలయ్య తండ్రి మల్లయ్య కాసర్ల రాజనర్సు తండ్రి పోసం	
14	49	పట్టా	ఖుష్కి	3-39	**పట్టాదారులు & అనుభవదారులు:** ఒన్నలదేవి మల్లమ్మ భర్త గంగయ్య	4-వేప 1-పైప్‌లైన్
15	50	పట్టా	ఖుష్కి	5-03	**పట్టాదారులు & అనుభవదారులు:** ఒన్నలదేవి మల్లమ్మ భర్త గంగయ్య ఒన్నలదేవి విజయ భర్త లక్ష్మణ్	5-తుమ్మ 1-తాటి, 1-పైప్‌లైన్
16	51	పట్టా	ఖుష్కి	3-13	**పట్టాదారులు & అనుభవదారులు:** వెలది రాధాక్రిష్ణయ్య తండ్రి రఘురామయ్య	5-వేప
17	57	పట్టా	ఖుష్కి	3-23	**పట్టాదారులు & అనుభవదారులు:** సాదుల చంద్రయ్య తండ్రి రాజయ్య సాదుల కనుకమ్మ భర్త లస్మయ్య	
	మొత్తం			69-14		

ప్రతిపాదిత భూసేకరణ చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) లోని సెక్షన్ 15 ప్రకారం సంబందిత భూమి యజమానుల నుండి ఎటువంటి అభ్యంతరములు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ పబ్లికేషన్ జారీచేయనైనది. జి.ఓ.ఎం.ఎస్.నెం. 139 (రెవెన్యూ) తేది. 20-08-2015 ననుసరించి రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని వారిని భూసేకరణ అధికారిగా నియమించనైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లెట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో కలెక్టర్ పెద్దపల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి మంథని	సం/-సంయుక్త కలెక్టర్ పెద్దపల్లి	సం/- జిల్లా కలెక్టర్ పెద్దపల్లి

ఫారం - 6
(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్ / సంయుక్త కలెక్టర్, / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/1946/17 తేది : 22.07.2017
ఫైల్ నెం.జి/70/2017 తేది : 01.07.2017
గెజిట్ నెం. 63/17 తేది : 22.07.2017

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా గారి ఆదేశానుసారం మోత్కూరు మండలం, మోత్కూర్ గ్రామములో భూమి విస్తీర్ణం ఎ.9.01 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం Acquisition of lands for 14R of L6 Distributory of Main Canal of Nawabpet Reservoir from KM 3.310 to 4.550 (T.E.) కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదరకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

రిక్విజేషన్ అథారిటీ లేఖను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్టు ఇ.ఐ.ఎ. చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 2013లోని సెక్షన్ 6(2) ప్రకారము ఎస్.ఐ.ఎ.ను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటు యాదాద్రి-భువనగిరి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 19, రెవిన్యూ (జె.ఎ.అండ్ ఎల్.ఎ.), తేది : 11-02-2015 ప్రకారము ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినవారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద యాదాద్రి-భువనగిరి జిల్లా, మోత్కూరు మండలంలోని మోత్కూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.9.01 1/2 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి-భువనగిరిజిల్లా మండలం: మోత్కూరు గ్రామం : మోత్కూరు

సర్వే నెం. / భూమి, స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణము (ఎ.గుం.)	భూసేకరణ విస్తీర్ణం (ఎ.గుం)	పట్టాదారు (ప) / అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి / భర్త పేరు	చెట్లు / కట్టడములు
1	2	3	4
10 ఖుష్కి/ప్రభుత్వ 2.28	0.27	పసుల చంద్రయ్య, తండ్రి ఫకీర్	---
		పసుల అంజయ్య, తండ్రి ఫకీర్	---
	0.09	ఎరుకుల సాయిలు	---
	1.32	కర్నాటి వెంకటేశం	---
	---	మనుపాటి బక్కయ్య, తండ్రి సాయన్న	---
	---	మరాటి నర్సయ్య, తండ్రి సాయిలు	---
	---	నీలిగొండ లచ్చయ్య, తండ్రి రామయ్య	---
	---	మనుపాటి పాపయ్య, తండ్రి సాయన్న	---
	---	సకినాల నర్సయ్య, తండ్రి యాదగిరి	---
	---	సకినాల నరేందర్, తండ్రి యాదగిరి	---
	---	సకినాల లక్ష్మయ్య, తండ్రి యాదగిరి	---
	---	వానం చంద్రయ్య, తండ్రి లింగయ్య	---
	---	పసుల చంద్రయ్య, తండ్రి పకీర్	---
	---	పసుల అంజయ్య తండ్రి ఫకీర్	---
	---	పుల్కరం సత్తయ్య, తండ్రి యాదగిరి	---
	---	పుల్కరం రాజయ్య, తండ్రి యాదగిరి	---
	---	పుల్కరం రాంబాబు, తండ్రి యాదగిరి	---
	---	మారోజు బ్రహ్మయ్య, తండ్రి పోతులూరు	---
	---	బీసు రాములు, తండ్రి సాయిలు	---
	---	కట్టేకోల సోమయ్య, తండ్రి లక్ష్మినర్సు	---
	---	మోల్కల సత్తయ్య, తండ్రి అచ్చయ్య	---
	---	పసుల పకీర్, తండ్రి సీతయ్య	---
	---	అన్నందాసు బుచ్చయ్య, తండ్రి పకీర్	---
	---	అన్నందాసు సత్తయ్య, తండ్రి బుచ్చయ్య	---
	---	కొణతం యల్లమ్మ, భర్త బుచ్చయ్య	---
		బంచరాజ్	
11 ఖుష్కి/పట్టా 1.36	0.07	పురుకలి శేఖర్, తండ్రి నర్సయ్య	---
	0.07	సకినాల యాదమ్మ, భర్త నరేందర్	---
	0.15	పురుకలి శేఖర్, తండ్రి నర్సయ్య	---
		పురుకలి మల్లేష్ తండ్రి నర్సయ్య	---
	0.19	కొంతం ఇద్దయ్య	---
	0.28	బయ్యాని పిచ్చయ్య	---
	---	బయ్యాని సత్తయ్య, తండ్రి రామయ్య	---
	---	బయ్యాని చక్రయ్య తండ్రి రామయ్య	---
	---	కొంతం ఇద్దయ్య, తండ్రి వెంకయ్య	---
	---	కొంతం వెంకయ్య, తండ్రి పల్లా వెంకయ్య	---
	---	బయ్యాని శేషయ్య, తండ్రి నారాయణ	---
	---	బయ్యాని పిచ్చయ్య, తండ్రి నారాయణ	---
	---	పుల్కారపు నర్సయ్య, తండ్రి చంద్రయ్య	---
	---	పుల్కారపు యాదమ్మ, భర్త నర్సయ్య	---
	---	బయ్యాని చంద్రయ్య తండ్రి నారాయణ	---
	---	బయ్యాని జనార్ధన్, తండ్రి నారాయణ	---
బాట 0.03 1/2	---	బాట	---
100 ఖుష్కి/పట్టా 0.27	0.27	పుల్కిలి అబ్బయ్య	---
		పుల్కిలి పకీర్	---
101 ఖుష్కి/పట్టా 0.39	0.07	మందుల యాదయ్య	---
	0.09	సుడగాని రాములు	---
	0.11	నరేందర్ పటేల్	---
	0.12	కుసంపల్లి యాకయ్య	---
	---	కుసంపల్లి యాకోబు, తండ్రి పాపయ్య	---
	---	కుసంపల్లి రాములు, తండ్రి పాపయ్య	---
	---	దేవినేని నిర్మల, భర్త నరేందర్	---
	---	దేవినేని అమృతబాయి, భర్త	---
	---	వెంకటనర్సింహ్మా నాయుడు	---
	---	బోడ కాంతయ్య తండ్రి పాపయ్య	---
	---	సుడగాని సుగుణమ్మ భర్త రాములు	---
	---	కుసంపల్లి నర్సమ్మ భర్త పాపయ్య	---
102 ఖుష్కీ/పట్టా 0.31	0.14	బొట్ల కాంతయ్య	---
	0.08	బుర్ర నర్సయ్య తండ్రి లచ్చయ్య	---
	0.09	బుర్ర లచ్చయ్య	---
	---	దేవినేని లక్ష్మి నర్సయ్య తండ్రి సూరయ్య	---
113 ఖుష్కీ/పట్టా 0.13	0.13	బుర్ర లచ్చయ్య	---
	---	బుర్ర నర్సమ్మ భర్త లచ్చయ్య	---
114 ఖుష్కీ/ఇనాం 0.10	0.10	కుసంపల్లి యాకయ్య (జాయింట్)	---
	---	కుసంపల్లి పెద సోమయ్య తండ్రి యర్ర నర్సయ్య	---
	---	కుసంపల్లి బుగ్గమ్మ భర్త చంద్రమ్మ	---
	---	కుసంపల్లి సోమయ్య తండ్రి వెంకయ్య	---
	---	కుసంపల్లి సత్తయ్య తండ్రి రోషయ్య	---
	---	కుసంపల్లి పాపయ్య తండ్రి తిమ్మయ్య	---
	---	కుసంపల్లి సోమయ్య తండ్రి నర్సయ్య	---
	---	బొడ్డుపల్లి నర్సయ్య తండ్రి కోటయ్య	---
	---	బొడ్డుపల్లి లచ్చయ్య తండ్రి రాములు	---
	---	బొడ్డుపల్లి పకీర్ తండ్రి నర్సయ్య	---
	---	బొడ్డుపల్లి అబ్బాసాయిలు తండ్రి యాదగిరి	---
	---	బొడ్డుపల్లి చిన పకీర్ తండ్రి నర్సయ్య	---
	---	కుసంపల్లి పెద్దయ్య తండ్రి నర్సయ్య	---
	---	కుసంపల్లి సిద్దమ్మ భర్త ముత్తయ్య	---
118 ఖుష్కీ/పట్టా 1.14	0.04	బుర్ర లచ్చయ్య	---
	0.20	కుసంపల్లి యాకయ్య (జాయింట్)	---
	0.11	బుర్ర యాదయ్య తండ్రి నర్సయ్య	---
	0.03	బాట	---
	0.08	దూదిమెట్ల బయ్యల్	---
	0.05	బోయిని లచ్చయ్య	---
	0.03	బుర్ర రాంచంద్రు	---
	---	కాల్వల తిరుమల్ రావు తండ్రి శ్రీనివాసరావు	---
	---	బుర్రా రాములు తండ్రి నర్సయ్య	---
	---	కాల్వల విజయలక్ష్మి భర్త నరేంధర్ రావు	---
	---	బుర్రా లచ్చయ్య తండ్రి నర్సయ్య	---
	---	దూదిమెట్ల బయ్యన్న తండ్రి సోమయ్య	---
	---	బోయ్న నర్సయ్య తండ్రి లచ్చయ్య	---
	---	బుర్రా రామచంద్రు తండ్రి కనకయ్య	---
మొత్తం	09.01 1/2		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్దరణ చట్టం, 2013 (నెం.30/2013) లోని నియమకంలోని సెక్షన్ (11)1 ప్రకారం సంబంధిత భూ యాజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరమలు జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి-భువనగిరి గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖి చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి-భువనగిరి గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలుతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తణఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూ సేకరణ విషయంలో సంబంధించిన భూ యాజమానులు ఏదైన అభ్యంతరమలున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు యాదాద్రి-భువనగిరి గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే) యాదాద్రి-భువనగిరిజిల్లా	సం/- సంయుక్త కలెక్టర్, యాదాద్రి-భువనగిరిజిల్లా	సం/- జిల్లాకలెక్టర్, యాదాద్రి-భువనగిరిజిల్లా

నవ్య
కుటుంబ కదంబం



వరం వయ్యారం!







వరలక్ష్మీ పూజ కోసం ఒక పక్క అమ్మలు వంటగదిలో ఫలహారాలు సిద్ధం చేస్తూ... పూజకు కావాల్సిన సామాగ్రినంతటినీ అమర్చుకునే పనిలో ఉంటే... మరోపక్క కూతుళ్లు తమకు వచ్చిన, నచ్చిన పనులు చేస్తూ అమ్మకు సాయంగా ఉంటారు ఇవ్వాళంతా. అయితే... 'ఎంత పనైనా మేం చూసుకుంటాం మీరు చక్కగా రెడీ అయ్యి పూజకు కూర్చోండి చాలు' అంటుంది అమ్మ. మన సారా లక్ష్మీదేవిని ఆరాధించే ఆ తల్లి మనసు.. కూతురిలో మహాలక్ష్మిని చూసుకుంటుంది. అందుకే అమ్మాయిలు కూడా రోజూవారీ వేసుకునే మోడ్రన్ డ్రస్‌లను పక్కన పెట్టి... అమ్మ మనసు మెచ్చేలా, అమ్మకు నచ్చేలా అచ్చ తెలుగింటి అమ్మాయిలా తయారవుతారు. ఈ ఫోటోల్లో ఉన్న అమ్మాయిలు కూడా అలానే పూజకు సిద్ధమయ్యారు.

సందర్భం- నేడు వరలక్ష్మీ వ్రతం

వరాలనిచ్చే మహాలక్ష్మి

తెలుగులోగిళ్లలో శ్రావణమాసానికీ, శ్రావణమాసంలో నోములకీ, వరలక్ష్మీ వ్రతానికీ ప్రత్యేక స్థానం ఉంది. దీనికో కారణం ఉంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు శయనములోకి ప్రవేశించింది మొదలు నాలుగు మాసాలు ఎలాంటి హోమాలూ ఉండవు. కేవలం వ్రతాలు మాత్రమే ఉంటాయి. ఆషాఢం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. ఈ పంటలకు 'ప్రకృతి స్వరూపిణి' అయిన మహాలక్ష్మి అనుగ్రహం ఉండాలనే ఉద్దేశంతో శ్రావణంలో ప్రత్యేక నోములు ఆచరించడం ఆనవాయితీగా మారింది.

'ప్రకృత్యైనమః' అనేది 'శ్రీ మహాలక్ష్మి' నామములలో మొదటిది. దేవీ భాగవతానుసారం లక్ష్మీదేవి, దుర్గాదేవి- ఇద్దరినీ ప్రకృతి స్వరూపాలుగా చెబుతారు. మన సంప్రదాయంలో నీటిని లక్ష్మి స్వరూపంగా భావిస్తారు. ప్రకృతిలోని ప్రతి అంశాన్నీ 'లక్ష్మీదేవి'గా చెప్పారు. అందువల్ల ప్రకృతి అనుగ్రహం కోసం దైవారాధన చేస్తుంటారు.

సౌభాగ్య ప్రదం

మహిళలు సౌభాగ్యం కోసం వ్రతాలను ఆచరిస్తారు. ఇక్కడ సౌభాగ్యం అంటే భర్త దీర్ఘాయుష్షు పొందడం ఒకటే కాదు! సంతానం, సంపాదన, ధాన్యం, ధైర్యం, ఆరోగ్యం, కుటుంబం, విద్య, విజయం- ఇలా లక్ష్మీదేవి ప్రసాదంగా లభించే అన్ని విశేషాలూ సౌభాగ్య ప్రదాలే. వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వెనుక ముఖ్య ఉద్దేశం కూడా ఇదే. ఆదిలక్ష్మి, గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, సంతానలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి.. వీళ్లందరూ అష్టలక్ష్ములు. వరలక్ష్మి కటాక్షం పొందకుండా అష్టలక్ష్ములను ప్రసన్నం చేసుకున్నంత మాత్రాన జీవితంలో సంతృప్తి పొందలేం. అందుకే శ్రావణ మాసంలో ప్రతి మహిళా వరలక్ష్మీ వ్రతం చేస్తుంటుంది.

ఇదీ విధానం!

సత్ప్రవర్తన కలిగిన వారిని వరలక్ష్మి వరిస్తుంది. అందుకే మంచి మనసున్న చారుమతి కథను పాటగా పాడుతూ ఈ వ్రతాన్ని జరుపుకుంటారు. వరలక్ష్మీవ్రతం నాడు పచ్చి బియ్యప్పిండితో చలిమిడి ఉండ్రాళ్లు చేసి వాయనంగా ఇస్తారు. 12 ఉండ్రాళ్లు అమ్మవారికి, 12 బ్రాహ్మణుడికి, 12 నైవేద్యంగా అమ్మవారికి సమర్పిస్తారు. వ్రతం ఆచరించిన మహిళ నైవేద్యంగా పెట్టిన 12 ఉండ్రాళ్లు తిని మిగిలినవి ముత్తయిదువులకు ఇవ్వాలి. తర్వాత ముత్తయిదువులందరికీ పూజ చేసి, వాళ్లనే వరలక్ష్మి అమ్మవారిగా భావిస్తూ వాయనం సమర్పించుకుని, దీవెనలందుకోవాలి. వాయనం ఇస్తున్నవారు 'ఇచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ ఉంటే, పుచ్చుకున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ దీవించాలి.

ఆరోగ్య రహస్యాలు

ఈ వ్రతాల్లో ఆచరించే కట్టుబాట్లు, నియమాలు చక్కటి వ్యాయామాన్నీ, ఆరోగ్యాన్నీ అందిస్తాయి. నైవేద్యంగా సమర్పించి ఆరగించే చలిమిడి చలువ చేస్తుంది. చలిమిడి గర్భధారణ అవరోధాలను తొలగిస్తుంది. వరలక్ష్మీవ్రతం రోజు వాయనంగా ఇచ్చే మొలకెత్తిన శెనగలు పోషక నిలయాలు. వీటిలోని మాంసకృతులు తక్షణ శక్తినిస్తాయి. అలాగే వర్షాకాలంలో పాదాలు ఎక్కువ సేపు తడిగా ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్లు కలుగుతుంటాయి. ఇలా ఇన్‌ఫెక్షన్లకు గురవ్వకుండా ఉండటం కోసమే కాళ్లకు పసుపు పూసుకోవటాన్ని ఈ వ్రతాల్లో భాగం చేశారు. ఆవు నెయ్యితో వెలిగించే దీపాల ద్వారా విడుదలయ్యే ధూపం వాయు కాలుష్యాన్ని హరిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రావణ మాసం రెండో శుక్రవారం నాడు ఆనవాయితీగా చేసే వరలక్ష్మీ వ్రతం ఐశ్వర్య ప్రదం! ఆరోగ్యకరం!!



వంటిల్లు

అమ్మకు నైవేద్యం

నేడు ప్రతి తెలుగింటి ఇల్లాలూ వరలక్ష్మీ వ్రతం చేసుకుంటుంది. 'భర్త, పిల్లాపాపల్ని చల్లగా చూడు తల్లీ' అంటూ అమ్మవారికి పూజలు చేస్తుంది. అమ్మవారికి ఇష్టమైన ప్రసాదాలు నైవేద్యం పెడుతుంది. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పెట్టే నైవేద్యాలలో కొన్ని మీ కోసం...

గారెలు



కావాల్సినవి: మినపప్పు-2 కప్పులు, ఉప్పు-తగినంత, నీళ్లు-6 కప్పులు, నూనె-తగినంత

తయారీ:

- మినపప్పు బాగా కడిగి, నీళ్లల్లో కనీసం రెండు గంటలు నానబెట్టాలి.
- మినపప్పు నానిన తర్వాత మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.
- గ్రైండ్ చేసిన పిండిలో ఉప్పు కలపాలి.
- పిండిని గ్రైండ్ చేసేటప్పుడు కొద్ది కొద్దిగా నీటిని కలిపితే చాలు... పిండి మెత్తగా అవుతుంది.
- నూనె వేడెక్కిన తర్వాత పిండిని వడల్లా చేసి అందులో వేయించాలి.
- చేతిని నీటితో తడిపి పిండిని వడలా చేసి నూనెలో వేగించాలి.
- వడ మధ్యలో చిన్న రంధ్రం చేయడం మరవొద్దు. గారెల ప్రసాదం సిద్ధం.

దద్ధోజనం



కావాల్సిన పదార్థాలు: బియ్యం-1/2 కప్పు, నీళ్లు- 2 కప్పులు, పాలు- 3 టేబుల్ స్పూన్లు, గడ్డపెరుగు-1 కప్పు, ఉప్పు-తగినంత, నెయ్యి-1 టేబుల్ స్పూను, జీడిపప్పులు-10

తాలింపులోకి: నెయ్యి- 2 టీస్పూన్లు, ఆవాలు- పావు టీస్పూను, మినప్పప్పు- అర టీస్పూను, పచ్చి మిరపకాయలు-3, అల్లం- చిన్నముక్క, కరివేపాకు.

తయారీ:

- ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండుకోవాలి.
- చల్లారిన తర్వాత అన్నాన్ని మెత్తగా చేయాలి. అందులో పెరుగు, పాలు, ఉప్పు వేసి బాగా కలపాలి.
- పచ్చి మిరపకాయలు, అల్లం రెండింటినీ చిన్న చిన్న ముక్కలుగా తరగాలి.
- చిన్న మూకుడులో రెండు మూడు టీస్పూన్ల నెయ్యి వేసి, అందులో మినప్పప్పు, ఆవాలు వేసి బంగారు వర్ణంలోకి వచ్చేవరకూ వేయించి, రెడీగా పెట్టుకున్న పెరుగన్నంలో కలపాలి.
- తాలింపులో కరివేపాకు తప్పకుండా వేయాలి.
- దద్ధోజనంలో వేయించిన జీడిపప్పులు కలిపితే మరింత రుచిగా ఉంటుంది. దద్ధోజనం ప్రసాదం రెడీ.. వీటిని అమ్మవారికి నైవేద్యం పెట్టి, అందరూ ఆరగించండి మరి.

ఆంధ్రజ్యోతి నివేదన


శ్రీ రమణ కథామృతం

శ్రీకృష్ణుడే వచ్చాడనుకొని..

(గత వారం తరువాయి)

అతుల్యానాథేశ్వర ఆలయంలోకి పూజారితో పాటు వెళ్లిన వెంకటరామన్ ఒక మూలన కూర్చున్నాడు. కానీ, కొద్దిసేపటిలో ఆలయంలో కాంతిపుంజం వెలిసింది. ఆ కాంతి గర్భగుడి నుంచి వస్తోందేమోనని వెళ్లి చూశాడు. అక్కణ్నుంచి కాదని గ్రహించి తన స్థానంలోకి వెళ్లి, మళ్లీ ధ్యానంలో కూర్చున్నాడు.

ఇంతలో పూజారి తన పూజని ముగించుకొని ఆలయ ద్వారాన్ని మూయబోతూ కేక వేశాడు. "ఎవరక్కడ! ఆలయాన్ని మూసివేయాలి బయటకు వచ్చేయండి" అని. అప్పటికే వెంకటరామన్‌కి బాగా ఆకలి వేస్తోందేమో! తనకి కాస్త ప్రసాదం ఇవ్వమని పూజారిని కోరాడు. పూజారి మాత్రం చాలా కటువుగా "అదేం కుదరదు" అన్నాడు. సమీపంలోని (కీలూర్‌లో) ఉన్న విరాటేశ్వరాలయంలో కూడా దీపారాధన చేయాల్సిన తొందరలో ఉన్నాడు ఆ పూజారి. అతడి వెంట వెంకటరామన్ కూడా వెళ్లాడు.



విరాటేశ్వరాలయంలోనూ పూజారి వరుస మారలేదు. రామన్ ప్రసాదం అడగడం.. ఆయన కాదనడం! రమణుని చూస్తున్న ఆలయ వాద్యకారుడు కల్పించుకుని "అయ్యా! నాకిచ్చే ప్రసాదంలో కొంత భాగం ఆ పిల్లవాడికి ఇవ్వండి" అని పూజారితో అన్నాడు. ప్రసాదం రమణుని చేతిలో పడింది. ఆ వాద్యగాడు సమీపంలోనే ఉన్న బ్రాహ్మణులుండే వీధిలోకి రమణుని తీసుకెళ్లాడు. మంచినీళ్ల అవసరం ఉంటుంది కదా అని! ఆ మంచినీళ్లు వచ్చేలోగా రమణుడు సొమ్మసిల్లి పడిపోయాడు. ప్రసాదమంతా నేలపాలైంది. ఇంతలో ఎవరో నీళ్లు తెచ్చారు. మట్టిలో కలిసిపోయిన ఆ మెతుకులనే ఏరుకుని తిన్నాడు రమణుడు. తర్వాత పక్కనే ఉన్న ఇసుక దిబ్బపై మైమరచి పడుకున్నాడు.

తెల్లవారింది. మళ్లీ ఆకలి! ఎవరైనా భోజనం పెడతారేమోనని.. అటూ ఇటూ తిరిగాడు. ఒక ఇంటి తలుపు కొద్దిగా తెరిచి ఉంది. ఆ ఇంటి యజమానిని అడుగగా.. "కాసేపు ఉండు మా సోదరి వస్తుంది" అన్నాడు. ఆనాడు గోకులాష్టమి. ఆ యజమాని సోదరి నదిలో స్నానం చేసి వచ్చింది. జ్యోతిర్మయనేత్రుడైన ఈ నవయుకుని చూసి శ్రీకృష్ణుడే తమ ఇంటికి వచ్చాడని భావించిందామె. సంతోషంతో త్వరగా వంట చేసింది. పిండి వంటలు కూడా చేసింది. ఈలోగా రమణునికి ఒక సందేహం పట్టుకుంది.

(సశేషం)

● పింగళి సూర్య సుందరం

చెడు ఆలోచనలే నరకానికి ద్వారాలు

సృష్టికర్త మనకు ప్రపంచంలో ఎన్నో భాగ్యాలు ప్రసాదించాడు. మనం అడగకుండానే మన అవసరాలను తీరుస్తున్నాడు. సృష్టికర్త ఆజ్ఞలను శిరసావహించడానికి బదులు.. మన లాంటి తోటి మానవమాత్రుల ఆజ్ఞలను కళ్లు మూసుకొని పాటిస్తున్నాం. ప్రవక్తలు బోధించిన హితోక్తుల్ని తోసి పుచ్చి మనో వాంఛలకు బానిసలయిపోతున్నాము. సృష్టికర్త ప్రసాదించిన

సందేశం



మహాభాగ్యాల్లో ఆరోగ్యం విలువైనది. వెలకట్టలేని అమూల్యమైన సంపద కళ్లు. కళ్లు ఉంటే సర్వమూ ఉన్నట్లే. కళ్లు లేని మనిషి జీవితం మాధుర్యాలను ఆస్వాదించలేడు. "మీకు చెవులు, కళ్లు, హృదయాన్ని ఇచ్చాడు. అయినా మీరు కృతజ్ఞతలు తెలపటం చాలా తక్కువ". (దివ్యఖుర్‌ఆన్: 32:9)

ఎవరైనా తమ కన్నులను సక్రమ మార్గంలో ఉపయోగిస్తే అల్లాహ్ అనుగ్రహించి పుణ్యఫలాన్ని బహూకరిస్తాడు. అలా కాకుండా దానికి వ్యతిరేకంగా చూడరాని దృశ్యాలను వీక్షించినా దాని పర్యవసానం మృత్యుముఖమే. అశ్లీలతల నుంచి సురక్షితంగా ఉండదలచినప్పుడు ముఖ్యంగా మన దృష్టిమీద నియంత్రణను కలిగి ఉండాలి.

● మహమ్మద్ వహీదుద్దీన్, సిద్దిపేట

డైలీ సుడోకు - 143

		6	8	3				
2	8	3				1		5
7				9				
		2						
1	6			2			3	9
						5		
				5				3
3		5				8	4	6
				1	6	2		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 142 సమాధానం

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

బలహీనులు! బలవంతులు!!

వ్యక్తి కంటే సంఘ బలమే గొప్పదని బుద్ధుడు ఎప్పుడూ చెబుతూ ఉండేవాడు. కుల, మత, ప్రాంత భేదాలు సమాజాన్ని బలహీనపరుస్తాయని పదే పదే హెచ్చరించేవాడు. 'బహుజన హితాయ.. బహుజన సుఖాయ' అనేది బౌద్ధ ధర్మం. పక్షులన్నీ కలిసి ఒకే మాట మీద ఉంటే తాము చిక్కిన వలను కూడా ఎత్తుకుపోగలవు! అలా కాకుండా తమలో తాము గొడవలు పడితే.. అందరూ బలైపోతారు అని ఉదాహరణగా ఎన్నో కథలు చెప్పాడు.

ఈ విధంగా ఆయన కాలంలో గ్రామాల మధ్య, గణాల మధ్య, రాజుల మధ్య చెలరేగిన ఎన్నో యుద్ధాల్ని ఆపాడు బుద్ధుడు. తన ప్రబోధంతో వారి మధ్య శాంతినీ, మైత్రినీ నెలకొల్పాడు.

ఐకమత్యం ఎంత గొప్పదో చెప్పే కథ ఇది..

ఒకసారి వారణాసి సమీపంలోని ఓ గ్రామంలో.. ప్రజల మధ్య గొడవలు రేగాయి. ఆ విషయం తెలిసి బుద్ధుడు తన భిక్షు సంఘంతో అక్కడికి వెళ్లాడు.

ఆ రాత్రి ఆకాశంలో మేఘాలు కమ్మాయి. పెను గాలులు వీచాయి. ఉరుములు, మెరుపులతో కుండపోతగా వాన కురిసింది. తెల్లారేసరికి వర్షం తగ్గిపోయింది. రాత్రి వీచిన పెనుగాలికి ఊరు చివరన ఉన్న మర్రిమాను ఒకటి కూలిపోయిందనే విషయం తెలిసింది. వందలాది ఊడలు దిగిన మహావృక్షం అది. గ్రామస్థులంతా కూలిపోయిన చెట్టు దగ్గరికి చేరుకున్నారు. ఆ ఊరికి దూరంగా ఒక మామిడి తోట ఉంది. ఆ తోటలో చెట్లు మరీ అంత పెద్దవి కావు. బలమైనవీ కావు. కానీ, ఆ తోటలోని చెట్లలో ఏ ఒక్కటీ కూలిపోలేదు.

అప్పుడు బుద్ధుడు.. "గ్రామస్థులారా! చూశారా! ఈ కూలిపోయిన మహావృక్షం ఒంటరిగా ఉంది. ఆ తోటలోని చెట్లన్నీ కలసి మెలసి ఒకేచోట ఉన్నాయి. ఒంటరి బలశాలి కన్నా... ఒక్కటిగా కలిసి ఉన్న బలహీనులు బలమైన వారు. వ్యక్తి కంటే సమాజం బలమైనది. సంఘం బలమైనది. మీరూ అలాగే కలసి మెలసి ఉండండి. అలా ఉన్నంత కాలం.. మీరు బలవంతులే!" అని చెప్పాడు. ఐకమత్యంలో బలం వారికి అర్థమై.. గొడవలు మాని.. చక్కగా కలసి జీవనం కొనసాగించారు.

● బొర్రా గోవర్ధన్



ధర్మపథం

ఒక దేశం గానీ, సమాజం గానీ, కుటుంబం గానీ, ఊరు గానీ.. ఐకమత్యంగా ఉంటేనే బలంగా ఉంటాయి. ఐక్యమత్యం లోపించినది ఏదైనా అంతరించి పోతుంది. కాలగతిలో కనుమరుగైపోతుంది.

నవజీవన వేదం

చూసి నేర్చుకుందాం!

'కశ్చితర్థం వినిశ్చిత్య
లఘుమూలం మహోదయమ్
క్షిప్రమారభ సేకర్మ
న దీర్ఘయసి రాఘవ'

ఈ పద్యానికి అర్థం ఇది. "ముందు డబ్బుందో, లేదో చూసుకోవాలి. ఎవరినో మభ్యపెట్టడానికో, సంతోషపెట్టడానికో పని చేయకూడదు. వాస్తవంగా రూపుదాల్చడానికి సరిపడే డబ్బుందా, లేదా చూసుకోవాలి. తరువాత తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించేలా ప్రణాళికలు వేసుకోవాలి. అప్పుడు పని వెంటనే మొదలు పెట్టాలి. మొదలుపెట్టిన పనిని దీర్ఘకాలం కొనసాగించాలి".

విజయానికి రెండే మార్గాలు. ఒకటి- కష్టపడటం, రెండోది - మనసు నిష్కల్మషంగా ఉండటం. శారీరకంగా కష్టపడాలి. మనసు నిష్కల్మషంగా ఉండాలి. అందులో భగవంతునికి తప్ప మరొకరికి స్థానం ఉండకూడదు. స్వార్థం ప్రవేశించకూడదు. 'దీంతో నాకేమి లాభం?' అన్న స్వార్థం పోయినపుడే ఈ దేశం బాగుపడుతుంది.

శ్రద్ధగా పునర్నిర్మాణం చేయడం, ఒక జాతి తనకు తాను పునర్నిర్మాణం చేసుకోవడం ఎలాగో ఇజ్రాయిల్ దేశాన్ని చూసి నేర్చుకోవాలి.


'వాలిరి సాహసంబున అరబ్బుల మధ్యన యూదు వారు
నాజీల దురాగంతబులకు చీలక జాతి పునర్విధాతలై
గాలియు, నీరు స్వచ్ఛమనగా లభియించని బీడు నేలనన్
రాళ్లను తీర్చిదిద్దిరట రత్నములట్లు రహస్యమేమిటో!'

విజయగాథ అంటే ఇజ్రాయిల్ వారిదే! శత్రువుల మధ్యలో ఉన్నారు. చుట్టూ అరబ్బులే. వీళ్లు క్రైస్తవులు. ఇజ్రాయిల్ ప్రజలకు ఎంత చిత్తశుద్ధి అంటే మొండిగా, బండగా కృషి చేశారు. ఎన్ని సమస్యలొచ్చినా ఎదుర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో చాలా కటువుగా వ్యవహరించారు. మెతబడలేదు. మంచివాళ్లుగా ఉండొచ్చు. మెత్తగా ఉండకూడదు. ఇజ్రాయిల్ దేశస్థులు, అక్కడి ప్రభుత్వం కఠినంగా ఉన్నారు. వాళ్ల దేశంలోకి ప్రవేశించడానికి ఒక్క ఉగ్రవాదికి కూడా అవకాశం ఇవ్వలేదు. అందుకే నిలబడ్డారు! మన రాష్ట్రంలో ఒక జిల్లా విస్తీర్ణంలో ఉంటుందా దేశం. అది శక్తిమంతమైన దేశంగా నిలబడిందీ అంటే ఆ దేశాన్ని చూసి మనం నేర్చుకోవద్దా! రెండో ప్రపంచయుద్ధంలో వారికి జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఈ యూదుల మీద నాజీల దౌర్జన్యం తెలియంది కాదు. యూదులు కనబడితే చాలు ఇష్టారాజ్యంగా ప్రవర్తించే వారు. అలాంటి బాధలన్నింటిని తట్టుకుని జాతిని పునర్నిర్మాణం చేసుకున్నారంటే ఎంత గొప్పవారండీ ఇజ్రాయిలీలు.

❖ ❖ ❖

'నీళ్లకు నోచనట్టి దయనీయ పరిస్థితి బట్టి
నేరుగా వేళ్లకు నీళ్లనిచ్చెడి వివేకము
నీటిని మూటగట్టి పందిళ్లనమర్చె పంటలకు
నిండిన కుక్షి రవంత పంట నాలుగిళ్లకు పంచిపెట్టెను
ఫలింపవె సత్‌కృషి చిత్తశుద్ధియున్'

అక్కడ నీళ్లు లేవు, నదులు లేవు. వర్షాలు పడవు. ఉన్న నీటిని పొదుపుగా వాడాలి. అందుకోసం నీరు నేరుగా మొక్క వేరుకు అందితే చాలు కదా అని ఆలోచించారు. దాన్నే 'బిందు సేద్యం' అన్నారు. మనం నేర్చుకున్నదీ అక్కడి నుంచే! వాళ్లు పంటకు పందిరేసి రక్షించారు. వాళ్ల కడుపు నిండిన తరువాత పండిన పంటను నలుగురికీ పంచారు. అనేక రకాల పంటలను ఎగుమతి చేస్తున్న దేశాల్లో ప్రథమ స్థానాల్లో ఉంది ఇజ్రాయిల్. వాళ్లకు చిత్తశుద్ధి ఉంది. ఇంట్లో అందరూ కష్టపడతారు. మన దగ్గర ఒక్కరు కష్టపడితే నలుగురు కూర్చొని తింటారు.



ఇజ్రాయిల్ దేశంలో నీరు వృథా చేస్తే ప్రభుత్వ చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయి.

'చుక్కనీరు పోవ క్షోభింతురక్కడ
ఇక్కడబ్బులైన లెక్కలేదు
ఔనులెండు! మీరు అంగారక గ్రహమందు
నీరు తెచ్చుకుందురేమో!'

కుళాయిలో నుంచి నీరు పడుతుందీ అంటే ఒక్క చుక్క నీరు కూడా వృథా పోకుండా చూసుకోవాలి. నీరు వృథా అయిందీ అంటే మనం అనర్థులం కింద లెక్క. నీటిని ఒడిసిపట్టి తాగాలి. ఒక్క బియ్యం గింజ నేల రాలినా నష్టం కింద భావించాలి. ఇళ్లలో నీటిని పొదుపుగా వాడకపోతే దేశానికి ద్రోహం చేసినట్టుగా భావించాలి. అప్పుడు మనం ప్రతి వస్తువునూ జాగ్రత్తగా చూసుకుంటాం.



● డా. గరికిపాటి నరసింహారావు

దైవమార్గం

నిజమైన నమ్మకం అంటే..?

"నాకు అర్థం కాని చాలా విషయాలను నేను నమ్ముతాను. అత్యున్నత స్థాయికి చెందిన గణితశాస్త్రం నా మెదడుకు అందదు. అయితే గణిత శాస్త్రాన్ని నమ్ముతాను నేను" అన్నారు ప్రసిద్ధ క్రైస్తవ ప్రవక్త డీఎల్ మూడి. మరికొంత ముందుకు వెళ్లి "నా కళ్లకు కనిపించని దేన్నీ నేను నమ్మను" అన్న వ్యక్తితో.. "మరి మీ మెదడు మీకు కనిపించదు కదా! దాన్ని నమ్మరా?" అని ప్రశ్నించినట్టు ఆయన ఒక పుస్తకంలో రాసుకున్నారు.

యేసుక్రీస్తు పునరుత్థాన వార్త జెరూసలెంలో, గ్రామాల్లోనూ పాకింది. చాలామంది ఆ వార్తను విశ్వసించినా.. రోమా ప్రభుత్వానికి భయపడి, నమ్మనట్టుగా నటించారు. యేసుక్రీస్తు తిరిగి సజీవుడయ్యాడన్న వార్త పునాదిగా నూతన విశ్వాసుల సమాజం ఏర్పడి, అదే చర్చిగా మారింది. అయితే ఆయన శిష్యుల్లో ఒకరైన తోమా హేతువాద ధోరణులున్న, ఆచరణాత్మకమైన వ్యక్తి! యేసు పునరుత్థాన విషయాన్ని "యేసు చేతుల్లోని మేకుల గుర్తులను కళ్లారా చూడటమే కాదు. వాటిలో నా వేలు పెట్టి గమనించిన తర్వాతే నమ్ముతాను" అని తేల్చి చెప్పాడు (యోహా 20:25). అంతా అతణ్ణి 'అనుమానించే తోమా' అని పిలుస్తారు.



లూకా ఆరో అధ్యాయం ప్రకారం యేసుక్రీస్తు ఒక రాత్రంతా ప్రార్థించి, మరునాడు పన్నెండు మంది శిష్యులను ఎంపిక చేసుకున్నాడు. వారిలో ప్రభువు పునరుత్థానాన్ని శంకించిన తోమా ఉండటం గమనార్హం. మరి అతణ్ణి శిష్యుడిగా ఎంపిక చేసుకోవడంలో యేసుక్రీస్తు ఆంతర్యమేమిటి?

దేవుని సుదూరదృష్టి! తన పునరుత్థానం తర్వాత తోమా ప్రభువు సువార్తను భూదిగంతాలకు తీసుకెళ్లే దశలో ఏ దేశానికి వెళ్తున్నాడో కూడా ఎరిగి.. ఆ సంకల్పం కోసం ప్రభువు అతణ్ణి ఏర్పర్చుకున్నాడు. 'ప్రభువు గొప్పదనం గురించి ప్రగల్భాలు పలికి, చివరికి ప్రభువు నామానికి అవమానం తెచ్చే విధంగా దైవ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వాళ్ల కన్నా.. 'కళ్లారా చూశాకే నేను నమ్ముతాన'న్న తోమాయే గొప్పవాడు! ఆరంభంలో అవిశ్వాసం వ్యక్తం చేసినా.. పునరుత్థానం అయిన ప్రభువును కళ్లారా చూసిన మరుక్షణం పరివర్తన చెందాడు తోమా. ఇండియా లాంటి సుదూర దేశానికి వచ్చి సువార్త పరిమళాల్ని వ్యాప్తి చేసిన తోమా లాంటి వారే దేవుని రాజ్య నిర్మాణంలో నిజమైన కార్మికులు. తోమా ముందు నమ్మలేదు కానీ.. నమ్మిన తర్వాత తన విశ్వాసంలో చంచలుడు కాలేదు. ఏ దేవుణ్ణి నమ్మాడో.. ఆ దేవుని కోసం ఇండియాకు వచ్చి హతసాక్షి అయ్యాడు.

● సుశీల్ సందేశ్

తీజ్ ఉత్సవం

గిరి కోనల్లో..
కన్నెపిల్లల కలల పండుగ

ప్రతి ప్రాంతానికీ, వర్గానికీ ఓ సంస్కృతి ఉంటుంది. ఆ సంస్కృతిని నిలబెట్టే పండుగలూ ఉంటాయి. అలాంటి పండుగే తీజ్ ఉత్సవం. తెలుగ రాష్ట్రాల్లోని గోర్ బంజారాలు పవిత్రంగా జరుపుకునే వేడుక ఇది. వర్షాలు నిండుగా కురవాలనీ, పంటలు దండిగా పండాలనీ కోరుతూ ప్రత్యేక పూజలు చేస్తారు. 'బతుకమ్మ' పండుగ తరహాలో చేసుకునే సాగే తీజ్ పండుగ శ్రావణ మాసంలో వస్తుంది. రేపటి నుంచి ఈ నెల 13 వరకు తొమ్మిది రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఈ గిరిజనోత్సవం జరగనుంది.

హిందూ సంప్రదాయ పండుగలను ఘనంగా చేసుకునే గిరిజనులు (గోర్ బంజారాలు) సీత్లా, తీజ్ పండుగలను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా తీజ్ పండుగలో సేవాలాల్ మహారాజ్, దండి మేరామ యాడీలను దైవ దూతలుగా కొలుస్తారు. పరమేశ్వరుడి ప్రేమను పొందడానికి పార్వతీ దేవి 107 జన్మలు ఎత్తిందనీ, 108వ జన్మలో శివుణ్ణి భర్తగా పొందిందనీ వీరి నమ్మకం. పార్వతీపరమేశ్వరుల పెళ్లి జరిగిన రోజుకు గుర్తుగా 'తీజ్ పండుగను తొమ్మిది రోజుల పాటు సంబరంగా జరుపుకుంటారు.

బుట్టల్లో గోధుమనారు

తండాల్లోని పెళ్లికాని అమ్మాయిలు తమ తల్లితండ్రులకు పంటలు బాగా పండాలనీ, బాగా అభివృద్ధి చెందాలనీ, భవిష్యత్తు బాగుండాలనీ, ప్రేమగా చూసుకునే భర్త రావాలనీ కోరుతూ.. దేవుళ్లను కొలుస్తారు. 'తీజ్'

మొదటి రోజు తండా యువకుల సాయంతో పూజారి కర్రలు, రంగు రంగుల వస్త్రాలతో ఒక మంచె (డాక్లో)ను తయారు చేస్తారు. దానిపై దేవుడి పేరిట దోనెలు (బుట్టలు) ఏర్పాటు చేస్తారు. గిరిజన యువతులు కూడా చిన్న చిన్న బుట్టల్లో ఎరువు వేసుకుని సిద్ధంగా ఉంచుతారు. తండా నాయక్ ఇంటి నుంచి నానబెట్టిన గోధుమలు సేకరించి... పూజారి, తండా పెద్దలు.. దేవుడి పేరిట ఉన్న దోనెల్లోనూ, మహిళల బుట్టల్లోనూ వేస్తారు. తర్వాత ఆ బుట్టలను మంచెపైకి ఎక్కిస్తారు. యువతులు ప్రతి రోజూ స్నానమాచరించి బావి నుంచి నీళ్లు తెచ్చి.. గోధుమనారు బాగా రావాలని.. తమ తమ బుట్టలపై చల్లుతారు.

చూర్మో ప్రసాదం

పండుగ జరిగే తొమ్మిది రోజులూ ఆటపాటలతో సాగిపోతాయి. ఏడో రోజు ముఖ్యమైనది. దీనిని 'డమోళీ తీజ్' అంటారు. ఈ రోజు యువతులు బియ్యప్పిండితో రొట్టెలు తయారు చేస్తారు. వాటిని ముక్కలుగా చేసి చెక్కబెల్లం కలిపి ముద్దలుగా (ముద్దల చూర్మో) తయారు చేస్తారు. చూర్మో ముద్దలను మొదట తండా నాయకుడి ఇంట్లో సమర్పించి.. ఆ తర్వాత తండాలోని అందరి ఇళ్లల్లో పంచుతారు. అందరి ఇళ్ల నుంచి చూర్మో ముద్దలను సేకరించి బుట్టల దగ్గరికి చేరుకుని, దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రత్యేక పూజలు చేసి చూర్మోను ప్రసాదంగా తీసుకుంటారు.

శివపార్వతుల కల్యాణం

ఈ ఎనిమిదో రోజు గణగోర్. ఆ రోజు పాయసం తయారీ కోసం యువతులంతా ప్రతి ఇంటికీ వెళ్లి బియ్యం, చక్కెర, పాలు సేకరిస్తారు. తండా యువకులు పూజారితో కలిసి చెరువు గట్టుకు వెళ్లి నల్లమట్టిని తీసుకొస్తారు. ఆ మట్టితో శివపార్వతుల విగ్రహాలతో పాటు స్త్రీ-పురుషుల ప్రతిమలు తయారు చేస్తారు. శివపార్వతుల విగ్రహాలను అలంకరించి.. మంచెపై ఉంచి.. ఘనంగా పెళ్లి జరిపిస్తారు. తొమ్మిదో రోజు 'కడఫ్ తీజ్'. తండాలోని అన్ని ఇళ్లలో నుంచి బియ్యం, బెల్లం, నెయ్యి సేకరించి వాటితో పాయసం చేస్తారు. దానితో సేవాలాల్ మహారాజ్‌కు బోగ్ బండారో నిర్వహిస్తారు. గోధుమ నారు పెరిగిన బుట్టలను ఒక చోట చేరుస్తారు. వాటిని బతుకమ్మల్లా ఒక చోట ఉంచి.. వాటి చుట్టూ యువతులంతా లయబద్ధంగా తిరుగుతూ సంప్రదాయ గీతాలు ఆలపిస్తారు. చివరగా మేరా మా యాడీ పూజ చేస్తారు. తీజ్ ఉత్సవంలో పాల్గొన్న యువతులకు తొందరగా వివాహం అవుతుందనీ, మంచివాడు, మనసున్నవాడు భర్తగా లభిస్తాడని గోర్ బంజారాల విశ్వాసం.



ఉత్సవంలో రెండో రోజు యువతీ యువకులు 'చేలలో బో రడీ' ఆట ఆడుకుంటారు. యువకులు చేలల్లో ఉండే రేగుచెట్టును కర్రతో కదలిస్తుంటారు. కదిలే చెట్టు ముళ్లకు సెనగలను గుచ్చడం అమ్మాయిల పని. పాటలు పాడుతూ.. యువకులను మైమరిచేలా చేసి రేగుముళ్లకు సెనగలు గుచ్చి.. 'బో రడీ' ఆట ముగిస్తారు.

● నవాబ్, మహబూబాబాద్
ఫొటో: మధు



బాలయ్య ఇమేజ్‌కి సరిపడే కథ

NBK102

నందమూరి బాలకృష్ణ హీరోగా 102వ చిత్రం గురువారం రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభమైంది. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార కథానాయిక. సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.కల్యాణ్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి బోయపాటి శ్రీను క్లాప్ నిచ్చారు. బి.గోపాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు. క్రిష్ గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు కె.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ "పద్దెనిమిది ఏళ్ల తర్వాత తెలుగులో చేస్తున్న చిత్రమిది. గతంలో బాలకృష్ణతో సినిమా చెయ్యాలని రెండుమూడు సార్లు అనుకున్నా. అప్పుడు కుదరలేదు. లేట్ అయినాగానీ మంచి కథతో వస్తున్నా. ఈ కాంబినేషన్ కుదరడమే విజయానికి తొలిమెట్టుగా భావిస్తున్నా" అని అన్నారు. సి.కల్యాణ్ మాట్లాడుతూ "బాలకృష్ణగారి 101వ సినిమా నేనే తియ్యాలి. ఆ అవకాశం మిస్ అయింది. మొదట చాలా కథలనుకున్నాం. వాటిలో ఏదొక లోపం ఉండటంతో వద్దనుకున్నాం. రత్నం చెప్పిన కథ మా అందరినీ ఆకట్టుకుంది. బాలయ్య తరహా గుండెను పిండే భావోద్వేగాలు, ప్రేమాభిమానాలున్న కథకు మాస్ అంశాలను జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. నయనతారతోపాటు మరో ఇద్దరు నాయికలు ఉంటారు. ఈ నెలాఖరు వరకూ ఫిల్మ్‌సిటీలో షూటింగ్ జరుగుతుంది. వచ్చే నెల 6 నుంచి కుంభకోణంలో.. తర్వాత వైజాగ్, హైదరాబాద్ ప్రాంతాల్లో కీలక సన్నివేశాలతోపాటు పాటల్ని తెరకెక్కిస్తాం. బుధవారంతో బాలయ్య 101వ సినిమాకు గుమ్మడికాయతో కట్ చెప్పి.. గ్యాప్ లేకుండా 102వ సినిమాకు యాక్షన్ చెప్పారు. ఇదే ఎనర్జీతో షూటింగ్ పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని అన్నారు. "ఓ సినిమా అనుకుంటున్నా, కె.ఎస్.రవికుమార్ దర్శకుడు నువ్వేం చేస్తావో నాకు తెలీదు. మంచి కథ కావాలి' అని బాలకృష్ణగారు పిలిచి మరీ అడిగారు. రకరకాల కథలు అనుకున్నాక.. ఈ కథ కుదిరింది. ఆయనకు పర్ఫెక్ట్‌గా సరిపడే కథ ఇది" అని ఎం.రత్నం తెలిపారు. ప్రకాశ్‌రాజ్, మురళీమోహన్, అశుతోశ్ రానా బ్రహ్మానందం తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్‌భట్.



అమెరికా లైఫ్.. వైఫ్

శత్రఘ్న రాయపాటి, స్టెఫానీ, జోసెలిన్, రెబెకా, మిల్లిచ స్వీటెన్ కీలక పాత్రధారులుగా నటిస్తున్న చిత్రం 'గ్రీన్‌కార్డ్'. రమ్స్ దర్శకుడు. శ్రీనివాస్ గుప్తా మోహన్.ఆర్, నరసింహ, నాగ శ్రీనివాసరెడ్డి నిర్మాతలుగా రూపొందిస్తున్న ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "అమెరికా వెళ్లి 'గ్రీన్‌కార్డ్' కోసం ఎన్ని తిప్పలు పడుతున్నారనే కథతో రూపొందుతున్న చిత్రమిది" అని అన్నారు.

'బంగారి బాలరాజు' ప్రేమకథ!



"ఎన్ని శతాబ్దాలు మారినా మారనిది ప్రేమ మాత్రమే. మా చిత్రంలోనూ బంగారి, బాలరాజు అనే జంట ఉంటారు. వారు తమ ప్రేమను త్యాగం చేసి చరిత్రలో నిలిచిపోతారా? లేక ప్రేమను గెలిపించుకుని చరిత్ర సృష్టిస్తారా? అనేది అసలు కథ" అని కోటేంద్ర దుద్యాల అన్నారు. ఆయన దర్శకత్వంలో నంది క్రియేషన్స్ పతాకంపై, చల్లా క్రియేషన్స్ సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రం 'బంగారి బాలరాజు'. కె.ఎం.డి.రఫి నిర్మాత. ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో బుధవారం ఉదయం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి హీరో నాగ అన్వేష్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు సాగర్ క్లాప్‌నిచ్చారు.

నా సంతోషానికి కారణం సినిమా పరిశ్రమే!

- సురేశ్ కొండేటి


ఆది, హెబ్బా, రెజీనా, సురేశ్ కొండేటి

"నాగార్జునగారు ఇచ్చిన సలహాతో 'సంతోషం' అవార్డులను మొదలుపెట్టాను. అప్పటి నుంచీ స్టార్స్ హీరోలు అందిస్తున్న సపోర్ట్‌ను మర్చిపోలేను. నేను బతికినంత కాలం సంతోషం అవార్డులను అందజేస్తాను. ఈ నెల 12న అత్యంత వైభవంగా వేడుకను నిర్వహిస్తాం. ఈ సారి స్పెషల్‌గా ప్లాన్ చేశాం" అని 'సంతోషం' అధినేత సురేశ్ కొండేటి అన్నారు. 'సంతోషం' కర్టన్ రైజర్ వేడుక బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. అవార్డుల లోగోను 'మా' అధ్యక్షుడు శివాజీరాజా, నాయిక రెజీనా విడుదల చేశారు. సంతోషం అవార్డులు 16వ ఏట అడుగుపెడుతున్నందుకు ఆనందంగా ఉందని శివాజీరాజా అన్నారు. తాను కూడా ఓ సారి 'సంతోషం' అవార్డును అందుకున్నట్టు ఆది చెప్పారు. సురేశ్ ఎప్పుడు కలిసినా అవార్డుల గురించే మాట్లాడుతారని, తాను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో విన్న అవార్డుల్లో 'సంతోషం' అవార్డు ఒకటని రెజీనా చెప్పారు. సురేశ్ ఒన్ మేన్ ఆర్మీలా వేడుకను నిర్వహిస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ యు.వినాయకరావు అన్నారు. కష్టాన్ని నమ్ముకుని ఎదిగిన వ్యక్తి సురేశ్ అని సీనియర్ జర్నలిస్ట్ ప్రభు చెప్పారు. వేడుక ఘనంగా జరగాలని సినీ ప్రముఖులు కె.ఎస్.రామారావు, హెబ్బాపటేల్, ఏడిద రాజా, ఏడిద శ్రీరామ్, సురేశ్ కొండేటి పిల్లలు మహేశ్ కొండేటి, లక్ష్మీ కొండేటి ఆకాంక్షించారు.

కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకో

- సీఎంననే విషయాన్ని మరిచిపోయి మాట్లాడకు
- 'హిమాన్షు మోటార్స్'పై సవాల్‌ను స్వీకరిస్తున్నాం
- ఓడిపోతాననే భయంతోనే వ్యాఖ్యలు: తమ్మినేని



హైదరాబాద్/మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్ కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి ప్రజల తరఫున నిరంతరం పోరాడుతున్న చరిత్ర తమదన్నారు. ప్రజలను, విపక్షాలను, మీడియాను గౌరవించని ఏ పాలకులూ చరిత్రలో మిగల్లేదని హితవు చెప్పారు. టీఆర్ఎస్ ఎన్నికల హామీని నెరవేర్చాలంటూ గురువారం ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద టీమాస్‌ఫోరం నిర్వహించిన ధర్నాలో తమ్మినేని ప్రసంగిస్తూ.. కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన సందర్భంగా ప్రగతిభవన్ వద్ద మీడియాపై దాడిని ఖండించారు. అధికారం కోల్పోతాననే భయంతో సీఎం ననే విషయాన్ని మరిచిపోయి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. హిమాన్షు మోటార్స్ విషయంలో కేటీఆర్‌పై ఆరోపణలకు సంబంధించి ఆధారాలుంటే నిరూపించాలన్న సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నామన్నారు. కాగా, మీరాకుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మహిళలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని విమలక్క డిమాండ్ చేశారు. కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఆయన దిష్టిబొమ్మలను దహనం చేయాలని టీ-మాస్ ఫోరం నేతలు పిలుపునిచ్చారు.

విపక్షాలపై సీఎంకు ఇంత చులకనభావమా?

సీఎంను ఇతరులు కొడుకు అంటే భరిస్తారా: రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): విపక్షాలపై సీఎం కేసీఆర్‌కు అంత చులకన భావం సరికాదని టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాటి ప్రెస్‌మీట్‌లో కమ్యూనిస్టులను నా కొడుకులని కేసీఆర్ నాలుగైదు సార్లు అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు లేకుండా తెలంగాణ సమాజాన్ని ఊహించుకోగలమా? ఇతరులు ముఖ్యమంత్రిని కొడుకు అంటే భరిస్తారా? అని ప్రశ్నించారు. హిమాంశు మోటార్స్ కంపెనీలో లక్ష షేర్లు ఉన్నట్లు 2014 ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో కేటీఆర్ పేర్కొన్నారని, ఆ కంపెనీ అడ్రసు సీఎం కేసీఆర్‌దే అన్నారు.

అధికారం ఎవరి అబ్బ సొత్తు కాదు

- మాటలు మార్చే కేసీఆర్ మాకు హితవు చెప్తారా?
- ఆయనకు మానసిక జబ్బు.. తక్షణం చికిత్స అవసరం
- టీఆర్ఎస్ ఓడితే టికానా ఉండదు: చాడ



హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అధికారం ఎవరి అబ్బ సొత్తు కాదని, తాను రాచరిక వ్యవస్థలో ఉన్నాననే భ్రమలో సీఎం కేసీఆర్ ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. మాటలు మార్చే కేసీఆర్ కమ్యూనిస్టుకు హితవు చెప్తారా? అని ప్రశ్నించారు. అధికారం కోసం ఏ గడ్డి అయినా తినాలన్నది ఆయన సిద్ధాంతమని, ప్రజలు కన్నెర్ర చేసే రోజులుదగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓడితే టీఆర్ఎస్‌కు టికానా ఉండదని హెచ్చరించారు. పదవులను త్యజించానని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్.. ప్రాణత్యాగాలు చేసిన వారి మాటేంటని చాడ ప్రశ్నించారు. కేసీఆర్ వాడిన భాష, ముఖ్యమంత్రి హోదాను, హుందాతనాన్ని దిగజార్చాయన్నారు. అధికారం తలకెక్కిన పాలకులు కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం సహజమని, కేసీఆర్ మొదటివారో, చివరవారో కారన్నారు. కేసీఆర్‌కు మానసిక జబ్బేదైనా ఉందా? అన్న అనుమానం కలుగుతోందని, ఆయనకు తక్షణ చికిత్స అవసరమన్నారు. ఇక నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ మాట్లాడిన తీరు పూర్తిగా పోలీసుకు వత్తాసు పలికినట్లుగా ఉందని ఆరోపించారు. ఇసుక లారీల వేగానికి హద్దులు ఉండవా? అని ప్రశ్నించారు.

కేసీఆర్‌లో ఓటమి భయం

అధికారం కోల్పోతామనే అబద్ధపు మాటలు.. విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల కేసుతో మాకు సంబంధం లేదు

- 'సింగరేణి'పై కేసులు వేసింది జాగృతే
- 'నేరెళ్ల'లో బీసీలైతే కొట్టొచ్చా?
- వెంకయ్య కుమారుడిపై జైరాం వ్యాఖ్యలు.. తప్పని నిరూపించకుంటే ముక్కు రాస్తావా?
- న్యాయం జరగని వాళ్లు కోర్టుకెళ్తారు
- మీడియా సమావేశంలో దిగ్విజయ్ లకు అప్పీలా?
- రాష్ట్రమంతా తిరిగి క్షమాపణ చెప్పు: ఉత్తమ్
- సీఎం భాష వీధిరౌడీలా ఉండొద్దు: భట్టి



హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): "కేసీఆర్ కళ్లు నెత్తికెక్కాయి. అందుకే అహంకారంతో, అడ్డగోలుగా, అబద్ధపు మాటలుమాట్లాడుతున్నారు. అధికారం కోల్పోతామనే భయంతో దిగజారుడుతనంతో సిగ్గు, లజ్జలేని మాటలు మాట్లాడుతున్నారు. మనిషి నిండా అహంకారం, అసహనం, బెదిరింపు ధోరణి. సీఎం స్థాయికి తగ్గ వ్యక్తి మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఒక రాజనీతిజ్ఞుడు వస్తారనుకుంటే చిల్లర రాజకీయాలు చేసే, చిల్లర మాటలు మాట్లాడే వ్యక్తి వచ్చాడు" అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పై కేసీఆర్ విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలోనూ సీఎం పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, కోర్టు కేసుకు కాంగ్రెస్‌కు సంబంధం లేదన్నారు. కోర్టులో కేసు వేసిన శ్రవణ్, ఆ కేసును వాదించిన న్యాయవాది సత్యంరెడ్డి టీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తులని అంటున్నారన్నారు. సింగరేణి డిపెండబుల్స్‌లోనూ తెలంగాణ జాగృతికి చెందిన వాళ్లే కేసులు వేసినట్లు తమకు సమాచారం ఉందన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌పై కేసీఆర్ అడ్డగోలు వ్యాఖ్యలు దేశంలోని దళిత మహిళలను అవమానించడమే అన్నారు. 542 మంది ఎంపీల్లో కేసీఆర్ ఒకే ఒక్క ఎంపీ అని, ఎంతమంది ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ బిల్లు ఆమోదం పొందడానికి మీరాకుమార్ కృషి చేశారన్నారు. ఆ బిల్లుతో వచ్చిన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రూ.500 కోట్ల ఇంట్లో కూర్చొని మీరాకుమార్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. పోలీసులు కొట్టిన వాళ్లలో ఒకరిద్దరు దళితులు ఉన్నారంటున్నారని, బీసీలైతే ఇష్టమొచ్చినట్లు కొట్టొచ్చా? అని ఉత్తమ్ ప్రశ్నించారు. తెలంగాణ తన సొంత జాగీరులా, పోలీసులను తన ప్రైవేటు సైన్యంగా కేసీఆర్ భావిస్తున్నారని, ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెబుతారన్నారు. మీరాకుమార్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంకయ్యనాయుడి కుమారుడి నుంచి 300 వాహనాలు కొనుగోలు చేసిందని జైరాం రమేశ్ డాక్యుమెంట్లు సైతం చూపించారన్నారు. గోల్డ్‌స్టోన్ కంపెనీలో సీఎం కేసీఆర్ తోడల్లుడు సంతోశ్‌రావుకు వాటాలున్న విషయం ఆధారాలతో చూపించారన్నారు. ముక్కు రాయాల్సింది జైరాం రమేశ్ కాదని కేసీఆర్, ఆ ముగ్గురే ముక్కు నేలకు రాయాలన్నారు. జ్యుడీషియరీని అభినందించడానికి ఎవరైనా ప్రెస్ కాన్ఫరెన్సులు పెడతారా? అని ఆశ్చర్యం చెందారు.

జనాభాలో 0.05% కూడా లేరు

రాష్ట్ర జనాభాలో 0.05% కూడా లేని సామాజికవర్గం లక్షన్నర బడ్జెట్‌తో రాజ్యమేలుతూ దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల వారిని అణిచివేయడం సమంజసమేనా? అని ఉత్తమ్ అన్నారు. ఖమ్మంలో రైతులను రౌడీలను చేసి బేడీలు వేశారని, సిరిసిల్లలో ఇసుక మాఫియా కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. నివాసప్రాంతాల్లో పబ్బులకు అనుమతులివ్వడమేంటన్నారు.

సోనియా కాళ్లు మొక్కావుగా..

రాష్ట్రానికి కాంగ్రెస్ ఏమీ చేయలేదనే ప్రచారం అబద్ధమని ఉత్తమ్ అన్నారు. తాము ప్రారంభించి, పనులు మొదలుపెట్టి 70, 80% పనులు పూర్తి చేసిన ప్రాజెక్టులకే స్విచ్‌లు ఆన్ చేసి టీఆర్ఎస్ తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ వల్లే నేడు 50 వేల మెగావాట్ల విద్యుత్ మిగులు ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో టీఆర్ఎస్ మొదలుపెట్టింది ఒక్కటైనా ఉందా? అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ అగ్రనేతలు నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ వరకు అందరినీ కేసీఆర్ తిట్టిపోశారు. కానీ, సోనియా కాళ్లు మొక్కింది మీరే కదా? తెలంగాణ వస్తేనే కదా సీఎం కుర్చీలో కూర్చున్నది? ప్రజలను కలవని సీఎంవు నువ్వు ఒక్కడివే. ప్రజా ప్రతినిధులనూ కలవడంలేదు. అందుకే సొంత పార్టీవారే కోపంతో రగిలిపోతున్నారు.' అన్నారు. ఇప్పుడు అదనంగా 20, 30 సీట్లు సాధించలేక చతికిలబడ్డారని, మోదీ అంటే గజగజ వణికిపోతారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, మూడెకరాల భూములు, 12% రిజర్వేషన్లు తెస్తామంటే మేం అడ్డుపడ్డామా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ముస్లింలను ఆకాశానికి ఎత్తి ఇప్పుడు హిందూత్వ రాష్ట్రపతికి మద్దతు పలికారని ఉత్తమ్ పేర్కొన్నారు. 'మీకు బంగ్లాల్లో, కార్లలో తిరిగే హక్కు ఉన్నట్లే న్యాయం జరగలేదన్నపుడు ప్రజలకు కోర్టుకు వెళ్లే హక్కు ఉంది. 190 కాకపోతే లక్షా 90 కేసులు పెడతారు. దళితులు, గిరిజనులు, మైనారిటీల భూములు లాక్కుంటే కోర్టులకెళ్తారు.' అన్నారు.

ఇన్ని రోజులు నిద్రపోయాననని చెప్పు

ప్రజల్లో తిరుగుతానంటున్న సీఎం కేసీఆర్ ఇన్ని రోజులు నిద్రపోయానని, వందల కోట్ల రూపాయలతో ఇల్లు కట్టుకొని విలాసవంతమైన జీవితం గడిపానని చెప్పాలని ఉత్తమ్ సూచించారు. మూడేళ్లలో ప్రజలకు ఏమీ చేయలేదని చెప్పాలన్నారు. ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని సూచించారు.

న్యాయవ్యవస్థ ఉండకూడదా?

కేసీఆర్ తీరు రాష్ట్రంలో న్యాయవ్యవస్థ ఉండకూడదనే విధంగా ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజ్యాంగపరంగా న్యాయం దక్కనపుడు అది పౌరుల చేతిలో అస్త్రమన్నారు. చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక పాలన చేసినపుడు ఇలాంటి పిల్‌లు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి భాష సమాజానికి ఆదర్శంగా ఉండాలని, వీధిరౌడీలా ఉండకూడదన్నారు. కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడినట్లుగా ఉందన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంఖాయమని, ఎన్నికల మేనిఫెస్టోలో క్వింటా ధాన్యానికి రూ.2 వేల గిట్టుబాటు ధర అంశాన్ని చేరుస్తామని ఉత్తమ్ ప్రకటించారు.

కేసీఆర్.. తెలంగాణకు పట్టిన శని

- చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలకు నేలకు రాస్తే కేసీఆర్‌కు ముక్కే ఉండదు: జీవన్‌రెడ్డి



కరీంనగర్ టౌన్, ఆగస్టు 3: తెలంగాణ రాష్ట్రానికి సీఎంకేసీఆర్ శనిలా పట్టారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత టి.జీవన్ రెడ్డి అన్నారు. విద్యుత్ శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విలీనంపై కోర్టు స్పందన చూసి కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడారని ఆరోపించారు. గురువారం కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో కలిసి జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రక్రియకు ఏమైనా అడ్డంకులు ఎదురైతే సీఎం హోదాలో వాటిని అధిగమించేందుకు ప్రయత్నించాల్సింది పోయి.. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలను బాధ్యులను చేయడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీని పిశాచి అంటున్నారని మండిపడ్డారు. సమాజంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే లేవని, బాధితులెవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. 'ప్రాజెక్టులు, ఉద్యోగాలను అడ్డుకుంటున్నారంటూ అబద్ధాలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఇంకెన్నాళ్లిలా మభ్యపెట్టి మోసం చేస్తారు? చెప్పిన అబద్ధాలకు, చేసిన మోసాలకు ముక్కు నేలకు రాస్తే.. మీ ముక్కే ఉండదు. ' అని ధ్వజమెత్తారు. నేరెళ్ల ఘటన తెలిసి చేసినా, తెలియక చేసినా శిక్షించే బాధ్యత ప్రభుత్వానిది కాదా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాభవం తప్పదని జీవన్‌రెడ్డి అన్నారు.

మేమూ బూతులు తిట్టగలం: అరుణ



గద్వాల/పంజాగుట్ట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీని తిట్టడం తప్ప.. మరో పని లేదని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. గురువారం గద్వాల మండలం నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన అన ంతరం ఆమె విలేకరులలో మాట్లాడారు. కాంగ్రెస్ వారు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, 196 కేసులు వేశారని విమర్శించడం కన్నా పరిపాలన సక్రమంగా చేస్తే ఎవరూ కేసులు వేయరు కదా! అని అన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండటంతో సీఎం తన అక్కసునంతా కాంగ్రెస్ పార్టీపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. తాము కూడా కేసీఆర్‌ను సన్నాసి, దద్దమ్మ వంటి అనేక బూతులతో విమర్శించ వచ్చునని, కానీ అలా చేయమన్నారు. కాగా తెలుగు రాష్ట్రాల్లో నియంత పాలన సాగుతోందని కాంగ్రెస్ మాజీ ఎంపీ వీహెచ్ అన్నారు. తెలంగాణ, ఏపీ కాపునాడు సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ముద్రగడ ఉద్యమానికి జరిగిన సంఘీభావసదస్సులో వీహెచ్ పాల్గొని మాట్లాడారు.

మోదీ మాటలకు కేసీఆర్ వక్రీకరణ

- ముస్లిం రిజర్వేషన్లకు మోదీ వ్యతిరేకం
- బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ముస్లిం రిజర్వేషన్లకు ప్రధాని మోదీ ఒకేనంటూ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవమనీ.... ప్రధాని మాటలను కేసీఆర్ వక్రీకరించారని బీజేపీ అధికారప్రతినిధి కృష్ణసాగర్‌రావు ఆరోపించారు. ప్రధాని మోదీతో ఏకాంతంగా మాట్లాడిన విషయాలను కేసీఆర్ మీడియాకు చెప్పటం సరికాదన్నారు. మోదీ ముస్లిం రిజర్వేషన్లకు ఎప్పుడూ వ్యతిరేకమేనని స్పష్టంచేశారు. పార్టీ నేత సుధాకర్‌శర్మతో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. రాజకీయలబ్ధి కోసమే కేసీఆర్ ప్రధాని మోదీ వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. నేరెళ్ల బాధితులు విడుదల అవుతున్న అంశానికి ప్రాధాన్యం రాకుండే చేసేందుకు బుధవారం సీఎం ప్రెస్‌మీట్ పెట్టారని ఆరోపించారు. ప్రగతిభవన్ సాక్షిగా గురువారం జర్నలిస్టులపై పోలీసులు దాడిచేయటం అమానుషమని వ్యాఖ్యానించారు.

నేను పార్టీ మారడం లేదు: డీఎస్



న్యూఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): అహ్మద్ పటేల్ ద్వారా సోనియా గాంధీని కలిసి తిరిగి కాంగ్రెస్‌లోకి వెళుతున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. పార్టీలోకి వచ్చింది మొదలు తనకు కేసీఆర్ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని, తన అనుభవానికి సముచిత స్థానం కల్పించారని, అయినా గిట్టని వారు ఈ తరహా ప్రచారాలకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణపై కాంగ్రెస్‌లో ఉండగానే నోరు విప్పి తమ పార్టీ హయాంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మాట్లాడానని గుర్తు చేశారు. మరోసారి ఈ తరహా అసత్య ప్రచారాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని డీఎస్ హెచ్చరించారు.

పదవి లేకే మెరమెర!

- రాష్ట్ర కాంగ్రెస్ నేతల సమస్య అదే
- తెలంగాణ దయతో రాలేదు: ఈటల
- నేరెళ్ల లారీ కాంగ్రెసోళ్లదే: రాజేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పదవే పరమావధిగా, అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి వేగాన్ని అడ్డుకునేందుకే లేనిపోని విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఏ పార్టీ దయాదాక్షిణ్యాలమీద తెలంగాణ రాష్ట్రం రాలేదని స్పష్టంచేశారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో పోరాడినందువల్లే ప్రత్యేక రాష్ట్ర స్వప్నం సాకారమైందని కొనియాడారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు తెచ్చామన్నారు. ఇవన్నీ చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇబ్బందులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీనివాస్‌రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌తో కలిసి ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టులపై కేసులు, తప్పుడు ఆరోపణలు... ఇలా ఎన్ని కుతంత్రాలు చేసినా తెలంగాణ అభివృద్ధి విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికున్న కమిట్‌మెంట్‌ను అడ్డుకోలేరని కాంగ్రెస్ నేతలకు హితవు చెప్పారు. అధికారంలోకి రావటం కల్ల అని భావించి నిరాశ, నిస్పృహలతో ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. 2004లో జలయజ్ఞాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. వాళ్ల హయాంలో అనేక ప్రాజెక్టుల వ్యయం అమాంతం పెరిగిపోయిందంటూ ప్రాణహిత- చేవెళ్ల వ్యయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ నేతల ఆరోపణలు, పద్ధతిని చూసి ప్రజలు సిగ్గుపడుతున్నారని వ్యాఖ్యానించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టులను అడ్డుకునేవిధంగా కేసులు వేసింది ముమ్మాటికీ కాంగ్రెస్ వాళ్లేనన్నారు. తాజాగా కొండ పోచమ్మ రిజర్వాయర్ పనులపై కాంగ్రెస్ మండల నేతలు మామిడ్యాల శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ కేసులు వేశారని వివరించారు. కాంగ్రెస్ నేతకు చెందిన ఇసుక లారీ ప్రమాదం కారణంగానే నేరెళ్లలో వ్యక్తి మృతి చెందాడని తెలియగానే హైదరాబాద్‌లోని కాంగ్రెస్ నేతలు ఆందోళనలు విరమించి మిన్నకుండి పోయారని చెప్పారు. మంత్రి కేటీఆర్‌కు చెందిన హిమాన్షు మోటారు సంస్థ 2007 నుంచి ఎలాంటి కార్యకలాపాలు ప్రభుత్వంతో చేయటం లేదన్నారు.

రేవంత్ రాజకీయ ఉన్మాది

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతల వైఖరిని సీఎం కేసీఆర్ ప్రజలకు వివరించారని, ఇందులో సీఎం తప్పేమీ లేదని టీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. తెలంగాణలో అంతర్ధానమైన పార్టీ నేత రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎంపీ బాల్కసుమన్, ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నేత ధర్మేందర్‌రెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడారు.

కేసీఆర్‌ది అధికార మదం..

పైశాచికత్వం

(మొదటి పేజీ తరువాయి)



పదజాలం, యాస భాషలు తమకు కూడా తెలుసని జానారెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి మాటలు తమకు వర్తిస్తాయా? లేక వారికి వర్తిస్తాయా? అనే విషయాన్ని విద్యార్థులు, మేధావులు, పత్రికలు, వివేచనాపరులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తాము ఇప్పటికీ సంయమనంతో వ్యవహరిస్తూ మీకు సహకరిస్తున్నామని ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు. మంచి పనులు చేస్తే ప్రజలకు చెప్పి వారి అభిమానం సంపాదించుకోవాలని, ప్రతిపక్షాలకు ఏవైనా అనుమానాలు ఉంటే సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత ఉంటుందని జానా సూచించారు. కానీ, ప్రతి అంశంలోనూ ప్రభుత్వం అనుభవరాహిత్యం, అనాలోచితత్వం, అడ్డగోలుతనంతో రాష్ట్రంలో పరిస్థితులు అడుగడుగునా సంక్షోభానికి దారితీస్తున్నాయన్నారు.ప్రభుత్వం ఇష్టారీతిగా చట్టవిరుద్ధ నిర్ణయాలు తీసుకున్నపుడు, న్యాయం జరగనపుడు జనం కోర్టుకు వెళ్తారని, దానికి కాంగ్రెస్‌తో లంకె కలపడం తగదని అన్నారు. గతంలో పంచాయితీ ఎన్నికల ఫలితాలు నిలిపేయాలంటూ టీఆర్ఎస్ కోర్టుకు వెళ్లిందని, మరి వారు కోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు.

కేసీఆర్‌కు జన్మనిచ్చింది కాంగ్రెస్సే

కేసీఆర్‌కు రాజకీయంగా జన్మనిచ్చింది కాంగ్రెస్ కాదా? అని శాసన మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను పిశాచి అన్న కేసీఆరే రాక్షసుడిగా మారారని ఆరోపించారు. మీరా కుమార్‌ను మహిళ అని కూడా చూడకుండా విమర్శలు చేశాడంటేనే మహిళల పట్ల ఆయనకు ఎంత గౌరవముందో అర్థమైపోతుందన్నారు. అధికార అహంకారంతో కేసీఆర్ మాట్లాడుతున్నారని పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. ముండమోపులు, నా కొడుకులు అంటూ మాట్లాడడం తెలంగాణ సంస్కారమా? అని ప్రశ్నించారు.

గొర్రెల రీసైక్లింగ్!

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ పంపిణీ చేస్తూ రీసైక్లింగ్ దందాకు తెరతీశారు. ఈ దందా కోసం పక్క రాష్ట్రాల్లో 'బోగస్ గొర్రెల పెంపకందారు'ల్ని సృష్టిస్తున్నారు. సదరు 'బోగస్'ల ఖాతాల్లో పడిన సొమ్మును దళారులు, పశువైద్యులు కలిసి పంచుకుంటున్నారు. గొర్రెల రీ-సైక్లింగ్ మాత్రమే కాదు.. తల్లి పాలు తాగే పిల్లల్ని, చూడి అవకాశం లేని ముసలి గొర్రెల్ని కూడా యూనిట్లో కలిపేసి ఒక్కో యూనిట్ మీదా రూ.20 వేల వరకు దండుకుంటున్నారు. ఇవిగాక.. గొర్రెలను కొనిపెట్టినందుకు గ్రామ సొసైటీ నుంచి పశు వైద్యులకు ముట్టే సొమ్ము అదనం. నిజామాబాద్ జిల్లాలో థర్డ్ పార్టీ ద్వారా నిఘా పెట్టడంతో అవకతవకలు బట్టబయలై ఏకంగా పశు సంవర్ధక శాఖ జేడీనే విధుల నుంచి తప్పించాల్సి వచ్చింది. దళారులు, పశువైద్యుల సంగతి ఇలా ఉంటే.. యూనిట్లో వచ్చే 25-50 వేల మార్జిన్‌తో సంతృప్తిపడి లబ్ధిదారులు వచ్చిన గొర్రెలను అయినకాడికి తెగనమ్ముకుంటున్నారు. ఖమ్మం లాంటి జిల్లాల్లో యాదవుల్లో 80 శాతం మంది కులవృత్తిని వదిలేసి, మెరుగైన అవకాశాలుండే ఇతర వృత్తుల్లోకి ప్రవేశించడంతో ప్రభుత్వం సెంటిమెంటుగా ఇస్తున్న గొర్రెలు వారికి బరువుగా మారాయి. దాంతో వాటిని బంధువులకు ఇచ్చేయడమో, ఎంతోకొంత లాభానికి తెగనమ్మేయడమో చేస్తున్నారు. మొత్తంమీద రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మల కోసం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం పూర్తిగా పక్కదారి పట్టింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కన్నట్లుగా.. పంపిణీ చేసిన గొర్రెలు పిల్లల్ని పెట్టి లక్షలు కోట్లుగా ఎదిగే వాతావరణం కనబడట్లేదు.

ఖమ్మం జిల్లాలో మరీ ఘోరం

ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతి దరఖాస్తుదారుకూ 75 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్‌ను ఇస్తోంది. యూనిట్లో 20 ఆడగొర్రెలు, ఒక మగ గొర్రె ఉండాలి. ఆడ గొర్రె బరువు పాతిక కిలోలు, మగ గొర్రె బరువు 30 కిలోలు ఉండాలి. వయస్సు కనీసం 8 నెలలుండాలి. కానీ, ఈ నిబంధనలేవీ పాటించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో.. తల్లి కాళ్లలో పిల్లల్ని కూడా పెద్ద గొర్రెల కింద లెక్కేసి యూనిట్లో ఐదారు కలిపేసి సొమ్ము చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అయితే.. దీన్ని సొమ్ము చేసుకొనే పథకంగానే భావిస్తున్నారు. కాగా వరంగల్ జిల్లాలో తొలి విడత యూనిట్లు ఎక్కువగా పట్టణాలకు వలస పోయిన వారికి, కళాశాల విద్యార్థులకు మంజూరయ్యాయి. 25 వేలు కమిషన్ తీసుకొని యూనిట్‌ను వేరే వాళ్లకు ఇచ్చేస్తున్నారు.

తమ గొర్రెలనే పక్క రాష్ట్రానికి..

భూపాలపల్లి జిల్లాలో అసలు చలానా కట్టడానికే ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో తొలివిడతగా 9,687 యూనిట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకోగా.. పథకం ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకూ 508 యూనిట్లను మాత్రమే పంపిణీ చేశారు. సాధారణంగా గొర్రెల కొనుగోళ్లలో కాళ్లకింద పిల్ల (పాలు మరవని చిన్న పిల్ల) ఉన్న తల్లి గొర్రెను ఒకటిగానే తీసుకుంటారు. కానీ, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ధన్నసరిలో కాళ్ల కింద పిల్లనూ వేరుగా లెక్కగట్టి అంటగట్టే యత్నం చేయడంతో లబ్ధిదారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక.. సూర్యాపేట జిల్లాలో కొందరు లబ్ధిదారులు అధికారులతో ఒప్పందం చేసుకొని తమ గొర్రెలనే లారీలో పక్క రాష్ట్రానికి తీసుకెళ్లి, మళ్లీ కొనుగోలు చేసిన గొర్రెలుగా తీసుకొస్తున్నారు.

నల్లగొండ లెక్కే వేరు..

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం గడ్డికొండారం గ్రామంలో 9 మంది తమకు ఇచ్చిన గొర్రెలు బాగా లేవని ఆందోళనకు దిగారు. తమకూ అప్పుడే గొర్రెలనివ్వాలని రెండో విడతవారు ఆందోళనకు దిగారు. దీంతో తలా 10 గొర్రెలను పంపిణీ చేసి చేతులు దులుపుకొన్నారు. ఇక, ఈ జిల్లాలో పశువైద్యాధికారులు, దళారులు చేస్తున్న దందా.. గొర్రెల రీసైక్లింగ్. వారు జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలో తక్కువ ధరకు కొన్న గొర్రెలనే రైతులకు అంటగడుతున్నారు. వాటిని గుంటూరు ప్రకాశం రైతుల నుంచి ఎక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టిస్తున్నట్లు సమాచారం. కాగా ప్రభుత్వం ఇస్తున్న 21 గొర్రెలను మేపాలంటే ఒక వ్యక్తి రోజంతా కాపలా ఉండాల్సిందే. రోజుకు రూ.400 సంపాదించే వ్యక్తికి గొర్రెల పోషణ గిట్టుబాటు కావడం లేదు. ఇక ప్రతీ జిల్లాలోనూ దరఖాస్తుదారుల్లో సగం మందికి ఈ ఏడాది యూనిట్లు మంజూరయ్యాయి. వాటిల్లో 25 శాతం కూడా కొనిపెట్టలేక పోయారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర పొరుగు రాష్ట్రాల్లోని ఫలానా ప్రాంతం నుంచి మాత్రమే గొర్రెలను తేవాలని నిర్దేశించడం. అక్కడ అవసరమైనన్ని గొర్రెలు లేవు. ఉన్నా... తెలంగాణ పథకం కారణంగా అక్కడ గొర్రెల ధరలు భారీగా పెరిగిపోయాయి. దాంతో నల్గొండ, మహబూబ్‌నగర్, కామారెడ్డి, ఆదిలాబాద్ లాంటి సరిహద్దు జిల్లాల్లో గొర్రెల రీసైక్లింగ్ దందాకు తెర లేచింది. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి రీసైక్లింగ్ కోసం పెద్ద ఎత్తున గొర్రెలను ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తుంటే ఆంధ్రజ్యోతి బట్టబయలు చేసింది.



న్యూఢిల్లీ: సూపర్ బైక్‌లను తయారు చేస్తున్న ఇటలీ కంపెనీ డుకాటీ.. గురువారం భారత మార్కెట్లోకి స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్ మోడల్‌ను విడుదల చేసింది. దీని ధర 9.32 లక్షల రూపాయలు (ఎక్స్ షోరూమ్). యూరో 4 నిబంధనలకు అనుగుణంగా తయారు చేసిన ఈ బైక్‌లో ట్విన్ సిలిండర్ 803 సిసి ఇంజన్ ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్, కోచి డీలర్‌షిప్‌ల వద్ద ఈ బైక్ లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ బైక్ అంతర్జాతీయ సంస్కృతిని భారత్‌లోకి తెస్తుందని బావిస్తున్నట్లు డుకాటీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సెర్గి కనోవాస్ గరిగ చెప్పారు. ట్రెంబ్ బ్రేకింగ్ వ్యవస్థ కలిగిన ఈ బైక్‌లో బాష్ 9.1 ఎంపి ఏబిఎస్ ఉంది.

డుకాటీ నుంచి స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్

ధర రూ.9.32 లక్షలు

కొచ్చిన్ షిప్‌యార్డ్ సూపర్ సక్సెస్

మార్కెట్లో ఉన్న కొచ్చిన్ షిప్‌యార్డ్ పబ్లిక్ ఇష్యూకి ఇన్వెస్టర్ల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. గురువారం చివరి రోజు మార్కెట్ ముగిసే సమయానికి ఇష్యూ 76 రెట్లు ఓవర్ సబ్‌స్క్రయిబ్ అయింది. ఇష్యూ పరిమాణం 3.39 కోట్ల షేర్లు కాగా 258.64 కోట్ల షేర్లకు బిడ్‌లు దాఖలయ్యాయి. ఈ ఇష్యూ ద్వారా ప్రభుత్వ రంగంలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ 1468 కోట్ల రూపాయలు సమీకరించనని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని 424-432 రూపాయలుగా నిర్ణయించారు. క్యూఐబిల విభాగం 63.52 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్ల విభాగం 288.87 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగం 8.28 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రయిబ్ అయ్యాయి.



సేవల రంగానికి జిఎస్‌టి షాక్

నాలుగు సంవత్సరాలు వెనక్కి.. జూలై పిఎంఐ 45.9 పాయింట్లు

న్యూఢిల్లీ: జిఎస్‌టి ప్రారంభంపై నెలకొన్న గందరగోళం కారణంగా కొత్త ఆర్డర్లలో లేకపోవడంతో జూలై నెలలో సేవల రంగం తిరోగమించింది. నిక్కీ ఇండియా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) సర్వేలో ఈ విషయం తేలింది. తయారీ రంగంలో కూడా ఇదే ధోరణి కనిపించింది. సేవల రంగం ఉత్పత్తికి దర్పణం పట్టే పిఎంఐ జూలై నెలలో 45.9 పాయింట్లకు దిగజారింది. 2013 సెప్టెంబర్ తర్వాత పిఎంఐ ఈ స్థాయికి క్షీణించడం ఇదే ప్రథమం. జూన్‌లో ఇది 53.1 పాయింట్లుంది. నిక్కీ ఇండియా సేవలు, తయారీ రంగం సమీకృత ఇండెక్స్ కూడా జూలైలో 46 పాయింట్లకు దిగజారింది. 2009 మార్చి తర్వాత ఈ ఇండెక్స్ ఈ స్థాయికి దిగజారడం ఇదే ప్రథమం. పిఎంఐ 50 పాయింట్ల కన్నా పైన ఉంటే ఆ రంగం పురోగమనపథంలో ఉన్నదని, అంతకన్నా దిగజారితే తిరోగమనం అవరించిందని సూచిస్తుంది. ఆరు నెల కాలంలో సేవల రంగం పిఎంఐ తిరోగమనం బాటపట్టడం కూడా ఇదే ప్రథమమని ఐహెచ్ఎస్ మార్కిట్ ప్రిన్సిపల్ ఎకనామిస్ట్ పోల్యానా డి లిమా అన్నారు. జిఎస్‌టి ప్రవేశపెడుతున్న సందర్భంగా నెలకొన్న సందిగ్ధ వాతావరణంలో కొత్త ఆర్డర్లలో రాలేదని, ఇదే తిరోగమనానికి కారణమని సర్వేలో పాల్గొన్నవారు తెలిపినట్లు ఆమె చెప్పారు. డీమానిటైజేషన్ తర్వాత జూలైలోనే తొలిసారిగా ప్రైవేటు రంగంలో కార్యకలాపాలు తిరోగమించాయని ఆమె అన్నారు. అయితే రానున్న 12 నెలల కాలంలో వ్యాపారాల వృద్ధిపై సర్వీస్ ప్రొవైడర్లు ఆశావహంగానే ఉన్నారని ఆమె చెప్పారు. పురోగమిస్తున్న కొద్ది జిఎస్‌టి ప్రయోజనకరంగానే ఉంటుందని, పరిస్థితి మెరుగుపడుతుందని వారు భావిస్తున్నారని చెప్పారు. జూలైలో ఏర్పడిన ఈ తిరోగమనం పరివర్తిత స్వభావంతో కూడినదేనని, త్వరలోనే కార్యకలాపాలు పుంజుకుంటాయని నేమురా చెబుతోంది.



గ్రామీణ డిమాండు పెరుగుతుంది : బోఫాఎంఎల్

ఖరీఫ్‌లో వ్యవసాయాదాయాలు పెరగడంతో రానున్న నెలల్లో గ్రామీణ డిమాండు పెరుగుతుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ (బోఫా ఎంఎల్) అంచనా వేసింది. 2012 ప్రారంభం నుంచి గ్రామీణ డిమాండు విషయంలో ఆటుపోట్లు వస్తూనే ఉన్నాయని తమ 2016 జూలై నుంచి బుల్లిష్ ధోరణి ప్రదర్శిస్తున్నట్లు పేర్కొంది. 2016 ఖరీఫ్ పంట ఆదాయాలు 23.3 శాతం పెరిగినా డీమానిటైజేషన్ కారణంగా డిమాండు దెబ్బతిన్నట్లు తెలిపింది. ఈ ఏడాది ఖరీఫ్ ఆదాయాలు గత జూలై కన్నా 5.3 శాతం మేరకు పెరుగుతాయని అంచనా ప్రకటించింది.

బ్యాంకింగ్, ఆటో, రియల్టీ కుదేలు

- **సెన్సెక్స్ 239 పాయింట్లు డౌన్**

ముంబై: రెపో రేటును 0.25 శాతం తగ్గించిన పటిక్కే ద్రవ్యపరపతి విధాన సమీక్షలో భవిష్యత్ కోతపై ఆర్‌బిఐ ప్రకటించిన అప్రమత్త ధోరణి కారణంగా వడ్డీ రేట్ల ప్రభావం ఉండే బ్యాంకింగ్, రియల్టీ, ఆటో రంగాల షేర్లు వరుసగా రెండో రోజు కూడా భారీ నష్టాలు చవి చూడడం స్టాక్ ఇండెక్స్‌లను తిరోగమన పథంలోకి నెట్టింది. ఈ మూడు విభాగాలకు చెందిన షేర్లు 9 శాతం మేరకు నష్టపోయాయి. ఆర్‌బిఐ రెపో రేటు తగ్గించిందనే ఉత్సాహం కన్నా అప్రమత్త ధోరణి ప్రభావమే మార్కెట్ సెంటిమెంట్‌పై అధికంగా పడిం ది. రూపాయి మరింత బలపడి రెండేళ్ల గరిష్ఠ స్థాయిలో క్లోజయినా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచలేకపోయింది. వడ్డీ రేట్లపై కేంద్రబ్యాంకు ప్రకటించిన వైఖరి రేట్ల ప్రభావం ఉండే విభాగాలపై ఒత్తిడిని పెంచిందని, భవిష్యత్‌పై ఆర్‌బిఐ తన తటస్థ వైఖరిని సడలింపు వైఖరిగా మార్చి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధనా విభాగం హెడ్ వినోద్ నాయర్ అన్నారు. మరోపక్క జూలై నెలలో సేవల రంగం పిఎంఐ నాలుగు సంవత్సరాల కనిష్ఠ స్థాయికి దిగజారిందన్న వార్తలు కూడా మార్కెట్‌పై ప్రభావం చూపాయి. రెండో రోజు కూడా మార్కెట్ నష్టాల బాటలోనే నడవడంతో సెన్సెక్స్ 238.86 పాయింట్ల నష్టంతో 32237.88 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 67.85 పాయింట్లు నష్టపోయి 10013.65 పాయింట్ల వద్ద క్లోజయింది. ఒకదశలో కీలక స్థాయి 10000 కన్నా దిగువకు వచ్చి 9998.25 పాయింట్లను తాకింది.

- రియల్టీ షేర్లు అత్యధికంగా దెబ్బతిన్నాయి. యూనిటెక్ (8.88 శాతం), హెచ్‌డిఐఎల్ (2.80 శాతం), ఫీనిక్స్ మిల్స్ (1.78 శాతం) డిఎల్ఎఫ్ (1.48 శాతం) నష్టపోయాయి. రియల్టీ ఇండెక్స్ 0.73 శాతం నష్టపోయింది.
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ (5.98 శాతం), బ్యాంక్ ఆఫ్ బరోడా (3.16 శాతం), యస్ బ్యాంక్ (2.42 శాతం), ఎస్‌బిఐ (2.24 శాతం), యాక్సిస్ బ్యాంక్ (2.01 శాతం) నష్టపోయాయి. బిఎస్ఇ బ్యాంకింగ్ ఇండెక్స్ 1.66 శాతం పతనమయింది.
- నష్టపోయిన ఆటో షేర్లలో టాటా మోటార్స్ (1.74 శాతం), మారుతి సుజుకీ (0.98 శాతం) ఉన్నాయి. బిఎస్ఇ ఆటో ఇండెక్స్ 0.66 శాతం నష్టపోయింది. నష్టపోయిన ఇతర షేర్లలో లుపిన్ (3.80 శాతం), కోల్ ఇండియా (3.36 శాతం) నష్టపోయాయి.



హిందుస్థాన్ కాపర్‌లో వాటాల విక్రయం.. ఖజానాకు రూ.400 కోట్లు

హిందుస్థాన్ కాపర్‌లో ప్రభుత్వం 6.83 శాతం వాటాలను విక్రయించింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు 400 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రెండు రోజుల ఆఫర్ ఫర్ సేల్ గురువారంతో ముగిసింది. షేరు ధరను 64.75 రూపాయలుగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ విభాగం పూర్తిగా సబ్‌స్క్రయిబ్ అయింది. ఈ ఆఫర్‌తో హిందుస్థాన్ కాపర్‌లో ప్రభుత్వ వాటా 76.05 శాతానికి తగ్గుతుంది.

10000 దిగువన మరింత బలహీనం

టెక్ వ్యూ

నిఫ్టీ ఫ్యూచర్ బలహీనతలో ప్రారంభమై 10100 కన్నా దిగువన రోజంతా బలహీన ధోరణి కొనసాగించింది. చివరికి 10000 పాయింట్ల కన్నా పైనే ఉంటున్నప్పటికీ డే కనిష్ఠ స్థాయిలో క్లోజయింది. ప్రస్తుతం కరెక్షన్ ట్రెండ్‌లో ఉన్న మార్కెట్ స్వల్పకాలిక ఓవర్‌బాట్ స్థితిని సర్దుబాటు చేసుకుంటోంది. ప్రధాన ట్రెండ్ మాత్రం ఎగువనే ఉంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఈ స్థాయిలో బలమైన కన్సాలిడేషన్ సాధించి బలంగా ముగియడం అవసరం.

శుక్రవారం స్థాయిలివే...

నిరోధం: 10100 మద్దతు: 9980

- ప్రధాన నిరోధం 10100. మరింత అప్‌ట్రెండ్ కోసం ఈ స్థాయి కన్నా పైన బలంగా క్లోజ్ కావాలి.
- మైనర్ మద్దతు స్థాయి 9980 కన్నా దిగజారితే కరెక్షన్ ట్రెండ్ కొనసాగవచ్చు. ప్రధాన మద్దతు స్థాయి 8900. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్‌లో పడుతుంది.
- బ్యాంక్ నిఫ్టీ కీలక స్థాయి 25000 కన్నా స్వల్పంగా దిగువన ముగిసింది. బలహీనత ఉండవచ్చునేందుకు ఇది సంకేతం.

■ వి.సుందర్ రాజా

మిడ్‌సెషన్ నిస్తేజం

తిథి: శ్రావణ శుక్ల ద్వాదశి, దశమి **నక్షత్రం:** మూల రోహిణి, హస్త, శ్రవణం నక్షత్ర జాతకులు, మకర, వృషభ రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 10077.10 (+62.60)

ట్రెండ్ మార్పు వేళలు: 2.19, 2.52

ధోరణి: గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 10.30 గంటల వరకు అదే ధోరణిలో ట్రేడయి ఆ తర్వాత 12.30 వరకు నిలకడగా ఉండి 12.40 నుంచి 2.45 మధ్యన నిస్తేజంగా ఉండవచ్చు. తిరిగి 2.50 మెరుగ్గా మారే ఆస్కారం ఉంది.

ఆస్ట్రో వ్యూ

ట్రేడింగ్ వ్యూహం.... నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 10.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్ ప్రారంభ స్థాయి కీలకం. అంత కన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10050, 10085

మద్దతు స్థాయిలు : 9975, 9940

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి

www.thefinanciala stroloġer.blogspot.in

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ బోనస్ ఇష్యూ

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడుల పునర్వ్యవస్థీకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా వాటాదారులకు బోనస్ షేర్లు జారీ చేసే విషయం వచ్చే వారంలో జరుగును బోర్డు సమావేశంలో పరిశీలించనున్నట్టు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) ప్రకటించింది. ఈ నెల పదో తేదీన డైరెక్టర్ల బోర్డు సమావేశం జరుగనున్నదని, ఆ సమావేశంలో ఇతర అంశాలతో పాటు బోనస్ ఇష్యూ విషయం కూడా పరిశీలిస్తారని బిఎస్ఇకి పంపిన సమాచారంలో తెలిపింది.

నారాయణ హృదయాలయలో వాటాల విక్రయం

ఆరోగ్య సంరక్షణ విభాగంలోని నారాయణ హృదయాలయలో 1.7 శాతం వాటాలను జెపి మోర్గాన్ మారిషస్ హోల్డింగ్స్ కాప్టోల్ మారిషస్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు విక్రయించాయి. ఈ నెల ఆరో తేదీన జరిగిన ఈ ఓపెన్ మార్కెట్ లావాదేవీలో ఒక్కో షేరును 299.93 రూపాయలకు విక్రయించారు. డీల్ విలువ 104.29 కోట్ల రూపాయలు.

కల్పతరుకు రూ.1,081 కోట్ల ఆర్డర్

విద్యుత్ రంగంలోని కల్పతరు పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (కెపిటిఎల్) రైల్వే విద్యుదీకరణతో సహా 1,081 కోట్ల రూపాయల విలువ గల ఆర్డర్లు పొందినట్లు ప్రకటించింది. రైల్వే నుంచి 318 కోట్ల రూపాయల విలువ గల విద్యుదీకరణ, సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ ఆర్డర్ అందిందని, తమ రైల్వే కాంట్రాక్టుల విభాగం ఎప్పటికప్పుడు కొత్తఆర్డర్లు పొందుతూ వ్యాపారాల అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నదని కెపిటిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ మొహనోత్ చెప్పారు. ఈ ఏడాది తమకు 3200 కోట్ల రూపాయల పైబడి ఆర్డర్లు వచ్చినట్లు ఆయన చెప్పారు.

బులియన్




బంగారం (10గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,390	29,400	29,420	28,550	--
క్రితం ముగింపు	29,590	29,700	29,560	28,580	--
22 క్యారెట్లు	28,800	27,300	27,320	28,400	27,110
క్రితం ముగింపు	29,000	27600	27,410	28,430	27,270
వెండి (కిలో)	38,900	39,000	38,900	37,525	--
క్రితం ముగింపు	39,200	39,600	39,400	37,910	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెంకాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	67.00	గోదావరి	67.00
కరీంనగర్	68.00	విజయవాడ	69.00
వరంగల్	67.00	గుంటూరు	70.00
మహబూబ్‌నగర్	67.00	ఒంగోలు	71.00
కర్నూలు	67.00	చిత్తూరు	79.00
విశాఖపట్నం	57.00	నెల్లూరు	79.00


రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.70 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	310.00	వరంగల్	312.00
విజయవాడ	308.00	చెన్నై	372.00
గోదావరి	308.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	318.00	ముంబై	360.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.93	67.17
పౌండ్	76.56	88.81
యూరో	68.63	79.58
ఆస్ట్రేలియా డాలర్	45.95	53.18
బహ్రెయిన్ దీనార్	156.95	179.77
కువైట్ దీనార్	174.41	217.19
ఒమని రియాల్	153.58	175.75
సౌదీ రియాల్	15.40	18.26
సింగపూర్ డాలర్	42.88	50.80
యుఏఇ దిరమ్	15.76	18.43



AARTIDRUGS 567.4(567.8)11592
AARTIIND 914.55(930.65)46031
ABAN 179.75(182.25)399734
ABB 1409.85(1414.65)57741
ABFRL 174(177.55)223222
ABGSHIP 12.65(12.85)11016
ACC 1810.6(1772.1)891266
ADANIENT 137.75(141.95)2488880
ADANIPORTS 407.35(411.25)2541125
ADANIPOWER 32.5(33.2)8434608
ADANITRANS 124.4(126.95)223416
AEGISCHEM 187.3(189.4)88178
AHLUCONT 278.35(279.75)42248
AIAENG 1411.9(1422.75)14436
AJANTPHARM 1338.05(1374.6)209014
AKZOINDIA 1754.75(1764.95)7663
ALBK 71.35(73.85)2911007
ALLCARGO 169.8(172.05)66929
ALOKTEXT 3.25(3.4)6207794
AMARAJABAT 817.65(842.7)256160
AMBUJACEM 272.1(266.6)3813836
AMTEKAUTO 27.1(27.6)1072776
ANANTRAJ 59.5(62.4)1549064
ANDHRABANK 54.95(56.25)261342
APARINDS 763.1(779.6)11886
APLLTD 530.5(539.5)84297
APOLLOHOSP 1267.55(1277.55)230588
APOLLOTYRE 270.85(277.75)5013187
ARVIND 363.5(367.4)854234
ASHIANA 187.25(186.65)37831
ASHOKA 179.65(185.4)45903
ASHOKLEY 108.9(109.35)7702651
ASIANPAINT 1146.1(1144.5)997619
ASTRAL 621.8(616.7)242487
ASTRAZEN 909.65(917.6)20007
ATUL 2119.6(2165.95)20217
AUROPHARMA 741.3(731.05)3436769
AVANTIFEED 1782.35(1724.85)276588
AXISBANK 506(516.9)4140945
BAJAJ-AUTO 2834.25(2802.9)325945
BAJAJCORP 419.2(417.5)34178
BAJAJELEC 328.25(329)444329
BAJAJFINSV 5115.05(5002.35)311578
BAJAJHIND 15.5(15.9)9260948
BAJAJHLDNG 2403.1(2413.35)68358
BALKRISIND 1594.1(1619.5)85028
BALLARPUR 16(16.2)1064306
BALMLAWRIE 248.9(253.95)171449
BALRAMCHIN 175.4(172.25)5063985
BANKBARODA 158.2(163.4)9337691
BANKINDIA 154.75(161.55)5438753
BASF 1451.05(1415.05)46796
BATAINDIA 621.5(585)8481663
BBTC 874.05(875.95)50298
BEML 1687.8(1706.5)330660
BERGEPAINT 247(250.75)381076
BFUTILITIE 363.15(373)260137
BGRENERGY 143.65(146.1)70482
BHARATFIN 822(842.1)1644149
BHARATFORG 1162.45(1156.35)636930
BHARTIARTL 424.2(415.85)2535067
BHEL 138.65(141.2)4474664
BHUSANSTL 67.35(70.2)476515
BIOCON 374.85(384.35)1579103
BIRLACORPN 949.85(950.1)30800
BLISSGVS 173.4(173.85)449603
BLUEDART 4174.2(4213.25)9727
BLUESTARCO 677.5(679.85)28044
BOMDYEING 79.4(82.15)780684
BOSCHLTD 24849.55(25029.75)19217
BPCL 490(486.3)6212375
BRFL 147.75(152.1)100200
BRIGADE 266.25(274.35)49887
BRITANNIA 3873.95(3864.1)74679
CADILAHC 546.25(540.8)751793
CANBK 347.6(360.25)2308310
CANFINHOME 2991.9(3073.1)96050
CAPF 764.1(780.65)47547
CARERATING 1629.55(1636.05)14326
CASTEXTECH 6.8(6.55)846945
CASTROLIND 391.75(396.4)781950
CCL 286.25(288.2)31139
CEATLTD 1903.65(1927.05)1184529
CENTRALBK 86.65(88.95)558115
CENTURYPLY 274.6(283.85)258705
CENTURYTEX 1178.3(1172.5)259867
CERA 2875.7(2906.25)4308
CESC 962.2(950.65)853776
CHAMBLFERT 138.4(141.4)1058256
CHENNPETRO 410.2(406.8)1577486
CHOLAFIN 1161.55(1174.3)105929
CIPLA 557.15(568.55)1065451
CLNINDIA 635.15(674.85)41562
COALINDIA 241.75(250.85)9661464
COLPAL 1083.3(1039.25)1577611
CONCOR 1179.75(1172.6)647280
COROMANDEL 457.4(451.15)395263
CORPBANK 48.9(49.95)281740
COX&KINGS 279.3(278.25)414078
CRISIL 1843.35(1844.15)1396
CUB 170.95(171.25)165543
CUMMINSIND 949.3(992.75)1144787
CYIENT 528.35(525.55)18382
DABUR 305.1(300.7)1518865
DALMIABHA 2615.55(2624.7)76793
DBCORP 377.7(379)12456
DBREALTY 40.25(42.55)1324562
DCBBANK 195.2(199.4)1172876
DCMSHRIRAM 388.5(388)203200
DEEPAKFERT 357.4(364.6)3974454
DELTACORP 167.3(169.15)2049509
DEN 83.05(85.45)90354
DENABANK 33.3(34.05)977298
DHANBANK 7759.55(760.45)14975
DHFL 450.85(460.8)1612049
DISHTV 79.15(81.6)4375287
DIVISLAB 670.05(669.05)604522
DLF 190.25(193.1)6009655
DREDGECORP 605.55(618.95)72862
DREDDY 2323.95(2378.55)777585
DYNAMATECH 2369.35(2369.8)1730
ECLERX 1271.1(1282.25)4189
EDELWEISS 226.2(215)10264812
EICHERMOT 30726.05(31153.8)34412
EIDPARRY 330(334.75)270100
EIHOTEL 132.9(134.4)73634
ELECTCAST 29.35(32.3)627197
ELGIEQUIP 222.75(226.7)15767
EMAMILTD 1140.9(1105.05)883600
ENGINERSIN 159.7(162.95)1830509
EROSMEDIA 206.9(214.6)897201
ESCORTS 677.4(694.75)961756
ESSELPACK 246.85(241.95)75678
EVEREADY 305.65(295.65)220721
EXIDEIND 222.15(221.95)2188652
FCONSUMER 89.8(41.5)7510471
FDC 178.8(179.95)7832
FEDERALBNK 113.4(114.8)9066621
FINCABLES 475.65(480)29127
FINPIPE 591.5(603.75)67712
FLFL 314.85(319.45)38846
FORTIS 163.3(153.3)22100914
FSL 33.9(35.2)2350691
GAIL 370.55(369.9)1334233
GATI 116.05(118.1)362108
GDL 270.05(272.55)402586
GEPIL 706.25(712.65)13564
GESHIP 387.95(388.95)49102
GET&D 381.75(393.9)136154
GILLETTE 5261.55(5216)1566
GLAXO 2361.5(2367.65)5792
GLENMARK 702.3(703.3)925857
GLOBOFFS 37.4(36.3)23059
GMDCLTD 139.3(140.9)356001
GMRINFRA 17.9(18.5)28780056
GODFRYPHLP 1056.3(1091.45)102365
GODREJCP 970.15(920.25)6342025
GODREJIND 654.45(647.65)633249
GODREJPROP 499.9(505.1)253320
GPPL 140.95(144.15)281967
GRANULES 132.25(136.3)930517
GREAVESCOT 159.3(160.15)314611
GREENPLY 265.2(266.7)682665
GRINDWELL 417.1(417.55)9563
GRUH 502.15(503.2)119679
GSFC 136.85(137)4288299
GSKCONS 5417.5(5440.6)5565
GSPL 187.7(185)246523
GUJFLUORO 779.2(792.65)26818
GUJGASLTD 748(756.95)24348
GULFOILLUB 805.35(808.75)62090
GVKPIL 12.1(12.6)20247833
HATHWAY 31.95(32.65)197797
HAVELLS 486.15(472.8)2145689
HCC 40.85(40.85)14049324
HCL-INSYS 46.9(47.7)695714
HCLTECH 875.75(882)1272005
HDFC 1736.75(1766.4)3975454
HDFCBANK 1779.95(1791.65)1064196
HDIL 83.5(85.85)8430465
HEIDELBERG 127(128.3)89270
HEROMOTOCO 3838.35(3802.6)424548
HEXAWARE 246.5(249.75)948075
HFCL 16.75(17.35)3424396
HIMATSEIDE 333.65(342.2)221790
HINDALCO 220.95(228.2)10254636
HINDCOPPER 62.35(65.05)5954936
HINDPETRO 396.8(385)9960727
HINDUNILVR 1169.9(1168.75)597333
HINDZINC 282.7(283.8)825082
HMT 36.5(36.7)1140
HMVL 274.4(274.05)12579
HONAUT 12374.05(12286.7)170
HOTELEELA 23.3(24)1099818
HSIL 357.4(361.8)102605
HTMEDIA 86.8(88.45)153156
IBREALEST 241.4(236.45)13863018
IBULHSGFIN 1199.75(1195.75)1153794
ICICIBANK 295.7(301.85)14389817
ICRA 3817.3(3891.85)14745
IDBI 56.65(59.25)3053102
IDEA 93.25(92.35)10304736
IDFC 56.95(58.2)3419930
IFBIND 692.15(700.45)3972
IFCI 25.9(26.5)3992609
IGARASHI 970.2(973.8)10311
IGL 1184.45(1176.9)314099
IIFL 589.15(596)131543
IL&FSTRANS 89.65(90.35)284232
INDHOTEL 126.9(129.3)146702
INDIACEM 192.45(200.75)6845546
INDIANB 298.6(311.55)1145961
INDOCO 200.05(202.05)434859
INDUSINDBK 1645.2(1658.75)462668
INEOSSTYRO 1026.2(1049.25)13193
INFRATEL 403.95(397.85)3426255
INFY 984(993.35)2320174
INGERRAND 833.7(857.5)36982
INOXLEISUR 251.65(254.95)39230
INOXWIND 135.5(134.85)254823
INTELLECT 110.55(112.8)182992
IOB 24.6(25)768728
IOC 387.05(370.1)17149615
IPAPPM 310.65(315.45)17333
IPCALAB 467.95(478.6)29527
IRB 220(225.85)1427243
ITC 281.4(285.45)10199231
J&KBANK 80.85(82.35)142397
JAGRAN 178.3(177.2)57298
JAICORPLTD 81.1(83.6)565417
JBCHEPHARM 313.6(313.55)123727
JBFIND 192.3(204.9)352000
JCHAC 2019.75(2044.05)4057
JETAIRWAYS 588.15(591.35)1121303
JINDALPOLY 401.2(400.7)80737
JINDALSTEL 142.1(156.4)28593665
JISLJALEQS 101.6(104.5)2602834
JKCEMENT 1007.2(1008.2)10401
JKIL 289.95(291.8)62851
JKLAKSHMI 454.15(455.15)28103
JKTYRE 163.4(169.1)2625694
JMFINANCIL 123.4(120.3)1296270
JPASSOCIAT 25(25.95)204551255
JPINFRATEC 19.9(20.5)8606310
JPPOWER 6.6(7.05)25219065
JSWENERGY 67.05(69.65)4898056
JSWHL 1903.8(1942.05)1769
JUBILANT 715.3(712.8)215426
JUBLFOOD 1254.8(1280.75)541181
JUSTDIAL 356.9(365.35)1300785
JYOTHYLAB 391.55(375)559173
KALPATPOWR 351.9(354.2)134146
KANSAINER 451.15(457.5)104311
KEC 303.95(298.3)1204652
KESORAMIND 137.95(140.2)164223
KIRLOSENG 400(400)12804
KITEX 257.55(262.5)62799
KOLTEPATIL 159.8(163.85)74043
KOTAKBANK 996.4(1010.9)1152115
KPIT 126.1(128.15)635727
KRBL 448.45(454.6)146989
KSCL 694(690.2)782867
KSK 7.9(8.25)1651473
KTKBANK 149.2(152.9)2384514
KWALITY 133.35(137.75)806394
L&TFH 170.9(175.35)3990422
LAKSHVILAS 176.95(178.45)1064471
LAOPALA 508.4(510.65)5003
LAXMIMACH 5793.85(5874.25)6360
LICHSGFIN 681(693.15)2258508
LITL 1.3(1.35)2715766
LT 1174.75(1176.8)1426006
LUPIN 993.4(1034.95)7852897
M&M 1416.5(1414.6)510329
M&MFIN 395.1(399.9)2243319
MAGMA 172.25(170.2)760138
MAHINDCIE 241.95(246.1)380990
MAHLIFE 422.2(423.85)21241
MANAPPURAM 102.7(106.15)3082480
MANPASAND 788.3(793)19118
MARICO 327.8(326.1)3186048
MARKSANS 41.45(42.3)1290758
MARUTI 7737.4(7795.5)287116
MAYURUNIQ 359.55(359.85)28034
MCDOWELL-N 2611.7(2598.3)435511
MCLEODRUSS 177(176.95)70631
MERCK 1255.85(1244.9)19704
MHRIL 379.25(388.65)110438
MINDACORP 103.7(104.3)82191
MINDTREE 465.4(473.3)215576
MMTC 57.8(59.55)465539
MOIL 333.2(340.15)57673
MONSANTO 2687.05(2711.35)4108
MOTHERSUMI 331.05(333.15)2180725
MOTILALOFS 1085.65(1086.5)135046
MPHASIS 601.35(598.8)85924
MRF 69150.4(70810.4)14610
MRPL 128(128.05)2679182
MTNL 19.85(20.65)1059475
MUTHOOTFIN 453.9(464.45)600109
NATCOPHARM 968.65(963)76291
NATIONALUM 66.5(69.6)2772907
NAUKRI 998.6(999.25)101625
NAVKARCORP 197.2(201.15)21239
NCC 88.6(90.35)1714447
NETWORK18 53.9(54.35)382872
NHPC 29.85(30.1)3577315
NIITTECH 502.05(510.6)349679
NITINFIRE 6(6.2)632169
NLCINDIA 99.05(100.8)538517
NMDC 121.3(124.05)2167755
NTPC 172.55(171.85)6035392
OBEROIRLTY 386.6(379.95)102810
OFSS 3615.75(3639)20033
OIL 285.25(282.05)354716
OMAXE 203.25(202.55)632548
ONGC 165.7(165.4)6902925
ORIENTBANK 138.1(143.95)3239120
ORIENTCEM 154.2(152.65)175000
ORISSAMINE 1871.9(1902.75)10984
PAGEIND 16380.7(16936.8)18144
PARSVNATH 21.75(22.5)404556
PCJEWELLER 253.95(255.4)667048
PEL 2902.1(2912.05)211729
PERSISTENT 634.9(646.35)92849
PETRONET 208.4(212.95)6161170
PFC 126.3(122.2)10375986
PFIZER 1780.85(1800.65)21394
PFS 40.4(40.75)581124
PGHH 8015.15(8015.1)838
PHOENIXLTD 484.05(497.5)244624
PIDILITIND 806.85(800)314026
PIIND 729.15(757.4)247320
PNB 149.3(158.95)19702626
POLARIS 230.05(231.25)55102
POWERGRID 222.95(221.8)2973119
PRAJIND 74.35(75.65)218175
PRESTIGE 273.1(270.9)148083
PRISMCEM 117.45(119.25)72907
PTC 116.95(118.75)1826341
PUNJLLOYD 20.75(20.6)2132630
PURVA 74.65(75.1)175699
PVR 1374.05(1377.65)202693
RADICO 145.3(149.3)670380
RAIN 129.7(128.25)1822841
RAJESHEXPO 729.55(729.25)317089
RALLIS 244.3(244.75)186349
RAMCOCEM 688.25(699.1)343710
RAMCOSYS 401.85(434.75)150971
RATNAMANI 836(836.7)60200
RAYMOND 763.6(776.7)524470
RCF 97.5(96.85)8751315
RCOM 23.1(25)33210562
RDEL 58.25(59.75)1793658
RECLTD 173.5(172.2)6713413
REDINGTON 145.55(146.8)288798
RELAXO 459.2(463.6)45448
RELCAPITAL 722.7(730.45)2232880
RELIANCE 1650.1(1629.4)5047756
RELINFRA 526.25(532.35)2532498
RENUKA 18.6(18.75)6997960
REPCOHOME 734.4(760.25)86440
RIIL 450.8(459.75)274159
RKFORGE 559.35(573.5)45331
ROLTA 57.1(58.35)361662
RPOWER 42.55(44)3729984
RTNPOWER 6.25(6.5)3938545
RUCHISOYA 23.25(23.05)373056
SADBHAV 288.75(291.15)124009
SADBHIN 103.05(104.2)6364
SAIL 60.75(63.2)5498245
SANOFI 4219.5(4337.85)5740
SBIN 300.55(307.7)14459919
SCHAEFFLER 4297.8(4453.15)12923
SCHNEIDER 128.9(130.3)70213
SCI 86.05(84.65)1659379
SHARDACROP 459.5(460.6)54350
SHILPAMED 650.2(652.95)40304
SHK 265.95(266.15)8476
SHOPERSTOP 359.45(359.85)89363
SHREECEM 18134.65(18426.15)17560
SHRIRAMCIT 2241.85(2325.85)68476
SIEMENS 1379.2(1368.45)180118
SIMPLEXINF 462.7(465)18704
SINTEX 34.05(35.35)13282777
SITINET 25.5(25.8)708250
SJVN 32.95(32)202818
SKFINDIA 1579.45(1590.35)4925
SMLISUZU 1024.8(1054.25)29537
SNOWMAN 53.55(54.95)322478
SOBHA 385.2(388.95)94128
SOMANYCERA 773.65(771.25)6148
SONATSOFTW 161.9(168.4)449523
SOUTHBANK 28.95(29.85)13353186
SPARC 369.6(372.75)313605
SREINFRA 119.25(121.05)1264674
SRF 1507.8(1536.4)166415
SRTRANSFIN 995.9(1018.3)792067
STAR 1016.05(1048.55)200321
STCINDIA 166.55(170.25)106266
SUNDARMFIN 1658.9(1676.75)16731
SUNDRMFAST 398.5(403.75)141454
SUNPHARMA 515.85(523.55)4531774
SUNTV 796.5(798.5)882736
SUPREMEIND 1100.9(1110.15)27625
SUVEN 170.45(170.2)98540
SUZLON 17.75(18.45)73282571
SWANENERGY 130.35(132.7)178825
SYMPHONY 1372.25(1395.55)7823
SYNDIBANK 69.6(72.9)3764054
SYNGENE 469.35(483.4)146816
TAKE 149.6(150.15)261437
TATACHEM 600.15(612.25)637146
TATACOFFEE 127.7(128.4)160351
TATACOMM 637.65(659.55)502741
TATAELXSI 1691.5(1715.2)164772
TATAGLOBAL 166.65(165.1)2895078
TATAMOTORS 431.45(440.35)6197142
TATAMTRDVR 253.6(260.45)1483140
TATAPOWER 82.65(82.6)2966583
TATASPONGE 813.55(826.5)126567
TATASTEEL 559.3(569.25)3286455
TBZ 106.45(110.9)1361681
TCS 2489.45(2473.8)941274
TECHM 407.15(402.05)4650231
TECHNO 373.7(373.45)37647
TEXRAIL 92.25(93.15)190463
THERMAX 908.75(876.8)25015
THOMASCOOK 220.55(222.95)100894
TIDEWATER 5825.9(5857.9)576
TIMKEN 712.65(718.5)11308
TITAN 558.05(552.8)4333554
TNPL 369.3(360.05)285663
TORNTPHARM 1254.05(1274.8)89554
TORNTPOWER 183.7(183.15)2521679
TREEHOUSE 15.95(16.2)37585
TRIDENT 84.15(86.1)559766
TRITURBINE 139.4(141.1)24053
TTKPRESTIG 6138.3(6266.65)4136
TTML 7.1(7.5)2523977
TUBEINVEST 758.45(774.2)107365
TV18BRDCST 38.65(38.85)3809932
TVSMOTOR 586.7(590.55)426796
TVSSRICHAK 3644.9(3767.45)10407
TVTODAY 240.85(241.7)80716
UBL 801.8(809.5)90500
UCOBANK 32.75(33.15)782757
UFLEX 428.15(439.9)223928
ULTRACEMCO 4084.4(4087.45)195349
UNICHEMLAB 268.55(269.1)26962
UNIONBANK 143.6(150.05)7698675
UNITECH 7.5(8.2)75201873
UPL 880.75(889)947932
VAIBHAVGBL 519.7(515)4822
VAKRANGEE 451(451.8)1038792
VEDL 279.95(280.95)5892361
VIDEOIND 23.65(22.55)1251285
VIJAYABANK 68.45(70.1)1115172
VINATIORGA 1027.05(1026.4)12921
VIPIND 185.95(179.35)1436186
VOLTAS 538.3(542.35)2375385
VRLLOG 327.4(323.9)39096
VSTIND 2939.1(2984.2)2213
VTL 1209.8(1221.75)109625
WABAG 622.65(613.25)170886
WABCOINDIA 5537.05(5545.85)1947
WELCORP 126.6(130.25)618175
WELSPUNIND 83.9(82.7)462980
WHIRLPOOL 1166.05(1159.6)13505
WIPRO 289.1(293.8)3645825
WOCKPHARMA 594.15(585.9)1526666
WONDERLA 347.9(353.6)13072
YESBANK 1785.45(1829)2997605
ZEEL 539.95(540.3)1906088
ZEELEARN 43.7(43.6)316635
ZENSARTECH 787.9(790.7)1999
ZYDUSWELL 886.1(889.25)2356

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

NSE

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

BSE

ADITYA SPIN. 8.96(8.95)560
AGRO TECH FO 512.6(513.7)1829
AISHWARYA TE 4.05(4.12)1550
ALPHAGEO (I) 871.45(869.9)6499
ALU FLUORIDE 57(58.6)2698
AMAR RAJA BA 820.1(840.45)19148
ANDHRA BANK 55.56(55.1)59090
ANDHRA CEMEN 9.58(9.8)2865
ANDHRA PETRO 25.25(26.05)34537
ANJANI PORTL 225.2(227)557
ASTRA MICRO 131.25(134.15)51050
AUROB.PHARMA 741.35(730.85)299580
AVANTEL LTD 220.05(229.35)15342
AVANTI FEEDS 1786.15(1726.4)35799
B.N.RATHI SE 35.56(36.5)1303
BALAJI AMINE 318.8(325.05)1590
BAMBINO AGRO 182.9(192)6473
BARTRONICSIN 15.25(15.25)13119
BHAGIRA CHEM 173.6(178.6)4081
BHAGYA INL 23.7(24.2)1557
BHARATFIN 821(845.5)114570
BNR UDYOG 38.5(37.25)4021
CAMBRIDGE 74.25(74.85)4374
CCHHL 14.53(14.68)47458
CCL PRODUCTS 284.75(289.15)26331
CELESTIAL 24.35(24.45)23580
CIL SECURITS 43.15(42.95)617
COROM INTER 457.15(450.75)4737
CUBEX TUBING 18.05(18.1)1995
CYBERMATE 3.15(3.31)133216
CYIENT 525.8(525.75)1343
DANLAW TECH. 50.8(52.3)2576
DECAN CEMENT 1125(1142.4)370
DHAN ROTO SP 22.7(23.8)430
DIAMONPOWER 26.15(27.15)28466
DIVIS LAB. 670.45(668.55)56352
DIVYA GRANIT 101.8(104.05)6488
DQ ENT 13.14(13.91)39587
DR.REDDY'S 2331.85(2379.85)56841
EMPEE SUGARS 5.9(6.04)5823
EVEREST ORG. 99.55(99.65)637
FACOR ALLOYS 4.05(4.03)62263
FIRSTOBJ 15.85(15.8)2437
G.R.CABLES .34(.33)270
GATI LTD. 116.1(118.05)47503
GAYATRI BIO 11.74(12.35)900
GAYATRI PROJ 165.35(168.65)3287
GENNEX LAB 4.62(4.64)56471
GMR INFRASTR 17.95(18.45)2063621
GODAVARI DRU 38.3(39.5)1955
GOLDST INFRA 75.7(75.2)88583
GOLDSTONE EN 9.45(9.63)883
GRANULES (I) 132.45(136.55)86934
GVK POWER 12.05(12.52)1013164
HBL P SYS 47.25(48.05)30758
HERITGFOOD 1260.4(1262.05)1150
ICSA IND 2.9(3.13)13001
IKF TECHNO .61(.62)95917
INCAP LTD. 46.2(44)3702
IPAPPM 310.7(315.1)3075
IVRCL LTD 5.77(6.27)539915
KAKATIYA CEM 376.6(379.1)2278
KALLAM SPG. 26.85(27.6)16020
KAVERI SEED 694.25(689.75)8726
KCP LTD 102.25(102.05)14701
KERNEX MICRO 36.65(35.9)5081
KNR CONST 209(212)17315
KREBS BIOCHM 99.15(100.2)6471
LANCO INFRA 1.26(1.32)4071186
LOKESH MACH 84.05(86.9)28504
MADHUCON PRJ 32.25(32.25)22936
MOLD-TEK TEC 50.1(50)6492
MOSCHIP SEMI 43.85(44.75)93744
MSR INDIA 22.75(23.5)218714
N C L IND. 204.8(204.95)21636
NAGAR.AGRICH 37.05(37.05)11173
NATCO PHARM 965.3(961.7)20684
NCC 87.95(90.25)71646
NEHA INTER. 6.11(6.18)36601
NETTLINX LTD 111.95(104.9)18446
NEULAND LAB. 1443.55(1449.8)274
NIHAR INFO 16.5(16)1487
NILE LTD. 614.85(613.2)4857
NTL 4.52(4.52)3082
OCL INDIA L 9.2(10.5)4290
OIL COUNTRY 45.1(45.15)162
PADMALAYA TE 9.47(9.96)101961
PALRED 107.95(109)1159
PANYAM CEMEN 62.9(64.65)14920
PENNAR STEEL 55(55.1)156216
PFL INFOTECH 5.77(5.77)8960
PHYTOCHEM I. 59.75(60)1223
PITTI LAMIN. 54.35(54.65)3448
POKARNA LTD 1282.4(1290.55)722
PRAJAY ENGS. 9.63(9.19)28979
PREMIER EXPL 460.3(471)4829
PRISM CEMENT 116.95(119.4)9047
RAIN 129.9(128.6)282346
RAJ PACKAGIN 55.25(56.05)19450
RAJVIR IND 41.1(43)100
REG.CERAMIC 5.88(5.84)1329
RESTILE CER. 5.51(5.64)2777
SAGAR CEM. 836.45(846.05)667
SAMKRG PIST. 293.85(295.45)4866
SANGAM HEALT 16.84(16.85)6835
SANGHI IND. 91.35(88.5)87591
SATVAH ISPAT 44(44.4)3313
SAVEN TECHNO 23(22.85)5350
SIBAR AUTO 11.38(11.97)193
SIMPL. 2.02(2.05)3497
SMS PHARMACE 76.25(77)587
SREE RAYALA 127.2(129.45)2796
STEEL EXCH 88.7(90.55)132985
SUJANA INDUS 1.18(1.21)5302
SURANA TP 5.02(5.13)9960
SURYACHAKRA 1.65(1.67)32153
SURYAMBA SP 55.6(58)93
SURYAVA SPIN 9.45(9.02)142
SURYLAK.COTT 105.95(108.05)3352
SUVEN LIFE S 170.05(170.15)44143
TAJ GVK HOTL 165(167.4)1562
TANLA 35.7(36.5)72551
TCI INDUS. 1616(1616)20
TRANSCORP IN 19(19.2)1894
TRANSGENE BI 2.6(2.51)32592
TRANSPORT CO 301.6(304.25)16477
USHER AGRO 8.13(8.02)11765
VCEROY HOTE 18.6(19)6844
VIJAY TEXTIL 63.1(61.15)37312
VIMTA LABS 137.75(142)29174
VIRAT CRANE 36.85(36.9)927
VIRINCHI 88.35(89.8)25409
VISAKA IND. 489(493.5)1480
VISTA PHARMA 30.6(32.05)11592
VIVIMED LABS 120.35(119.8)67183
VST INDUS. 2950(2995)291
WATERBASE 109.8(109.45)88865
XLENERGY 2.02(1.82)3710
YBRANTDIGI 6.96(6.96)67247
ZEN TECH 55.6(56)17698
ZENOTECH 51.7(54.25)33207

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▼ 238.86	▼ 67.85	▼ 30	▼ 385	▲	▲
32237.88	10013.65	28,550	37,525	63.69	52.62
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)

పతంజలి రెడీమేడ్ దుస్తులు

త్వరలో మార్కెట్లోకి.. తొలి ఏడాది రూ.5,000 కోట్ల వ్యాపారంపై కన్ను

ఆహార, ఆయుర్వేద, కాస్మెటిక్ ఉత్పత్తుల మార్కెట్లో అదరగొడుతున్న పతంజలి ఆయుర్వేద్.. రెడీమేడ్ దుస్తుల రంగంలోకి ప్రవేశించనుంది. త్వరలోనే ఈ కంపెనీ బ్రాండెడ్ దుస్తులు పెద్ద ఎత్తున అందుబాటులోకి రానున్నాయి. ఏ బ్రాండ్ పేరుతో దుస్తులను తీసుకురావాలన్న దానిపై ప్రస్తుతం కంపెనీ కసరత్తు చేస్తోంది. పురుషులు, మహిళలు, పిల్లలు ధరించే స్వదేశీ శ్రేణి దుస్తులను తీసుకురానున్నామని, తొలి ఏడాదిలో 5,000 కోట్ల రూపాయల అమ్మకాలను సాధించాలన్న లక్ష్యంతో ఉన్నామని పతంజలి ఆయుర్వేద్ ఉన్నతాధికారి ఎస్కె తిజరావాలా తెలిపారు. ప్రతి కేటగిరీలోనూ విభిన్న రకాల దుస్తులు ఉంటాయని, కస్టమర్లు చెల్లించే సొమ్ముకు తగిన విలువను ఇచ్చే దుస్తులు ఉంటాయని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో 250 ఎక్స్‌క్లూజివ్ రిటైల్ స్టోర్లలో పతంజలి దుస్తులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. తొలుత నేత దుస్తులు, నైట్‌వేర్, మెషిన్ మేడ్ దుస్తులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. సొంత స్టోర్లతో పాటు ఇతర భారీ మాల్స్‌లోనూ పతంజలి దుస్తులు అమ్ముతారని తెలుస్తోంది. ఇప్పటికే పతంజలి బిగ్‌బజార్‌తో ఒప్పందం కుదుర్చుకుని తన ఉత్పత్తులను విక్రయిస్తోంది. గత మే నెలనాటికి పతంజలి ఆయుర్వేద్ 10,561 కోట్ల రూపాయల టర్నోవర్‌ను నమోదు చేసుకుంది. వచ్చే ఐదేళ్ల కాలంలో దీన్ని పదింతలు పెంచుకోవాలన్న లక్ష్యంతో ఉంది.

బిఎండబ్ల్యు '320డి ఎడిషన్ స్పోర్ట్'

న్యూఢిల్లీ: జర్మనీ లగ్జరీ కార్ల దిగ్గజం బిఎండబ్ల్యు.. 320డి ఎడిషన్ స్పోర్ట్ కారును దేశీయ మార్కెట్లోకి తెచ్చింది. దీని ధర 38.60 లక్షల రూపాయలు (ఎక్స్‌షోరూమ్). 3 సీరిస్ మోడల్ పోర్ట్‌ఫోలియో విస్తరణలో భాగంగా ఈ మోడల్‌ను తెచ్చినట్టు కంపెనీ తెలిపింది. ఈ కార్లను చెన్నైలోని ప్లాంట్‌లోనే అసెంబుల్ చేస్తున్నారు. ట్విన్‌పవర్ టర్బో డీజిల్ ఇంజన్ కలిగిన ఈ కారు 190 హార్స్‌పవర్‌ను వెలువరుస్తుంది. గంటకు గరిష్ఠంగా 250 కిలో మీటర్ల వేగంతో ఇది దూసుకుపోతుందని కంపెనీ పేర్కొంది. ఆరు ఎయిర్ బ్యాగులు, బ్రేక్ అసిస్ట్‌తో యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఎబిఎస్), డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ (డిఎస్‌సి), సైడ్ ఇంపాక్ట్ ప్రొటెక్షన్ వంటి ఫీచర్లు ఈ కారులో ఉన్నాయని కంపెనీ ప్రెసిడెంట్ విక్రమ్ పవా తెలిపారు. ఎలక్ట్రానిక్ వెహికిల్ ఇమ్మొబిలైజర్, క్రాష్ సెన్సార్ వంటి అత్యాధునిక ఫీచర్లు కూడా ఈ కారులో ఉన్నాయని ఆయన చెప్పారు.



ధర రూ.38.60 లక్షలు

బంగారానికి భలే గిరాకీ

ద్వితీయ త్రైమాసికంలో 37 శాతం పెరుగుదల

167 టన్నులకు చేరిక.. డబ్ల్యుజిసి నివేదిక వెల్లడి



ముంబై: భారత్‌లో బంగారానికి గిరాకీ జోరుగా పెరిగింది. ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో బంగారం డిమాండ్ 37 శాతం పెరిగి 167.4 టన్నులకు చేరుకుంది. సీజనల్ డిమాండ్‌తో పాటు గ్రామీణ ప్రాంత సెంటిమెంట్‌లో పురోగతి వంటి అంశాలు పసిడి డిమాండ్ పెరుగుదలకు దోహదపడ్డాయని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యుజిసి) తన గోల్డ్ డిమాండ్ ట్రెండ్స్ నివేదికలో తెలిపింది. గత ఏడాది ఏప్రిల్-జూన్‌లో బంగారం డిమాండ్ 122.1 టన్నులు మాత్రమే ఉంది. ద్వితీయ త్రైమాసికంలో విలువపరంగా బంగారం డిమాండ్ 32 శాతం పెరిగి 43,600 కోట్ల రూపాయలకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది 33,090 కోట్ల రూపాయలుగా ఉంది.

రెండో త్రైమాసికంలో బంగారం డిమాండ్ పెరిగినప్పటికీ ఐదేళ్ల సగటుకన్నా తక్కువే ఉంది. జిఎస్‌టి అమలు నేపథ్యంలో చాలా మంది ముందస్తుగానే బంగారం కొనుగోళ్లకు దిగడం వల్ల డిమాండ్ పెరిగే అవకాశం ఏర్పడినట్టు డబ్ల్యుజిసి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పిఆర్ సోమసుందరమ్ తెలిపారు. జువెలరీపై ఒక శాతం ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని నిరసిస్తూ ఆభరణాల తయారీదారులు సమ్మె నిర్వహించిన ఫలితంగా అమ్మకాలపై కొంత మేర ప్రభావం పడినట్టు ఆయన చెప్పారు. ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికంలో దేశీయంగా జువెలరీ డిమాండ్ 41 శాతం పెరిగి 89.8 టన్నుల నుంచి 126.7 టన్నులకు చేరుకుంది. విలువపరంగా ఆభరణాల డిమాండ్ 36 శాతం వృద్ధి చెంది 24,350 కోట్ల రూపాయల నుంచి 33,000 కోట్ల రూపాయలకు చేరింది.

పెట్టుబడుల డిమాండ్‌లో 26 శాతం వృద్ధి

ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ 26 శాతం పెరిగి 32.3 టన్నుల నుంచి 40.7 టన్నులకు చేరుకుంది. విలువపరంగా బంగారంలో పెట్టుబడుల డిమాండ్ 21 శాతం వృద్ధితో 8,740 కోట్ల రూపాయల నుంచి 10,610 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఏప్రిల్-జూన్‌లో 29.6 టన్నుల బంగారాన్ని రీసైకిల్ చేశారు. ప్రజలకు నగదు అందుబాటులోకి రావడం, వర్షాలు మెరుగ్గా ఉంటాయన్న అంచనాలు వంటివి బంగారంపై సెంటిమెంట్ సానుకూలంగా మారేందుకు దోహదపడ్డాయని, ఫలితంగానే అక్షయ తృతీయ సందర్భంగా అమ్మకాలు పెరిగాయని సోమసుందరమ్ పేర్కొన్నారు.

ఇక ఈ ఏడాది ద్వితీయార్థం విషయానికొస్తే.. వ్యాపారులు, వినియోగదారులు జిఎస్‌టిని చెల్లించాల్సి వస్తున్నందువల్ల వర్షాలు మెరుగ్గా ఉన్నా వృద్ధి రేంజ్ బౌండ్‌గానే ఉండవచ్చని ఆయన చెప్పారు. పూర్తి సంవత్సరంలో బంగారం డిమాండ్ 650-750 టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నామన్నారు.

వడ్డీ రేట్లు నిదానంగా తగ్గుతాయ్..

- ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ: వడ్డీ రేట్లు నెమ్మదిగా సహేతుకమైన స్థాయికి చేరుతాయని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ఒకప్పుడు 14-15 శాతం ఉన్న వడ్డీ రేట్లు అంతర్జాతీయ మార్కెట్లో భారత్ పోటీ సామర్థ్యాన్ని దెబ్బతీశాయన్నారు. అంత ఎక్కువ స్థాయి వడ్డీ రేట్లకు రుణాలు తీసుకొని వ్యాపారాలు చేయడం సాధ్యంకాదని ఆయన చెప్పారు. రుణాలపై వడ్డీ రేట్లతో పాటు డిపాజిట్లపై కూడా రేట్లు తగ్గడం సహజమేనని అయితే వృద్ధులు, పదవీ విరమణ చేసిన వారి కోసం ఎల్ఐసి 8 శాతం వడ్డీ రేటుతో పెన్షన్ స్కీమ్ ప్రకటించిందని వివరించారు. లోక్‌సభలో గురువారం నాడు బ్యాంకింగ్ రెగ్యులేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.



అవినీతి నిరోధక చట్టమే అడ్డం...

మొండిపద్దుల సమస్య పరిష్కారానికి నిజాయితీగా కొన్ని చర్యలు తీసుకునేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నా, భవిష్యత్తులో దర్యాప్తు సంస్థల నుంచి ఎలాంటి ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తుందో అన్న భయంతో అడుగుముందుకు వేయడం లేదని ఆర్థిక మంత్రి జైట్లీ అన్నారు. నిజాయితీగా ఇప్పుడు తీసుకునే చర్యల వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న భయం బ్యాంకర్లలో ఉందని ఆయన చెప్పారు. పిఎస్‌యు బ్యాంకుల్లో పేరుకుపోయిన మొండి పద్దుల సమస్య పరిష్కారానికి రాజకీయ ఏకాభిప్రాయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బ్యాంకులను దగా చేసినవారిని వదిలిపెట్టే సమస్యేలేదని స్పష్టం చేశారు.

చిట్ ఫండ్స్ నియంత్రణకు చట్టం

చిట్‌ఫండ్ స్కీమ్‌ల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తేనుంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్స్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక మంత్రి జైట్లీ చెప్పారు. ఇప్పటికే ప్రతి రాష్ట్రంలోనూ చిట్‌ఫండ్ వ్యాపార నియంత్రణకు చట్టాలున్నాయనీ, వీటికి తోడుగా కేంద్రం కూడా ఒక చట్టాన్ని ప్రవేశపెట్టనుందని ఆయన తెలిపారు. చిట్‌ఫండ్ కంపెనీల కారణంగా ఇన్వెస్టర్లు మోసపోతున్న ఉదంతాలను సభ్యులు ప్రస్తావించగా జైట్లీ ఈ విషయం వెల్లడించారు. మోసకారి సంస్థలు ఆపరేట్ చేసే చిట్‌ఫండ్ స్కీమ్‌కు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

కొత్తగా చేసిన దివాలా చట్టాల ద్వారా మొండి బకాయిల వసూలుకు బ్యాంకులు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించాయనీ, మరికొన్ని కేసుల్లోనూ ఈ చట్టాన్ని వినియోగించుకునేందుకు ఆర్‌బిఐ సిఫారసు చేసే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ బిల్లు వల్ల రుణాల ఎగవేతదారులపై దివాలా చట్టాన్ని ప్రయోగించాల్సిందిగా సిఫారసు చేసే అధికారం ఆర్‌బిఐకి లభిస్తుంది.

విస్తరణ బాటలో ఎస్ఎస్‌బి రిటైల్

ఈ ఏడాదిలో మరో 10 స్టోర్లు ప్రారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఎస్ఎస్‌బి గ్రూప్‌నకు చెందిన ఎస్ఎస్‌బి రిటైల్.. హైదరాబాద్‌లో మరిన్ని స్టోర్లను ప్రారంభించే సన్నాహాల్లో ఉంది. ఇప్పటికే రెండు రిటైల్ మాల్స్‌ను నిర్వహిస్తున్న ఈ సంస్థ గురువారం చక్రిపురం, ఇసిఐఎల్‌లో రెండు రిటైల్ మాల్స్‌ను ప్రారంభించింది. అల్‌ఫైన్ బ్రాండ్ కింద సూపర్ మార్కెట్, కసబెనె బ్రాండ్‌తో ఫర్నీచర్ మాల్‌ను ఒకే చోట కంపెనీ నిర్వహిస్తోంది. ఎస్ఎస్‌బి వరల్డ్ షాపింగ్ మాల్ ప్రారంభం సందర్భంగా ఎస్ఎస్‌బి రిటైల్ ఇండియా డైరెక్టర్ అజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది చివరినాటికి హైదరాబాద్‌లో మరో 10 స్టోర్లను ప్రారంభించాలన్న లక్ష్యంతో ఉన్నామని, వీటి కోసం 25 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం ఉంటుందని చెప్పారు. తాము సొంతంగానే ఫర్నీచర్‌ను తయారు చేస్తున్నందు వల్ల ఇతర స్టోర్లలో అందుబాటులో ఉన్న ఫర్నీచర్‌కన్నా ధర తక్కువగా, నాణ్యత ఎక్కువగా ఉంటుందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కె తారక రామారావు

హైదరాబాద్‌లో మిస్సైల్ తయారీ యూనిట్

- ప్రారంభించిన కల్యాణి గ్రూప్, రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్
- రూ.70 కోట్లతో ఏర్పాటు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఇంజనీరింగ్, ఫోర్జింగ్ రంగంలోని కల్యాణి గ్రూప్, ఇజ్రాయెల్ ప్రభుత్వ సారథ్యంలోని రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్.. హైదరాబాద్‌లో యాంటీ టాంక్ గైడెడ్ మిస్సైల్ (ఎటిజిఎం) ప్రొడక్షన్ ప్లాంట్‌ను ప్రారంభించాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కల్యాణి రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్లాంట్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు, భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి డేనియల్ కార్మన్, కల్యాణి గ్రూప్ చైర్మన్ బాబా ఎన్ కల్యాణి, రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రెసిడెంట్ యోవ్ హర్ ఈవెన్ ప్రారంభించారు. 70 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌లో కల్యాణి గ్రూప్‌నకు 51 శాతం, రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు 49 శాతం వాటాలున్నాయి. ఈ సందర్భంగా కల్యాణి గ్రూప్ చైర్మన్ బాబా కల్యాణి మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగంలో ఏర్పాటు చేసిన తొలి ఆయుధ పరికరాల ప్లాంట్ ఇదని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ.. మేకిన్ ఇండియా ఆలోచనలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నెలకొల్పినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం నుంచి ఆర్డర్లను అందుకున్న కొద్ది వారాల్లోనే భారత సైన్యానికి అవసరమైన స్పైక్ మిస్సైల్‌గా వ్యవహరించే ఎటిజిఎంను ఈ ప్లాంట్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. మిస్సైల్‌కు సంబంధించి అన్ని ఫీల్డ్ ట్రయల్స్ పూర్తయ్యాయని, 90 శాతం స్థానిక ఉత్పత్తులను ఈ మిస్సైల్‌లో ఉపయోగించినట్లు బాబా కల్యాణి వెల్లడించారు. 24 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ప్లాంట్‌ను కేవలం పది నెలల్లోనే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్పైక్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్స్, స్పైస్ గ్లైడర్ బాంబ్స్‌ను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. 2010లోనే యాంటీ టాంక్ గైడెడ్ మిస్సైల్స్ కోసం ప్రక్రియను ప్రారంభించగా 2014లో రఫెల్‌ను షార్ట్ లిస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. భారత సైన్యానికి అవసరమైన 321 స్పైక్ ఎటిజిఎం లాంచర్స్, 8,356 మిస్సైల్స్, 15 ట్రైనింగ్ సిమ్యులేటర్స్‌ను కల్యాణి రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సరఫరా చేయాల్సి ఉంటుంది.

రక్షణ ఉత్పత్తుల హబ్‌గా హైదరాబాద్

పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత ఆకర్షణీయమైన నగరమని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన రక్షణ సంస్థలు ఇక్కడ ఉన్నాయని, వీటికి అనుబంధంగా వందలాది అనుబంధ పరిశ్రమలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని చెప్పారు. టాటా ఏరోస్పేస్ మొదలుకుని చిన్న స్థాయి పరిశ్రమలు రక్షణ ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తూ హైదరాబాద్‌ను రక్షణ ఉత్పత్తుల హబ్‌గా మార్చాయని తెలిపారు. కాగా కల్యాణి గ్రూప్, రఫెల్ అత్యంత తక్కువ సమయంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి రికార్డు సృష్టించాయని అన్నారు.

మరో రూ.70 కోట్ల పెట్టుబడి...

ప్రస్తుతం ప్లాంట్ ఏర్పాటుకు 60-70 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టగా ఆర్డర్లకు అనుగుణంగా రానున్న సంవత్సరాల్లో మరో 70 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు బాబా కల్యాణి వెల్లడించారు. ఈ విభాగంలో దాదాపు 100 కోట్ల డాలర్ల వ్యాపార అవకాశాలున్నాయని చెప్పారు. భారత రక్షణ అవసరాలను తీర్చటంతో పాటు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 300 మందికి ఉపాధి లభించనుండగా పరోక్షంగా మరో వెయ్యి మందికి ఉపాధి లభించనుందని కల్యాణి చెప్పారు.

11,12 తేదీల్లో హైదరాబాద్‌లో

ఫార్మాలిటికా సదస్సు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత బల్క్ డ్రగ్ క్యాపిటల్ అయిన హైదరాబాద్‌లో నాలుగో ఎడిషన్ ఫార్మాలిటికా 2017 సదస్సును నిర్వహిస్తున్నట్లు యుబిఎం ఇండియా వెల్లడించింది. ఈ నెల 11, 12 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ సదస్సులో అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ నిపుణులు పాల్గొంటున్నారని తెలిపింది. అనలిటికల్, బయో టెక్, లాబ్ ఎక్విప్‌మెంట్స్, లాబ్ కెమికల్స్, ఫార్మా మెషినరీ, ప్యాకేజింగ్ సబ్ సెక్టార్లకు చెందిన నిపుణులకు ఫార్మాలిటికా ఒక వేదికగా ఉంటుందని యుబిఎం తెలిపింది. దాదాపు 150 మంది ఎగ్జిబిటర్లు నాలుగో ఎడిషన్‌లో పాల్గొంటున్నారని పేర్కొంది

రూ.10 నాణాలు చెల్లుతాయ్: ఆర్‌బిఐ



హైదరాబాద్: పది రూపాయల నాణెం చెల్లుబాటు అవుతుందని భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) స్పష్టం చేసింది. విశాఖ జిల్లా అనకాపల్లికి చెందిన కొణతాల సాయిబాబు.. పది రూపాయల నాణాన్ని తీసుకోవడానికి వ్యాపారులు నిరాకరిస్తున్న విషయం, రెండు వేల రూపాయల నోటు రద్దు అవుతుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ ఆర్‌బిఐకి నేరుగా ఒక లేఖ రాశారు. దీనికి స్పందిస్తూ పది రూపాయల నాణెం చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, 2,000 రూపాయల నోటు ఉపసంహరణకు సంబంధించిన ఆలోచన ఉన్నట్టు తమకు తెలియదని ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయం పేర్కొంది. ఈ విషయాల్లో ప్రజలను జాగృతం చేసేందుకు చైతన్య సదస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా బ్యాంకులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి బ్యాంకర్లతో తాము సమావేశం అవుతున్నట్టు తెలిపింది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేందుకు నాణాల మేళాలను నిర్వహించాలని కూడా సూచిస్తున్నట్టు పేర్కొంది.

ఫారెక్స్ రెమిటెన్స్ కోసం కోటక్ రెమిట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆధార్ ఆధారిత ఇన్‌స్టంట్ ఫారెక్స్ రెమిటెన్స్ సొల్యూషన్స్‌ను కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రారంభించింది. బ్యాంకు వినియోగదారులు, వినియోగదారులు కాని వారి కోసం కోటక్ రెమిట్ పేరుతో ఆధార్ ఆధారిత సమీకృత ఔట్‌వార్డ్ ఫారెక్స్ రెమిటెన్స్ సేవలను అందించనున్నట్లు తెలిపింది. ఆధార్ సంఖ్య లేదా పాన్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న వారికి ఫారెక్స్ రెమిటెన్స్ సేవలను ఆఫర్ చేయనున్నట్లు పేర్కొంది.

ఎంసిఎక్స్‌తో మహీంద్రా అగ్రి ఒప్పందం

ముంబై: వ్యవసాయ సంబంధిత ధరల సమాచారాన్ని అందించేందుకు గాను మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎంసిఎక్స్), మహీంద్రా అగ్రి సొల్యూషన్స్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా అన్ని కమోడిటీలకు సంబంధించిన ధరల సమాచారం, స్పాట్ ధర, ఫ్యూచర్ ధర, డ్రైవ్డ్ డేటా (అనలిటిక్స్)ను ఎంసిఎక్స్ అందించనుంది. మైఅగ్రి గురు మొబైల్ అప్లికేషన్‌లో ఈ సమాచారమంతా అందుబాటులో ఉంటుందని ఎంసిఎక్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ మృగాంక్ పరంజపే తెలిపారు. మహీంద్రా అగ్రితో ఒప్పందం కారణంగా వ్యవసాయ వాల్యూ చెయిన్‌లో ఈ సమాచారం కింది స్థాయిలకు చేరుకోనుందని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి ధరల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని మహీంద్రా అగ్రి సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అశోక్ శర్మ తెలిపారు.

Q1 ఫలితాలు

ఐఒసికి ఇన్వెంటరీ నష్టాల దెబ్బ

- 45 శాత్యం తగ్గిన లాభం

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 4,548.51 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన లాభంతో (రూ.8,268.98 కోట్లు) పోల్చితే ఇది 45 శాతం తక్కువ. రిఫైనరీ ద్వారా వచ్చిన మార్జిన్లు ఇన్వెస్టరీ నష్టాల కారణంగా కరిగిపోయాయి. ఫలితంగానే లాభాలు సగానికి సగం తగ్గినట్టు కంపెనీ చైర్మన్ సంజీవ్ సింగ్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు తగ్గిన ఫలితంగా ఇన్వెంటరీ నష్టాలు పెరిగాయి. సమీక్షా త్రైమాసికంలో ఇన్వెంటరీ నష్టాల కారణంగా 4,042 కోట్ల రూపాయలు కోల్పోవాల్సి వచ్చింది. ప్రొక్యూర్‌మెంట్ తర్వాత, మార్కెటింగ్‌కు ముందు చమురు ధరలు తగ్గితే ఇన్వెంటరీ నష్టాలు వస్తుంటాయి. సమీక్షా త్రైమాసికంలో ప్రతి బ్యారెల్ క్రూడాయిల్‌ను ఇంధనంగా మార్చడం ద్వారా 4.32 డాలర్లు కంపెనీకి వచ్చాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన మొత్తం 9.98 డాలర్లుగా ఉంది. క్రూడాయిల్ ఇన్వెంటరీ కారణంగా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 2,033 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. గతేడాది ఇదే కాలంలో ఇన్వెంటరీ లాభం 3,785 కోట్ల రూపాయలుగా ఉందని ఐఒసి డైరెక్టర్ (ఫైనాన్స్) ఎకె శర్మ తెలిపారు. ఇక కంపెనీ రాబడి సమీక్షా త్రైమాసికంలో 1,07,670 కోట్ల రూపాయల నుంచి 1,29,418 కోట్ల రూపాయలకు చేరుకుంది. కంపెనీ రుణ భారం 54,820 కోట్ల రూపాయల నుంచి 34,922 కోట్ల రూపాయలకు తగ్గింది.

భారీగా పెరిగిన కాగ్నిజెంట్ లాభం

అమెరికాకు చెందిన ఐటి సర్వీసుల దిగ్గజం కాగ్నిజెంట్ నికర లాభం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 86 శాతానికి పైగా పెరిగి 47 కోట్ల డాలర్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ 25.2 కోట్ల డాలర్ల లాభాన్ని ఆర్జించింది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ రాబడులు 8.9 శాతం వృద్ధితో 367 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. మారిన పరిస్థితుల నేపథ్యంలో పూర్తి సంవత్సరానికి రాబడికి సంబంధించిన వృద్ధి ఔట్‌లుక్‌ను 8-10 శాతం నుంచి 9-10 శాతానికి సవరించింది.

పవర్‌గ్రిడ్ లాభం రూ.2,052 కోట్లు

హైదరాబాద్: జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ 2,052 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది (1,802 కోట్ల రూపాయలు)తో పోల్చితే నికర లాభం 14 శాతం వృద్ధి చెందింది. త్రైమాసిక సమీక్షా కాలంల్పో కంపెనీ మొత్తం రాబడులు కూడా 18 శాతం వృద్ధి చెంది 6,259 కోట్ల రూపాయల నుంచి 7,390 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. త్రైమాసిక కాలంలో 1,640 కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ను చేర్చుకున్నట్లు పవర్‌గ్రిడ్ తెలిపింది. ఏప్రిల్-జూన్ కాలంలో 765 కెవి డి/సి వార్ధా-నిజామాబాద్ (ఇంటర్ రీజినల్ లింక్), 400 కెవి డి/సికాక్రాపర్-నవ్‌సారి సహా మరో రెండు లైన్లను ప్రారంభించినట్లు పేర్కొంది. కాగా 765కెవి నిజామాబాద్, 132 కెవి రోయింగ్, 132 కెవి టెజు సబ్‌స్టేషన్ల కార్యకలాపాలను ప్రారంభించినట్లు పవర్‌గ్రిడ్ తెలిపింది.

బిఎస్ఇ లాభంలో 12 రెట్ల వృద్ధి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) నికర లాభం జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో 12 రెట్లు పెరిగి 523.70 కోట్ల రూపాయలకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బిఎస్ఇ ఆర్జించిన నికర లాభం 43.70 కోట్ల రూపాయలుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం 11 శాతం వృద్ధితో 142.73 కోట్ల రూపాయల నుంచి 158.38 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఒక అనుబంధ సంస్థలో వాటాలను విక్రయించడం ద్వారా బిఎస్ఇకి ఒక్కసారిగా 461.75 కోట్ల రూపాయలు వచ్చాయి. ఫలితంగానే లాభాలు వృద్ధి చెందే అవకాశం ఏర్పడింది. అనుబంధ కంపెనీ సిడిఎస్ఎల్‌లో కొంత వాటాను బిఎస్ఇ విక్రయించింది.

జ్యోతి లాబ్ లాభంలో 46 శాతం క్షీణత

ఎఫ్ఎంసిజి సంస్థ జ్యోతి లాబొరెటరీస్ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 24.3 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (44.9 కోట్ల రూపాయలు)తో పోల్చితే ఇది 45.87 శాతం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో నికర అమ్మకాలు కూడా 452.6 కోట్ల రూపాయల నుంచి 385 కోట్ల రూపాయలకు తగ్గాయి. జిఎస్‌టి అమలు నేపథ్యంలో నిల్వలను తగ్గించుకోవడానికి చేపట్టిన పనుల కారణంగా రాబడి తగ్గినట్టు జ్యోతి లాబొరెటరీస్ చైర్మన్, ఎండి ఎంపి రామచంద్రన్ తెలిపారు. గురువారం బిఎస్ఇలో కంపెనీ షేరు ధర 4.57 శాతం నష్టంతో 390 రూపాయల వద్ద ముగిసింది.

తెలంగాణ ప్రభుత్వం
విశేష పత్రం
అధారిటీచే ప్రచురించబడింది
ప్రభుత్వ ప్రకటన

నం. G/97/2017 తేది: 31.07.2017

గజిట్ నం.64/2017 తేది: 31.07.2017

(చట్టం 6/2015లోని సెక్షన్-3 యొక్క రూలు (I)&92ను చూడగలరు)

ప్రాథమిక ప్రకటన

ప్రజోపయోగార్థం అనగా త్రాగు నీటి పైప్‌లైన్ వేయుటకు నాగర్ కర్నూలు జిల్లా, పెద్ద కొత్తపల్లి మండలం, చెన్నపురావుపల్లి గ్రామం వద్ద ప్రకటన జారీకి సూపరింటెండెంట్ ఇంజినీర్, TDWSP సర్కిల్, మహబూబ్‌నగర్‌చే ఇవ్వబడిన అభ్యర్థన ప్రకారం మొత్తం ఎ.77.34 గుంటల భూమి అవసరమై ఉన్నదని దిగువ సంతకందారు భావిస్తున్నారు. G.O.Ms నం.149 రెవెన్యూ (JA & LA) శాఖ తేది: 27.08.2015 ప్రకారం సదరు చట్టం క్రింద తెలంగాణ డొమెస్టిక్ అండ్ ఇండస్ట్రియల్ వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ (భూమితో వినియోగదారు సేకరణ హక్కు) చట్టం 2015 (చట్టం నం.6 ఆఫ్ 2015) మరియు రూల్స్ పరిధిలో సదరు ప్రజోపయోగం కొరకు రూపొందించబడింది.

షెడ్యూలు

చెన్నపురావుపల్లి గ్రామం — పెద్దకొత్తపల్లి మండలం

క్ర. సం.	సర్వే నం.	భూమి రకం	వర్గీకరణ	సేకరణ క్రింద	ప్రయోజనం గల వ్యక్తి పేరు & చిరునామా: పట్టాదారు పేరు	అనుభోగదారు పేరు
1	2	3	4	5	6	7
1	175	పట్టా	మెట్ట	2.14	నీరటి లలిత భర్త మనోహర్	నీరటి లలిత భర్త మనోహర్
2	175	పట్టా	మెట్ట	2.07	నీరటి రవీందర్ తండ్రి హన్మంత్	నీరటి రవీందర్ తండ్రి హన్మంత్
3	175	పట్టా	మెట్ట	1.07	నీరటి ఉషా రాణి భర్త భాస్కర్	నీరటి ఉషా రాణి భర్త భాస్కర్
4	175	పట్టా	మెట్ట	1.01	రవి శంకర్ తండ్రి అంబన్న	రవి శంకర్ తండ్రి అంబన్న
5	174	పట్టా	మెట్ట	1.31	కొత్తూర్ నీరంజనమ్మ భర్త బాలపీరు	కొత్తూర్ నీరంజనమ్మ భర్త బాలపీరు
6	174	పట్టా	మెట్ట	1.31	కొత్తూర్ భగవంత్ తండ్రి చిన్న మాశన్న	కొత్తూర్ భగవంత్ తండ్రి చిన్న మాశన్న
7	174	పట్టా	మెట్ట	1.15	కొత్తూర్ స్వాములు తండ్రి పెద్ద మాశన్న	కొత్తూర్ స్వాములు తండ్రి పెద్ద మాశన్న
8	157	పట్టా	మాగాణి	0.25	బత్తుల శివయ్య తండ్రి చిన్న బాలయ్య	బత్తుల శివయ్య తండ్రి చిన్న బాలయ్య
9	151	పట్టా	మాగాణి	1.20	గోడ అంతమ్మ భర్త వీరన్న	గోడ అంతమ్మ భర్త వీరన్న
10	151	పట్టా	మాగాణి	0.30	గోడ ఆంజనేయులు తండ్రి వీరన్న	గోడ ఆంజనేయులు తండ్రి వీరన్న
11	151	పట్టా	మాగాణి	0.30	గోడ ఉషన్న తండ్రి వీరన్న	గోడ ఉషన్న తండ్రి వీరన్న
12	153	పట్టా	మాగాణి	0.28	మందుల ఉషమ్మ తండ్రి వీరన్న	మందుల ఉషమ్మ తండ్రి వీరన్న
13	152	పట్టా	మాగాణి	0.33	చిన్న స్వామి తండ్రి వీరన్న	చిన్న స్వామి తండ్రి వీరన్న
14	153	పట్టా	మాగాణి	0.15	మందుల బాలస్వామి తండ్రి సాయన్న	మందుల బాలస్వామి తండ్రి సాయన్న
15	154	పట్టా	మాగాణి	0.07	పిట్టల నాగేంద్రం తండ్రి శేషయ్య	పిట్టల నాగేంద్రం తండ్రి శేషయ్య
16	154	పట్టా	మాగాణి	0.07	పిట్టల పర్వతాలు తండ్రి శేషయ్య	పిట్టల పర్వతాలు తండ్రి శేషయ్య
17	154	పట్టా	మాగాణి	0.07	పిట్టల విష్ణు తండ్రి శేషయ్య	పిట్టల విష్ణు తండ్రి శేషయ్య
18	154	పట్టా	మాగాణి	0.07	పిట్టల నాగులయ్య తండ్రి శేషయ్య	పిట్టల నాగులయ్య తండ్రి శేషయ్య
19	155	పట్టా	మాగాణి	0.07	పంగిడిచెరువు లోకేష్ తండ్రి తిమ్మయ్య	పంగిడిచెరువు లోకేష్ తండ్రి తిమ్మయ్య
20	155	పట్టా	మాగాణి	0.07	దేవమ్మ భర్త బాలయ్య	దేవమ్మ భర్త బాలయ్య
21	156	పట్టా	మాగాణి	0.14	మందుల బాలస్వామి తండ్రి సాయన్న	మందుల బాలస్వామి తండ్రి సాయన్న
22	155	పట్టా	మాగాణి	1.01	గొల్ల తిరుపతమ్మ భర్త కాషన్న	గొల్ల తిరుపతమ్మ భర్త కాషన్న
23	132	పట్టా	మాగాణి	0.10	పిట్టల సుధాకరమ్మ భర్త బక్కన్న	పిట్టల సుధాకరమ్మ భర్త బక్కన్న
24	132	పట్టా	మాగాణి	0.12	పిట్టల గోపాల్ తండ్రి చంద్రయ్య	పిట్టల గోపాల్ తండ్రి చంద్రయ్య
25	132	పట్టా	మాగాణి	0.10	యెల్లూరు బాలయ్య తండ్రి మతర్	యెల్లూరు బాలయ్య తండ్రి మతర్
26	132	పట్టా	మాగాణి	0.05	పిట్టల రామకృష్ణ తండ్రి బాలస్వామి	పిట్టల రామకృష్ణ తండ్రి బాలస్వామి
27	132	పట్టా	మాగాణి	0.05	పిట్టల యెల్లయ్య తండ్రి బిచ్చయ్య	పిట్టల యెల్లయ్య తండ్రి బిచ్చయ్య
28	128	పట్టా	మాగాణి	0.19	ముష్టి సిద్దయ్య తండ్రి భీమయ్య	ముష్టి సిద్దయ్య తండ్రి భీమయ్య
29	127	పట్టా	మాగాణి	0.15	కావలి బాలస్వామి తండ్రి కిష్టయ్య	కావలి బాలస్వామి తండ్రి కిష్టయ్య
30	127	పట్టా	మాగాణి	0.15	కావలి సిద్దయ్య తండ్రి భీమయ్య	కావలి సిద్దయ్య తండ్రి భీమయ్య
31	127	పట్టా	మాగాణి	0.05	కావలి చిన్నయ్య తండ్రి చంద్రయ్య	కావలి చిన్నయ్య తండ్రి చంద్రయ్య
32	127	పట్టా	మాగాణి	0.05	కావలి హనుమంతు తండ్రి బక్కన్న	కావలి హనుమంతు తండ్రి బక్కన్న
33	127	పట్టా	మాగాణి	0.05	కావలి రాముడు తండ్రి బక్కన్న	కావలి రాముడు తండ్రి బక్కన్న
34	127	పట్టా	మాగాణి	0.05	కావలి వెంకటస్వామి తండ్రి బక్కన్న	కావలి వెంకటస్వామి తండ్రి బక్కన్న
35	127	పట్టా	మాగాణి	0.05	ముష్టి వెంకటస్వామి తండ్రి కిష్టయ్య	ముష్టి వెంకటస్వామి తండ్రి కిష్టయ్య
36	124	పట్టా	మాగాణి	0.14	బత్తుల సుమలత భర్త కృష్ణయ్య	బత్తుల సుమలత భర్త కృష్ణయ్య
37	125	పట్టా	మాగాణి	0.18	బత్తుల సుమలత భర్త కృష్ణయ్య	బత్తుల సుమలత భర్త కృష్ణయ్య
38	121	పట్టా	మాగాణి	0.10	బత్తుల శ్రీశైలం తండ్రి శివయ్య	బత్తుల శ్రీశైలం తండ్రి శివయ్య
39	121	పట్టా	మాగాణి	0.31	బత్తుల కోటేశ్వరస్వామి తండ్రి క్రిష్ణయ్య	బత్తుల కోటేశ్వరస్వామి తండ్రి క్రిష్ణయ్య
40	123	పట్టా	మాగాణి	0.08	పానుగంటి పరుశు పరుశురాముడు తండ్రి బాలస్వామి	పానుగంటి పరుశురాముడు తండ్రి బాలస్వామి
41	123	పట్టా	మాగాణి	0.07	కుమ్మరి నారాయణ తండ్రి రామయ్య	కుమ్మరి నారాయణ తండ్రి రామయ్య
42	123	పట్టా	మాగాణి	0.07	పానుగంటి వెంకటస్వామి తండ్రి నారాయణ	పానుగంటి వెంకటస్వామి తండ్రి నారాయణ
43	123	పట్టా	మాగాణి	0.07	పానుగంటి శేఖర్ తండ్రి నారాయణ	పానుగంటి శేఖర్ తండ్రి నారాయణ
44	123	పట్టా	మాగాణి	0.07	పానుగంటి వెంకటస్వామి తండ్రి నాగయ్య	పానుగంటి వెంకటస్వామి తండ్రి నాగయ్య
45	122	పట్టా	మాగాణి	1.07	పానుగంటి నిర్మలమ్మ భర్త యాదగిరిరావు	పానుగంటి నిర్మలమ్మ తండ్రి యాదగిరిరావు
46	104	పట్టా	మాగాణి	1.00	కలకొండ సుదర్శన్ తండ్రి చంద్రమౌళి	కలకొండ సుదర్శన్ తండ్రి చంద్రమౌళి
47	103	పట్టా	మాగాణి	1.00	కలకొండ నవీన్ కుమార్ తండ్రి చంద్రమౌళి	కలకొండ నవీన్ కుమార్ తండ్రి చంద్రమౌళి
48	100	పట్టా	మాగాణి	0.20	గడుసు గోపాల్ తండ్రి వీరయ్య	గడుసు గోపాల్ తండ్రి వీరయ్య
49	100	పట్టా	మాగాణి	0.20	యెట్టమ్ వెంకటస్వామి తండ్రి పెంటయ్య	యెట్టమ్ వెంకటస్వామి తండ్రి పెంటయ్య
50	101	పట్టా	మాగాణి	1.00	వేముల లక్ష్మారావు తండ్రి నర్సింహారావు	వేముల లక్ష్మారావు తండ్రి నర్సింహారావు
51	101	పట్టా	మాగాణి	1.00	ముష్టి వెంకటస్వామి తండ్రి భీమయ్య	ముష్టి వెంకటస్వామి తండ్రి భీమయ్య
52	97	పట్టా	మాగాణి	0.14	కుమ్మరి చిట్టెమ్మ భర్త వెంకటస్వామి	కుమ్మరి చిట్టెమ్మ భర్త వెంకటస్వామి
53	97	పట్టా	మాగాణి	0.10	కుమ్మరి నర్సింహా తండ్రి నాగయ్య	కుమ్మరి నర్సింహా తండ్రి నాగయ్య
54	97	పట్టా	మాగాణి	0.05	కుమ్మరి వెంకటస్వామి తండ్రి నారాయణ	కుమ్మరి వెంకటస్వామి తండ్రి నారాయణ
55	97	పట్టా	మాగాణి	0.05	కుమ్మరి శేఖర్ తండ్రి నారాయణ	కుమ్మరి శేఖర్ తండ్రి నారాయణ
56	97	పట్టా	మాగాణి	0.05	పానుగంటి వెంకటస్వామి తండ్రి ఊషన్న	పానుగంటి వెంకటస్వామి తండ్రి ఊషన్న
57	97	పట్టా	మాగాణి	0.10	కొంగరి మురళి తండ్రి బాలస్వామి	కొంగరి మురళి తండ్రి బాలస్వామి
58	96	పట్టా	మాగాణి	0.10	కొంగరి మురళి తండ్రి బాలస్వామి	కొంగరి మురళి తండ్రి బాలస్వామి
59	96	పట్టా	మాగాణి	0.20	కొంగరి వెంకటస్వామి తండ్రి పెద్ద నర్సింహా	కొంగరి వెంకటస్వామి తండ్రి పెద్ద నర్సింహా
60	96	పట్టా	మాగాణి	0.10	కొంగరి రంగయ్య తండ్రి పెద్ద నర్సింహా	కొంగరి రంగయ్య తండ్రి పెద్ద నర్సింహా
61	96	పట్టా	మాగాణి	0.10	కొంగరి గౌరమ్మ తండ్రి నడిపన్న	కొంగరి గౌరమ్మ తండ్రి నడిపన్న
62	95	పట్టా	మాగాణి	0.14	కొంగరి మురళి తండ్రి బాలస్వామి	కొంగరి మురళి తండ్రి బాలస్వామి
63	95	పట్టా	మాగాణి	0.08	కొంగరి వెంకటస్వామి తండ్రి పెద్ద నర్సింహా	కొంగరి వెంకటస్వామి తండ్రి పెద్ద నర్సింహా
64	95	పట్టా	మాగాణి	0.04	కొంగరి రంగయ్య తండ్రి పెద్ద నర్సింహా	కొంగరి రంగయ్య తండ్రి పెద్ద నర్సింహా
65	96	పట్టా	మాగాణి	0.04	కొంగరి గౌరమ్మ తండ్రి నడిపన్న	కొంగరి గౌరమ్మ తండ్రి నడిపన్న
66	95	పట్టా	మాగాణి	0.20	పాకనాటి లక్ష్మీదేవమ్మ భర్త తుప్పలయ్య	పాకనాటి లక్ష్మీదేవమ్మ భర్త తుప్పలయ్య
67	94	పట్టా	మాగాణి	0.19	గొల్ల జగన్ తండ్రి చంద్రయ్య	గొల్ల జగన్ తండ్రి చంద్రయ్య
68	93	పట్టా	మాగాణి	0.12	కుందేళ్ళ భీమయ్య తండ్రి చుక్కలయ్య	కుందేళ్ళ భీమయ్య తండ్రి చుక్కలయ్య
69	94	పట్టా	మాగాణి	0.07	గొల్ల వెంకటస్వామి తండ్రి చంద్రయ్య	గొల్ల వెంకటస్వామి తండ్రి చంద్రయ్య
70	94	పట్టా	మాగాణి	0.07	గొల్ల సత్యం తండ్రి చంద్రయ్య	గొల్ల సత్యం తండ్రి చంద్రయ్య
71	94	పట్టా	మాగాణి	0.08	పెద్ద కురుమయ్య తండ్రి బాలస్వామి	పెద్ద కురుమయ్య తండ్రి బాలస్వామి
72	84	పట్టా	మాగాణి	0.15	బోనమోని రాములు తండ్రి బిచ్చయ్య	బోనమోని రాములు తండ్రి బిచ్చయ్య
73	86	పట్టా	మాగాణి	0.10	కుందేళ్ళ సుల్తాన్ తండ్రి బుద్దయ్య	కుందేళ్ళ సుల్తాన్ తండ్రి బుద్దయ్య
74	85	పట్టా	మాగాణి	0.20	చాకలి బాలయ్య తండ్రి చిన్నయ్య	చాకలి బాలయ్య తండ్రి చిన్నయ్య
75	85	పట్టా	మాగాణి	0.07	కొంగరి మహేందర్ తండ్రి కృష్ణయ్య	కొంగరి మహేందర్ తండ్రి కృష్ణయ్య
76	85	పట్టా	మాగాణి	0.07	కొంగరి శ్రీనివాసులు తండ్రి లక్ష్మీనారాయణ	కొంగరి శ్రీనివాసులు తండ్రి లక్ష్మీనారాయణ
77	85	పట్టా	మాగాణి	0.07	కొంగరి జగన్నాథం తండ్రి రాములు	కొంగరి జగన్నాథం తండ్రి రాములు
78	68	పట్టా	మాగాణి	0.03	శానపల్లి వెంకటస్వామి తండ్రి బాలాపీర్	శానపల్లి వెంకటస్వామి తండ్రి బాలాపీర్
79	68	పట్టా	మాగాణి	0.03	శానపల్లి శ్రీనివాసులు తండ్రి బాలాపీర్	శానపల్లి శ్రీనివాసులు తండ్రి బాలాపీర్
80	68	పట్టా	మాగాణి	0.04	శానపల్లి మద్దిలెట్టి తండ్రి బాలాపీర్	శానపల్లి మద్దిలెట్టి తండ్రి బాలాపీర్
81	60	పట్టా	మాగాణి	0.20	వదల్ పద్మావతమ్మ భర్త రామచంద్రయ్య	వదల్ పద్మావతమ్మ భర్త రామచంద్రయ్య
82	46	పట్టా	మాగాణి	0.08	కొత్త భారతమ్మ భర్త కృష్ణరావు	కొత్త భారతమ్మ భర్త కృష్ణరావు
83	46	పట్టా	మాగాణి	0.15	గుండ్రాతి సత్యంగౌడ్ తండ్రి చిన్నయ్య	గుండ్రాతి సత్యంగౌడ్ తండ్రి చిన్నయ్య
84	46	పట్టా	మాగాణి	0.10	ఎం. కోటేశ్వరస్వామి తండ్రి వీరభద్రయ్య	ఎం. కోటేశ్వరస్వామి తండ్రి వీరభద్రయ్య
85	59	పట్టా	మాగాణి	0.06	చండి బాలస్వామి తండ్రి బాలయ్య	చండి బాలస్వామి తండ్రి బాలయ్య
86	59	పట్టా	మాగాణి	0.06	కళావతమ్మ భర్త నారాయణ	కళావతమ్మ భర్త నారాయణ
87	49	పట్టా	మాగాణి	0.14	ఎం.డి.ఖాద్ర పాషా తండ్రి బస్‌మియా	ఎం.డి.ఖాద్ర పాషా తండ్రి బస్‌మియా
88	49	పట్టా	మాగాణి	0.04	Md ఖాజామైనుద్దీన్ తండ్రి బస్‌మియా	ఎం.డి.ఖాజామైనుద్దీన్ తండ్రి బస్‌మియా
89	49	పట్టా	మాగాణి	0.04	Md నిరంజన్ వలి తండ్రి బస్‌మియా	Md నిరంజన్ వలి తండ్రి బస్‌మియా
90	48	పట్టా	మాగాణి	0.25	Md మహమ్మద్‌బాబు తండ్రి పకీర్ హమద్	Md మహమ్మద్‌బాబు తండ్రి పకీర్ హమద్
91	50	పట్టా	మాగాణి	0.11	నకనమోని రాముడు తండ్రి బాలాపీరు	నకనమోని రాముడు తండ్రి బాలాపీరు
92	50	పట్టా	మాగాణి	0.11	నకనమోని వెంకటస్వామి తండ్రి లింగన్న	నకనమోని వెంకటస్వామి తండ్రి లింగన్న
93	50	పట్టా	మాగాణి	0.11	నకనమోని బాలయ్య తండ్రి లింగన్న	నకనమోని బాలయ్య తండ్రి లింగన్న
94	50	పట్టా	మాగాణి	0.60	కుందెల్ల లింగయ్య తండ్రి కిష్టయ్య	కుందెల్ల లింగయ్య తండ్రి కిష్టయ్య
95	51	పట్టా	మాగాణి	0.08	మొల్ల బాబు తండ్రి నసర్ హమద్	మొల్ల బాబు తండ్రి నసర్ హమద్
96	68	పట్టా	మాగాణి	0.10	శనపల్లి వెంకటస్వామి తండ్రి బాలాపీరు	శనపల్లి వెంకటస్వామి తండ్రి బాలాపీరు
97	68	పట్టా	మాగాణి	0.10	శనపల్లి శ్రీనివాసులు తండ్రి బాలాపీరు	శనపల్లి శ్రీనివాసులు తండ్రి బాలాపీరు
98	68	పట్టా	మాగాణి	0.20	నకనమోని వెంకటస్వామి తండ్రి నారాయణ	నకనమోని వెంకటస్వామి తండ్రి నారాయణ
99	71	పట్టా	మాగాణి	0.15	తెలుగు గంగయ్య తండ్రి	తెలుగు గంగయ్య తండ్రి
100	61	పట్టా	మాగాణి	0.25	కుందెల్ల నాగయ్య తండ్రి చుక్కలయ్య	కుందెల్ల నాగయ్య తండ్రి చుక్కలయ్య
101	61	పట్టా	మాగాణి	0.25	కుందెల్ల చిన్నయ్య తండ్రి చుక్కలయ్య	కుందెల్ల చిన్నయ్య తండ్రి చుక్కలయ్య
102	70	పట్టా	మాగాణి	0.25	జమ లాజర్ తండ్రి సాయన్న	జమ లాజర్ తండ్రి సాయన్న
103	70	పట్టా	మాగాణి	0.10	జమ సామెల్ తండ్రి బాలయ్య	జమ సామెల్ తండ్రి బాలయ్య
104	70	పట్టా	మాగాణి	0.20	జమ సుందర్ తండ్రి సిమోన్	జమ సుందర్ తండ్రి సిమోన్
105	70	పట్టా	మాగాణి	0.06	జమ బాలయ్య తండ్రి లక్ష్మయ్య	జమ బాలయ్య తండ్రి లక్ష్మయ్య
106	70	పట్టా	మాగాణి	0.06	జమ బిచన్న తండ్రి లక్ష్మయ్య	జమ బిచన్న తండ్రి లక్ష్మయ్య
107	70	పట్టా	మాగాణి	0.08	పాకనాటి బాలకిష్టమ్మ భర్త ఎర్రన్న	పాకనాటి బాలకిష్టమ్మ భర్త ఎర్రన్న
108	208	పట్టా	మెట్ట	1.35	దామోదర్‌గౌడ్ తండ్రి సిమన గౌడ్	దామోదర్‌గౌడ్ తండ్రి సిమన గౌడ్
109	207	పట్టా	మెట్ట	1.05	అమ్మపల్లి శివయ్య తండ్రి స్వామి	అమ్మపల్లి శివయ్య తండ్రి స్వామి
110	207	పట్టా	మెట్ట	1.10	పెబ్బేటి తిరుపతమ్మ భర్త రాముడు	పెబ్బేటి తిరుపతమ్మ భర్త రాముడు
111	207	పట్టా	మెట్ట	1.00	అమ్మపల్లి చిన్నరాముడు తండ్రి స్వామి	అమ్మపల్లి చిన్నరాముడు తండ్రి స్వామి
112	207	పట్టా	మెట్ట	0.30	పెబ్బేటి సువర్ణ భర్త బిచయ్య	పెబ్బేటి సువర్ణ భర్త బిచయ్య
113	230	పట్టా	మెట్ట	1.20	ఎం. ప్రకాశ్ తండ్రి జగన్నాథరావు	ఎం. ప్రకాశ్ తండ్రి జగన్నాథరావు
114	207	పట్టా	మెట్ట	1.00	మెకల (పెబ్బేటి) బిచన్న తండ్రి బాలయ్య	మెకల (పెబ్బేటి) బిచన్న తండ్రి బాలయ్య
115	207	పట్టా	మెట్ట	1.05	పెబ్బేటి రాముడు తండ్రి బాలయ్య	పెబ్బేటి రాముడు తండ్రి బాలయ్య
116	207	పట్టా	మెట్ట	0.30	కుమ్మరి శాంతమ్మ భర్త చిన్నయ్య	కుమ్మరి శాంతమ్మ భర్త చిన్నయ్య
117	230	పట్టా	మెట్ట	3.35	ఎం.మదన్ గోపాల్ తండ్రి జగన్నాథ్‌రావు	ఎం.మదన్ గోపాల్ తండ్రి జగన్నాథ్‌రావు
118	208	పట్టా	మెట్ట	1.10	అమ్మపల్లి చిన్నరాముడు తండ్రి స్వామి	అమ్మపల్లి చిన్నరాముడు తండ్రి స్వామి
119	230	పట్టా	మెట్ట	0.24	రాజమ్మ భర్త ఈశ్వరయ్య	రాజమ్మ భర్త ఈశ్వరయ్య
120	200	పట్టా	మెట్ట	1.20	పెబ్బేటి క్రిష్ణయ్య తండ్రి జంబులు	పెబ్బేటి క్రిష్ణయ్య తండ్రి జంబులు
121	231	పట్టా	మెట్ట	2.16	పెబ్బేటి కిష్టమ్మ భర్త మశన్న	పెబ్బేటి కిష్టమ్మ భర్త మశన్న
122	201	పట్టా	మెట్ట	0.30	పెబ్బేటి ఆంజనేయులు తండ్రి మశన్న	పెబ్బేటి ఆంజనేయులు తండ్రి మశన్న
123	201	పట్టా	మెట్ట	0.30	పెబ్బేటి రాజు తండ్రి మశన్న	పెబ్బేటి రాజు తండ్రి మశన్న
124	201	పట్టా	మెట్ట	0.24	పెబ్బేటి కృష్ణయ్య తండ్రి జంబులయ్య	పెబ్బేటి కృష్ణయ్య తండ్రి జంబులయ్య
125	199/203	పట్టా	మెట్ట	2.00	పెబ్బేటి బాలకిష్టయ్య తండ్రి జంబులయ్య	పెబ్బేటి బాల కిష్టయ్య తండ్రి జంబులయ్య
126	184	పట్టా	మెట్ట	1.04	వి. శారద భర్త కృష్ణయ్య	వి. శారద భర్త కృష్ణయ్య
127	184	పట్టా	మెట్ట	0.38	వి. రాధ భర్త అర్జున్	వి. రాధ భర్త అర్జున్
128	177	పట్టా	మెట్ట	1.11	పెబ్బేటి లక్ష్మణ తండ్రి ఈదన్న	పెబ్బేటి లక్ష్మణ తండ్రి ఈదన్న
129	215	పట్టా	మెట్ట	0.25	మొల్ల ఏసుబ్ తండ్రి బాబు	మొల్ల ఏసుబ్ తండ్రి బాబు
130	215	పట్టా	మెట్ట	0.25	పెబ్బేరి శ్రీనివాసులు తండ్రి రామస్వామి	పెబ్బేరి శ్రీనివాసులు తండ్రి రామస్వామి
131	215	పట్టా	మెట్ట	1.30	జింకల జంబులయ్య తండ్రి నాగయ్య	జింకల జంబులయ్య తండ్రి నాగయ్య
132	215	పట్టా	మెట్ట	0.25	బూసిగారి పెంటయ్య తండ్రి సంజన్న	బూసిగారి పెంటయ్య తండ్రి సంజన్న
133	215	పట్టా	మెట్ట	0.20	పెబ్బేటి రాముడు తండ్రి కర్రెన్న	పెబ్బేటి రాముడు తండ్రి కర్రెన్న
	ఎకరాలలో మొత్తం విస్తీర్ణం			77.34		

తెలంగాణ డొమెస్టిక్ అండ్ ఇండస్ట్రియల్ వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ (భూమిలో వినియోగదారు సేకరణ హక్కు) చట్టం 2015 (చట్టం నం.6 ఆఫ్ 2015) లోని సెక్షన్ 3 యొక్క సబ్ సెక్షన్ (1) & (2) ప్రొవిజన్ల క్రింద ఈ ప్రకటన చేయబడింది.

సేకరణకు ఆక్షేపణలు ఉన్నచో, సదరు చట్టంలోని సెక్షన్ 4 యొక్క సబ్ సెక్షన్ (1) & (2) క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా ప్రయోజనం గల వ్యక్తులచే దిగువ సంతకందారు సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/	సం/-	సం/-
అధీకృత అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి నాగర్ కర్నూలు	జాయింట్ కలెక్టర్ నాగర్ కర్నూలు	జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూలు

38,492 యూనిట్ల గొర్రెల పంపిణీ

- సమస్యలపై నేడు మంత్రివర్గ ఉప సంఘం భేటీ
- చేప పిల్లల పంపిణీపై అవగాహన సదస్సులు
- ప్రజాప్రతినిధులకు లేఖలు రాయనున్న తలసాని



హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 38,492 గొర్రెల యూనిట్ల పంపిణీ జరిగింది. ఈ మేరకు ప్రభుత్వ తాజా నివేదిక వెల్లడించింది. గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 20న ప్రారంభించిన సంగతి తెలిసిందే. యూనిట్‌కు 20 గొర్రెలు, ఒక పోతు చొప్పున ఈ ఏడాది 3.7 లక్షల యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయాలని సర్కారు లక్ష్యంగా ... ఈ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 3.7 లక్షల గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. కానీ పథకం ప్రారంభమైన 43 రోజుల్లో 38,492 యూనిట్ల మేరకే పంపిణీ జరిగింది. ఇలాగైతే.. మిగిలిన 8 నెలల్లో లక్ష్యాన్ని చేరుతామా అన్నది ప్రశ్నార్థకం. కాగా, గొర్రెలు, చేపల ...ఐకం అభివృద్ధిపై పశుసంవర్థక, మత్స్య శాఖల మంత్రి తలసాని నేతృత్వంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం భేటీ కానుంది. గొర్రెల పంపిణీలో ఏర్పడుతున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. మరోవైపు.. రాష్ట్రంలో చేపపిల్లల పంపిణీ విధివిధానాలు, అమలుపై ఆయా జిల్లాల్లోని రిజర్వాయర్ల వద్ద అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్లు, కలెక్టర్లు ఇతర ప్రజాప్రతినిధులకు లేఖలు రాయాలని మంత్రి తలసాని నిర్ణయించారు.

అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేయించండి

- హైకోర్టులో డీఎస్సీ-1998 అభ్యర్థుల పిటిషన్

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ-1998లో అనేక అక్రమాలు జరిగాయని ఉన్నతాధికారులు నిర్ధారించినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదంటూ వరంగల్ జిల్లాకు చెందిన వేణు, రవీందర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేయించి బాధ్యులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి గురువారం విచారించారు. 1998నాటి డీఎస్సీలో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసి, ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులకు అన్యాయం చేశారని పిటిషనర్ల తరఫున న్యాయవాది ఎన్ఎస్ అర్జున్‌కుమార్ వాదనలు వినిపించారు. సున్నా మార్కులు వచ్చినా ఇంటర్వ్యూకు పిలిచారని, ఇంటర్వ్యూలో నాలుగు మార్కులు వచ్చిన అభ్యర్థినీ ఎంపిక చేశారని నివేదించారు. కోర్టు ఆదేశాల మేరకు నాలుగు మార్కులు వచ్చిన అభ్యర్థిని ఎంపిక చేశామని చెబుతున్నా... కోర్టు తీర్పును మాత్రం చూపించడం లేదన్నారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి...ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను రెండు వారాల తర్వాతకు వాయిదా వేశారు.

ఎస్సీలుగా ఆరె కటికలపై ప్రతిపాదన: కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆరె కటిక, కటిక సామాజిక వర్గాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందని కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి విజయ్ సంప్లా వెల్లడించారు. ఈ మేరకు గురువారం రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ ఎంఏ ఖాన్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎస్సీ జాబితాలో చేర్చేందుకు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలు అర్హులని ఆయన పేర్కొన్నారు.

రోడ్ల కోసం తెలంగాణకు 338 కోట్లు: కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ రహదార్లను అభివృద్ధి చేసేందుకు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం (పీఎంజీఎస్‌వై) కింద ఈ ఏడాది తెలంగాణకు రూ.338.33 కోట్లు కేటాయించినట్లు కేంద్రం వెల్లడించింది. దీంట్లో రాష్ట్ర వాటా రూ.135.33 కోట్లు ఉంటుందని, ఈ పథకం నిధుల రూపంలో రాష్ట్రంలో రూ.467.73 కోట్లు ఉన్నాయని తెలిపింది. పీఎంజీఎస్‌వై కింద తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదనలు పంపాయా అనే ప్రశ్నను ఎంపీలు గుత్తా సుఖేందర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు.. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని స్పష్టం చేసింది.

'కాళేశ్వరం'.. 'విభజన' ప్రకారమేనా ?: గల్లా

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఉన్నాయా, విభజన చట్టం ప్రకారం అనుమతులున్నాయా అని ఏపీకి చెందిన టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ లోక్‌సభలో లేవనెత్తారు. దీనిపై కేంద్ర నీటి వనరుల శాఖ స్పందిస్తూ.. ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ(ఈఏసీ) ప్రతిపాదనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం పర్యావరణ అనుమతులు ఇచ్చినట్లు పేర్కొంది. విభజన చట్టానికి అనుగుణంగా ప్రాజెక్టు ఉందా ? లేదా? అనేది తేల్చేందుకు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిశీలిస్తుందని పేర్కొంది.

పన్ను కట్టే వారంతా సంఘటితం: గీతారెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): పన్నులు కడుతూ రాజకీయ చైతన్యం ఉన్నవారిని సంఘటితం చేసేందుకు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ)ను ఏర్పాటు చేసినట్టు ఆ విభాగం సౌత్‌జోన్ సమన్వయ కర్త గీతారెడ్డి వెల్లడించారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. దేశాభివృద్ధికి ఉపయోగపడే ఆలోచనలు చేసే వారి సూచన లు కూడా తీసుకుని కాంగ్రెస్ పార్టీ విధానాలను, మేనిఫెస్టోను రూపొందిస్తామన్నారు. ఏఐపీసీ చైర్మన్ శశిథరూర్ మాట్లాడుతూ.. చాలా కాలం కసరత్తు తర్వాతనే ఏఐపీసీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఇళ్లకు బయట అప్పు మాఫీ సంగతేంటి?

హైదరాబాద్, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): గృహ రుణాల మాఫీ.. రాష్ట్రంలో పేదవర్గాలకు సొంతిటి కలను నిజం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ సర్కారు ప్రారంభించిన ఈ పథకంపై ఆ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రుణభారం తీరని లబ్ధిదారులు ఎంతోమంది ఉన్నారు. తమకు పాక్షికంగానే రుణమాఫీ జరిగిందని వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం బ్యాంకుల నుంచి పేదలు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. మొత్తంగా రూ. 3,920 కోట్ల రుణాలను మాఫీ చేయడంతో 29లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలిగింది. అయితే.. చాలామంది తమ ఇళ్ల నిర్మాణానికి అయ్యే మొత్తంలో సగం రుణమే పొందారు.. మిగతా డబ్బుల కోసం బయట అప్పు చేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. దీంతో వారికి ఇంకా రుణభారం మిగిలే ఉంది. అలాంటి వారికి ప్రభుత్వం మిగిలిన రుణం ఇస్తుందా.. లేదా? అనే విషయంలో సందిగ్ధత నెలకొంది.

వీఓఏలకు 3వేల గౌరవ వేతనం

- ఏప్రిల్ నుంచే వర్తింపు.. ఉత్తర్వులు జారీ
- 18,936 మందికి ప్రయోజనం

హైదరాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్స్ (వీఓఏ)కు రూ.3వేల గౌరవ వేతనం అందనుంది. గత ఏప్రిల్ నుంచే గౌరవ వేతనం వర్తిస్తుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి వికాస్ రాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీని వల్ల మొత్తం 18,836 మంది వీఓఏలకు ప్రయోజనం చేకూరనుంది. గ్రామాల్లో మహిళా చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, సామాజిక రుగ్మతులు రూపుమాపడంలో వీఓఏలు కృషి చేస్తున్నారు. మరోవైపు ఉపాధి హామీ, హరితహారం వంటి కార్యక్రమాల్లోనూ వారు ముందుంటున్నారు. గౌరవ వేతనం చెల్లిస్తున్న నేపథ్యంలో వీఓఏలు ఇదే స్ఫూర్తితో వ్యవహరిస్తూ, మరింత బాధ్యతగా పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక ప్రకటనలో కోరారు.

ఆంధ్రజ్యోతి
స్పోర్ట్స్
నిజామాబాద్ శుక్రవారం 4 ఆగస్టు 2017

దక్షిణాఫ్రికా x ఇంగ్లండ్
నాలుగో టెస్టు - తొలి రోజు
మ.3.30 నుంచి
STAR SPORTS SELECT 1

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు
STAR SPORTS 2 — బెంగళూరు X తలైవాస్ రాత్రి 8.గం
maa movies — పుణె X ఢిల్లీ రాత్రి 9.గం


సురేఖ


సాకేత్

అర్జునకు సురేఖ, సాకేత్

● పుజారా, హర్మన్ కూడా ● ఖేల్ రత్నకు దేవేంద్ర, సర్దార్ ● సిఫారసు చేసిన కమిటీ

ఖేల్ రత్న సిఫారసులు:

దేవేంద్ర జఝూరియా (పారా అథ్లెట్), సర్దార్ సింగ్ (హాకీ).

అర్జున అవార్డుల సిఫారసులు:

వెన్నం జ్యోతి సురేఖ (ఆర్చరీ), సాకేత్ మైనేని (టెన్నిస్), కుష్బీర్ కౌర్ (అథ్లెటిక్స్), ఆరోకియా రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్‌బాల్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), చటేశ్వర్ పుజారా (క్రికెట్), ఒయినమ్ బెంబెం దేవి (ఫుట్‌బాల్), ఎస్ఎస్‌పీ చౌరాసియా (గోల్ఫ్), హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్), ఎస్‌వీ సునీల్ (హాకీ), జస్వీర్ సింగ్ (కబడ్డీ), పీఎన్ ప్రకాష్ (షూటింగ్), ఆంథోని అమల్‌రాజ్ (టేబుల్ టెన్నిస్), సత్యవర్త్ కడియాన్ (రెజ్లింగ్), మరియప్పన్ తంగవేలు (పారా అథ్లెట్), వరుణ్ భాటి (పారా అథ్లెట్).

న్యూఢిల్లీ: అర్జున అవార్డుల ప్రతిపాదనల్లో తెలుగు యువ ప్లేయర్లు తళుక్కుమన్నారు. ప్రముఖ టెన్నిస్ ఆటగాడు సాకేత్ మైనేని, ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుకు నామినేట్ అయ్యారు. 17 మంది క్రీడాకారుల పేర్లను రిటైర్డ్ జస్టిస్ సీకే టక్కర్ నేతృత్వంలోని అవార్డుల సెలెక్షన్ కమిటీ గురువారం క్రీడా మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసింది. టెస్ట్ క్రికెటర్ చటేశ్వర్ పుజారా, మహిళల వరల్డ్‌కప్ స్టార్ హర్మన్‌ప్రీత్ కౌర్, పారాలింపిక్స్ పతక విజేతలు మరియప్పన్ తంగవేలు, వరుణ్ భాటి, గోల్ఫర్ ఎస్ఎస్‌పీ చౌరాసియా, హాకీ ప్లేయర్ ఎస్‌వీ సునీల్‌లకు కూడా అర్జున అవార్డుల ప్రతిపాదిత జాబితాలో చోటు దక్కింది. డేవిస్ కప్ ప్లేయర్‌గా సాకేత్ గుర్తింపు సాధించాడు. 2014 ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియా మీర్జాతో కలసి సాకేత్ స్వర్ణం గెలిచాడు. విజయవాడకు చెందిన 21 ఏళ్ల జ్యోతి సురేఖ ఆర్చరీలో దూసుకుపోతోంది. 2016 దక్షిణాసియా క్రీడల్లో టీమ్ స్వర్ణంతోపాటు వ్యక్తిగత రజతం సాధించింది. 2015 ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో వ్యక్తిగత స్వర్ణం నెగ్గింది. అనేక జాతీయ, అంతర్జాతీయ టోర్నీల్లో సత్తాచాటింది. ఇక పుజారా గత ఏడాది ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు.

ఖేల్‌రత్నకు సర్దార్, దేవేంద్ర

క్రీడారంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక రాజీవ్ గాంధీ ఖేల్‌రత్నకు పారాలింపియన్ దేవేంద్ర జఝూరియా, భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్ పేర్లను రికమండ్ చేశారు. ఒక పారా అథ్లెట్‌ను ఖేల్‌రత్నకు సిఫారసు చేయడం ఇదే ప్రథమం. పారాలింపిక్స్‌లో జావెలిన్ త్రోలో తొలి స్వర్ణాన్ని సాధించిన దేవేంద్ర అవార్డు రేస్‌లో ముందున్నాడు.

ఖేల్ రత్నకు.. మిథాలీని మరిచిన బీసీసీఐ..!



న్యూఢిల్లీ: వరల్డ్‌కప్‌లో భారత మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా కెప్టెన్ మిథాలీ రాజ్ అద్భుత ప్రదర్శనతో భారత్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించింది. ఈ క్రమంలో వన్డేల్లో అత్యధికంగా ఆరు వేల పరుగుల మైలురాయిని చేరిన ఉమెన్ క్రికెటర్‌గానూ చరిత్ర సృష్టించింది. అయితే ఇంతటి ఘనతను సాధించిన మిథాలీ పేరును ప్రతిష్ఠాత్మక రాజీవ్ ఖేల్‌రత్న అవార్డుకు పంపడంలో బీసీసీఐ విఫలమైంది. డెడ్ లైన్ ఏప్రిల్ 30లోపు ప్రతిపాదిత పేర్లను పంపాలి. అర్జున అవార్డుల కోసం పుజరా, హర్మన్‌ప్రీత్ పేర్లను నామినేట్ చేసిన భారత బోర్డు.. మిథాలీని పట్టించుకోలేదని సమాచారం. అయితే ఆలస్యంగానైనా ప్రతిపాదనలు పంపే అవకాశం ఉన్నా.. అందుకు క్రీడా మంత్రి జోక్యం అవసరం. మరి బీసీసీఐ తన తప్పు దిద్దుకుంటుందా? వేచి చూడాలి..!

3
అతి తక్కువ ఇన్నింగ్స్‌ల్లో 4000 పరుగులు పూర్తి చేసిన భారత మూడో బ్యాట్స్‌మన్ పుజారా... రాహుల్ ద్రావిడ్ సరసన నిలిచాడు. వీరిద్దరూ 84 ఇన్నింగ్స్‌ల్లో ఈ మార్కు దాటారు. సునీల్ గవాస్కర్, సెహ్వాగ్ (81 ఇన్నింగ్స్‌లు) ముందున్నారు.

3/3
శ్రీలంకలో ఆడిన మూడు టెస్టుల్లో పుజారా మూడు సెంచరీలు చేశాడు. శ్రీలంకలో సచిన్ అత్యధికంగా ఐదు సెంచరీలు చేశాడు.

6
వరుసగా ఆరు ఇన్నింగ్స్‌ల్లో 50 పైచిలుకు పరుగులు చేసిన భారత మూడో బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్. గతంలో గుండప్ప విశ్వనాథ్, రాహుల్ ద్రావిడ్ మాత్రమే ఈ ఘనత సాధించారు.

బెట్ కాదు..వేట!

● ప్రాణాలు పోయినా ఆగని ఆట ● పల్లెకీ పాకిన బెట్టింగ్ భూతం

అమరావతి, విజయవాడ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్ రూపుమారింది. బెట్ 365.కామ్, బెట్‌వే, 888 స్పోర్ట్స్, లాడ్‌బ్రోక్స్, విలియమ్ హిల్ అండ్ స్కైబెట్ వంటి వెబ్‌సైట్లలో యువత జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నారు. విద్యార్థులే బెట్టింగ్ వెబ్‌సైట్లలో ఖాతాలు సృష్టించుకుని.. ఉంటారు.

మెయిన్ బుకీల కింద ఉండే సబ్ బుకీలు బోర్డును ఏర్పాటు చేసుకుంటారు. వీరు ఫోన్ చేయగానే బోర్డు వద్ద ఉన్న వ్యక్తి.. వివరాలు నమోదు చేసుకుంటాడు. కింది స్థాయిలో ఉన్న పంటర్స్, సబ్ బుకీలు, వారి కింద ఉండే బుకీలతో ఒప్పందాలు కుదుర్చుకొని బెట్టింగ్స్ కాస్తుంటారు. ఒప్పందాలు చేసుకొనేటప్పుడే కొంత డబ్బు డిపాజిట్ చేయించుకొని.. సంబంధాల కోసం సెల్‌ఫోన్ చేతికి ఇస్తారు. వాటితో పందెం కాస్తున్నారు. మ్యాచ్‌లో విన్నర్, లూజర్ టీమ్‌ల వైపు నిలిచి ఆడేది 'ఫ్యాన్సీ'. ఇందులో ఎక్కువగా పంటర్లు నష్ట పోతున్నారు. డబ్బులు పోగొట్టుకున్న యువత

యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పరుగులు, బంతులు, టాస్‌లు, వికెట్లు, క్యాచ్‌లు, ఫోర్లు, సిక్స్‌లు.. ఇలా అవకాశం ఉన్న అన్నింటిపైనా పందెం కాస్తున్నారు.

సర్వం ఆన్‌లైన్ లావాదేవీలే

ఒక ఓవర్‌లో బ్యాట్స్‌మన్ చేసే పరుగులపై పందెం కడితే ఎలా ఉంటుంది? బౌలర్ ఫలానా ఓవర్‌లో వికెట్ తీస్తాడని బెట్ పెడితే బాగుంటుందా? ఫీల్డర్ క్యాచ్ పడతాడని పందెం పెడితే మంచిదా? అన్న బెట్టింగ్ బాబుల ఈ సందేహాల నివృత్తికి బెట్ టిప్స్ లైవ్, క్రికెట్ బెట్ టిప్స్ తదితర యాప్‌లు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. వీటితోపాటు పేటీఎం, పేయూ, ఫ్రీచార్జ్ వంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని యువకులు చేతి చమురు వదల్చుకుంటున్నారు. అలాగే, ఏ రోజు ఏ ఆటపై పందెం కట్టాలి... ఏయే టిప్స్ ఉపయోగించి పందెం కట్టాలి.. ఎలా కట్టాలన్న విషయాలపై చర్చించుకోవడానికి వాట్స్ యాప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్‌లో గ్రూపులు సృష్టించుకుంటున్నారు.

'లైన్'లోకి ఇలా..

కిందిస్థాయిలో బెట్టింగ్ కట్టేవారిని పంటర్స్ అంటారు. ఆపైన సబ్ బుకీలు లేదంటే బోర్డ్స్ ఉంటాయి. వారిపైన మెయిన్ బుకీలు లేదంటే ట్రాన్స్‌ఫార్మర్స్



దొంగతనాల వైపు మళ్లడమో, ఆత్మహత్య చేసుకోవడమో జరుగుతోంది. ఇలా ప్రాణాలు పోగొట్టుకుంటున్నా.. యువత బెట్టింగ్ ఆట ఆపడం లేదు.

ఆ చివరినుంచి ఈ కొసకి..

ఒకనాడు ముంబాయి, దుబాయ్‌ల్లో వినిపించే ఈ తరహా బెట్టింగు వార్తలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలనూ ఊపేస్తున్నాయి. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో ఉండే చక్రవర్తి అనే వ్యక్తి ఏపీలోని కొన్ని జిల్లాల్లో బుకీలను ఏర్పాటు చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతూ వందల కోట్లకు పడగలెత్తినట్లు పోలీసులు చెబుతున్నారు. నిరోధించాల్సిన పోలీసులు మామూళ్ల మత్తులో చూసీచూడనట్టు పోతున్నారని చెబుతున్నారు.

బెట్టింగ్ కింగ్ కృష్ణసింగ్ అరెస్ట్

● మరో 114 మంది బుకీలు, పంటర్లు, ఫైనాన్షియర్లు కూడా
● రూ.44 లక్షలు, భారీగా బంగారం స్వాధీనం
● బెట్టింగ్‌రాయుళ్ల వద్ద లభ్యమైన గంజాయి


కృష్ణసింగ్


నెల్లూరు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్ కింగ్ కృష్ణసింగ్‌ను అరెస్ట్ చేసినట్టు నెల్లూరు ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ప్రకటించారు. అతడితోపాటు మరో 114 మందిని అరెస్ట్ చేసినట్టు గురువారం నెల్లూరులో విలేకరులకు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో 9 మందిని జాతీయ బుకీలుగా గుర్తించామన్నారు. మరో 21 మంది సబ్ బుకీలుగా వ్యవహరిస్తున్నట్టు చెప్పారు. వీరితోపాటు 85 మంది పంటర్లు, ఫైనాన్షియర్లను కూడా అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. వారి నుంచి మూడు కార్లు, రూ.44.24 లక్షలు, 220 గ్రాముల బంగారం, 96 సెల్‌ఫోన్లు, పది ల్యాప్‌టాప్‌లు, మూడు కమ్యూనికేటర్లు, ఒక టీవీ, మరో ఎల్ఈడీ, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కొందరు పోలీసు అధికారులు వీరికి సహకరించారని ఆరోపణలు రావడంతో గూడూరు డీఎస్పీ శ్రీనివాస్, నెల్లూరు నగర డీఎస్పీ వెంకటరాముడుతోపాటు నెల్లూరు నగర సీఐలు కరీం, రామకృష్ణారెడ్డిని వీఆర్‌కు పంపామన్నారు.

పాక్, ఇంగ్లండ్‌ల్లో విజయాలు మరిచావా ?



న్యూఢిల్లీ: కోహ్లీ సారథ్యంలోని టీమిండియాకు గతంలోని ఏ భారత జట్లూ సాటిరావన్న కోచ్ రవిశాస్త్రి వ్యాఖ్యను మాజీ కెప్టెన్ గంగూలీ తిప్పికొట్టాడు. పాకిస్థాన్, ఇంగ్లండ్‌ల్లో భారత్ విజయాలను మరిచిపోయావా.. అని ప్రశ్నించాడు. '15 ఏళ్లలో తొలిసారి పాక్‌ను వారి దేశంలో, 2002లో ఇంగ్లండ్‌లో ఆ జట్టును ఓడించిన విషయాన్ని మరిచినట్టున్నావు. కానీ, నేను జట్లను పోల్చిచూసే విషయాల్లోకి వెళ్లదలుచుకోలేదు' అన్నాడు. '2019 వరకూ శాస్త్రికి బాధ్యతలు అప్పజెప్పాం. ప్రపంచకప్‌ను తిరిగి తీసుకురాగలిగితే ఆ పదవికి అతడు న్యాయం చేసినట్టే. ఆల్ ద బెస్ట్' అని గంగూలీ అన్నాడు.

అసలే టెస్టు క్రికెట్.. ఆడుతోంది కెరీర్‌లో 50వ మ్యాచ్..! పైగా సూపర్ ఫామ్‌లో ఉన్నాడు..! దానికితోడు తన పేరును అర్జున అవార్డుకు సిఫారసు చేసిన ఉత్సాహం..! ఇక టెస్ట్ స్పెషలిస్ట్ చటేశ్వర్ పుజారా ఆగుతాడా..! పరుగుల దాహంతో రగిలిపోతున్న వాడిలా రెచ్చిపోయాడు..! శ్రీలంకతో తొలి టెస్టులో సూపర్ సెంచరీతో అలరించిన పుజారా రెండో మ్యాచ్‌లోనూ శతకాభివాదం చేశాడు..! శ్రీలంక గడ్డపై ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ సెంచరీల మోత మోగించి అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో టెస్టుల్లో 4 వేల పరుగుల మైలురాయిని కూడా చేరుకున్నాడు. పుజారాకు తోడు అజింక్యా రహానె కూడా శతక విన్యాసం చేయడంతో లంకతో రెండో టెస్టు తొలిరోజు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత్ సిరీస్ విజయానికి గట్టి పునాది వేసుకుంది.


రహానె (103 బ్యాటింగ్)
పుజారా (128 బ్యాటింగ్)

శతకాభివాదం!

● పుజారా, రహానె సెంచరీలు
● తొలి ఇన్నింగ్స్ 344/3
● శ్రీలంకతో రెండో టెస్టు

కొలంబో: టీమిండియా మిస్టర్ డిపెండబుల్ చటేశ్వర్ పుజారా (225 బంతుల్లో 10 ఫోర్లు, సిక్సర్‌తో 128 బ్యాటింగ్) అజేయ సెంచరీతో తన 50వ టెస్టును చిరస్మరణీయంగా మార్చుకున్నాడు. అజింక్యా రహానె (168 బంతుల్లో 12 ఫోర్లతో 103 బ్యాటింగ్) కూడా శతకంతో అలరించడంతో ఆతిథ్య శ్రీలంకతో రెండో టెస్టులోనూ భారత్ భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇక్కడి సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో గురువారం మొదలైన రెండో టెస్టులో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తొలిరోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు కోల్పోయి 344 పరుగులు సాధించింది. యువ ఓపెనర్ కేఎల్ రాహుల్ (57) అర్ధ సెంచరీతో రాణించాడు. శిఖర్ ధవన్ (35) శుభారంభాన్ని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. కెప్టెన్ విరాట్ కోహ్లీ (13) మాత్రం నిరాశపరిచాడు. సొగసైన ఆటతీరుతో శతకాభివాదం చేసిన పుజారా, రహానె క్రీజులో ఉన్నారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు అజేయంగా 211 పరుగులు జోడించారు.

ధవన్, రాహుల్ మెరుపులు

టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు మెరుపు ఆరంభం దక్కింది. గత మ్యాచ్‌లో భారీ శతకంతో చెలరేగిన శిఖర్ ధవన్.. జ్వరం నుంచి కోలుకొని జట్టులోకొచ్చిన లోకేశ్ రాహుల్‌తో కలిసి ధాటిగా బ్యాటింగ్ చేశాడు. ఈ ఇద్దరి జోరుకు 8.2 ఓవర్లలోనే భారత్ స్కోరు 50 పరుగులు దాటింది. కానీ, భారీ ఇన్నింగ్స్ ఆడేలా కనిపించిన ధవన్‌ను దిల్‌రువాన్ పెరీర అవుట్ చేశాడు. పెరీర వేసిన ఇన్నింగ్స్ 11వ ఓవర్లో ధవన్ ఎల్బీగా వెనుదిరిగాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇచ్చినా.. లంక రివ్యూ కోరి నెగ్గింది. ఈ దశలో వన్‌డౌన్‌లో వచ్చిన పుజారాతో కలిసి రాహుల్ పరుగుల వేట కొనసాగించాడు. అతను 72 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. భారత్ 101/1 స్కోరుతో లంచ్‌కు వెళ్లింది.

పుజారా, రహానె జోరు

లంచ్ అనంతరం భారత్ తడబడింది. విరామం తర్వాత మూడో ఓవర్లోనే పుజారాతో సమన్వయ లోపంతో రాహుల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. కోహ్లీ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. హెరాత్ ఆఫ్ స్టంప్‌నకు దూరంగా వేసిన బంతిని వెంటాడి స్లిప్‌లో మాథ్యూస్‌కు చిక్కాడు. వెంటవెంటనే రెండు వికెట్లు కోల్పోవడంతో భారత్ 133/3తో కష్టాల్లో పడినట్టు కనిపించింది. అయితే.. అప్పటికే క్రీజులో పాతుకుపోయిన పుజారా లంకకు పైచేయి సాధించే అవకాశం ఇవ్వలేదు. రహానెతో కలిసి ఇన్నింగ్స్ బాధ్యతను భుజాన వేసుకున్నాడు. దాంతో, ఆతిథ్య జట్టు కోలుకొని 238/3 స్కోరుతో టీ బ్రేక్‌కు వెళ్లింది. టీ నుంచి వచ్చిన తర్వాత రహానె చకచకా పరుగులు రాబట్టాడు. మరోవైపు పుష్పకుమార వేసిన 68వ ఓవర్లో డబుల్ తీసిన పుజారా టెస్టు క్రికెట్‌లో 13వ శతకం సాధించాడు. ఆపై ఇద్దరూ లంక బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. రహానె కూడా హెరాత్ వేసిన 86వ ఓవర్లో సింగిల్ తీసి కెరీర్‌లో తొమ్మిదో సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

స్కోరుబోర్డు


భారత్ తొలి ఇన్నింగ్స్: ధవన్ (ఎల్బీ) దిల్‌రువాన్ పెరీర 35, కేఎల్ రాహుల్ (రనౌట్) 57, పుజారా (నాటౌట్) 128, కోహ్లీ (సి) మాథ్యూస్ (బి) హెరాత్ 13, రహానె (నాటౌట్) 103; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 90 ఓవర్లలో 344/3; వికెట్లపతనం:** 1-56, 2-109, 3-133; **బౌలింగ్:** ప్రదీప్ 17.4-2-63-0, హెరాత్ 24-3-83-1, కరుణరత్నె 3-0-10-0, దిల్‌రువాన్ పెరీర 18-2-68-1, పుష్పకుమార 19.2-0-82-0, డిసిల్వ 8-0-31-0.

టైటాన్స్ పాంచ్ ఫట్‌కా..

● ఐదోసారి ఓడిన తెలుగు జట్టు
● 43-36తో మళ్లీ గెలిచిన పట్నా


టైటాన్స్ రైడర్‌ను టాకిల్ చేస్తున్న పట్నా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): ఈసారి టైటిల్ వదలేదిలేదంటూ బరిలోకి దిగిన తెలుగు టైటాన్స్ అత్యంత పేలవ ప్రదర్శనతో వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ పరాజయం మూటగట్టుకుంది. రెండు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్ చేతిలో రెండోసారి ఓడిపోయి హైదరాబాద్ అంచె పోటీలకు నిరాశగా వీడ్కోలు పలికింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో పట్నా 43-36తో టైటాన్స్‌ను చిత్తు చేసింది. తమ ఆరంభ మ్యాచ్‌లో తెలుగు జట్టును ఓడించిన పట్నా రెండోసారి కూడా పైచేయి సాధించింది. కెప్టెన్ పర్‌దీప్ నార్వల్ (12), మోను గోయత్ (10) రైడింగ్‌లో చెలరేగిపోగా.. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో పట్నా ఉడుంపట్టు పట్టింది. మళ్లీ రాహుల్ చౌదరిపైనే ఎక్కువ ఆధారపడడంతో పాటు డిఫెన్స్‌లో తేలిపోయిన టైటాన్స్ చిత్తయింది. రాహుల్ (12), రాకేశ్ కుమార్ (6), నిలేష్ (4), రక్షిత్ (4) మెరిసినా.. సమన్వయం లేని టాకిల్స్‌తో ఆతిథ్య జట్టు చేజేతులా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు ఆలౌటైన రాహుల్‌సేన.. ప్రత్యర్థిని ఒకసారి ఆలౌట్ చేసింది. జోన్-బి ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఒకే ఒక విజయంతో టైటాన్స్ 8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. పట్నా రెండు విజయాలతో (10) అగ్రస్థానంలో ఉంది. కాగా.. శుక్రవారం నుంచి నాగపూర్ వేదికగా పోటీలు జరగనున్నాయి.



విభిన్న భాషలు మన సంపద

"దేశంలో అద్భుతమైన భాషాపరమైన వైవిధ్యాలు ఉన్నా.. భారతీయులు ఆ దిశగా పరిశోధనల్లో వెనుకబడి ఉండటం బాధాకరం. సీజర్, చామ్‌స్కీ గురించి బాగా తెలిసిన విద్యావేత్తలు.. అదేస్థాయి మేధోసంపత్తి కలిగిన పాణిని, బర్తృహరి, ఆనందవర్ధన్, అభినవ గుప్త సిద్ధాంతాలను పట్టించుకోవడం లేదు. భాషాసిద్ధాంతాల రూపంలో అంతులేని సంపద ఉన్నా.. వలసదేశాలకు సంబంధించిన పరిమితమైన విషయాల చుట్టూ పరుగులు పెడుతున్నారు. దేశంలోని భాషాపరమైన భిన్నత్వాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకున్నప్పుడే భారీస్థాయిలో ఉపాధి, వ్యాపార అవకాశాలు సిద్ధిస్తాయి"

-మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (భారత ప్రజల భాషాపరమైన సర్వే (పీఎల్ఎస్ఐ) కార్యక్రమంలో మాట్లాడుతూ)

50 ఏళ్లలో 400 భాషలు కనుమరుగు

- భారత్‌లో వేగంగా అంతరిస్తున్న గిరిజన భాషలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: మన దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు మాట్లాడుతున్న భాషలు వేగంగా కనుమరుగవుతున్నాయి. ఇప్పుడు మాట్లాడుతున్న భాషల్లో సగానికి పైగా 50 ఏళ్లలో కనుమరుగయ్యే ప్రమాదముంది. భారత ప్రజల భాషలపై జరిపిన సర్వే(పీఎస్ఎల్ఐ)లో ఈ విషయం వెల్లడైంది. సర్వేకు నేతృత్వం వహించిన జీఎన్ దేవి చెప్పిన వివరాల ప్రకారం.. '130 కోట్ల మంది భారతీయులు 780 భాషలు మాట్లాడుతున్నారు. అందులో 400 భాషలు 50 ఏళ్లలో కనుమరుగవుతాయి. ఇప్పటికే గత 50 ఏళ్లలో 250 భాషలు కనుమరుగయ్యాయి. ఒక్కో భాష కనుమరుగయ్యే కొద్దీ సంబంధిత సంస్కృతి కూడా అంతమవుతుంది.' అన్నారు. బిహార్‌లోని తూర్పు ప్రాంతంలో గిరిజనులు మాట్లాడుతున్న మైథిలి అనే భాషకు వెయ్యి ఏళ్ల చరిత్ర ఉంది. ఇలాంటి మరెన్నో గిరిజన భాషలు దేశంలోని ఏదో ఓ మూల మాట్లాడుతూనే ఉన్నారు. వీటిని క్రోడీకరించి దేశ సంస్కృతి, వైవిధ్యాన్ని కాపాడేందుకు మేధావులు, ఉపాధ్యాయులు నడుం బిగించారు. 6 వేల భాషలపై 2025 నాటికి ఓ డాక్యుమెంట్‌ను రూపొందిస్తామని దేవి తెలిపారు.



నియంతృత్వ పాలనతోనే పాక్‌కు మేలు

దేశంలో ప్రజా ప్రభుత్వాల పాలన గాడితప్పిన ప్రతిసారి నియంతలు, మిలటరీ పాలకులు దాన్ని పట్టాలెక్కించారు. దేశంలో మిలటరీ పాలన నెలకొన్నప్పుడలా పాకిస్థాన్ అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది ప్రజలు కూడా తమ సమృద్ధి, దేశాభివృద్ధినే కోరుకుంటారు తప్ప.. దేశంలో నడుస్తోంది రాచరికమా.. మిలటరీ పాలననా.. నియంతృత్వ ప్రభుత్వమా.. అనేవి పట్టించుకోరు. 1999లో కూడా ప్రజల అభీష్టం మేరకే నేను తిరుగుబాటుతో అధికారాన్ని చేజిక్కించుకున్నా"

-పర్వేజ్ ముషారఫ్ పాక్ మాజీ నియంత

చంపేసే వడగాలి

2100 నాటికి దక్షిణాసియాలో 150 కోట్ల మందిపై ప్రభావం

- మనుగడ సాగించలేనంత ఉష్ణోగ్రతలు
- ఎంఐటీ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి
- 2050కి 5.3 కోట్ల మందిలో ప్రొటీన్ లోపం



వాషింగ్టన్, ఆగస్టు 3: పర్యావరణ మార్పుల వల్ల పెరుగుతున్న భూతాపంతో భారతదేశానికి పెనుముప్పు ముంచుకొస్తోంది! రాగల కొన్ని దశాబ్దాల్లో ప్రాణాంతక వడగాలులు దక్షిణాసియాలోని దాదాపు 150 కోట్ల మంది ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాల ప్రజలు.. ఈ శతాబ్దాంతానికి అంటే 2100 నాటికి భరించలేనంత, మనుగడ సైతం సాగించలేనంత తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలను, ఆహార సంక్షోభాన్ని ఎదుర్కోనున్నారు. మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా) పరిశోధకుల అధ్యయనంలో ఈ ఆందోళనకర విషయాలు వెల్లడయ్యాయి. అయితే.. ఇప్పటికీ సమయం మించిపోలేదని, భూతాపాన్ని తగ్గించడానికి అవసరమైన చర్యలను చేపడితే ఆ పెనుముప్పు నుంచి తప్పించుకోవచ్చని ఎంఐటీ పరిశోధకులు పేర్కొన్నారు. కర్బన ఉద్గారాలను వీలైనంత తక్కువస్థాయికి తగ్గించుకోలేకపోతే కొన్ని దశాబ్దాల వ్యవధిలోనే వేడిగాలులు గంగ, సింధు రివర్ బేసిన్లపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా.. ఈ వేడిగాలుల ప్రభావం ఉత్తర భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దక్షిణ భాగంపై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా.. రానున్న కొన్ని దశాబ్దాల్లో వేడిగాలుల ముప్పును ఎదుర్కొనే ప్రాంతంగా ఉత్తరభారతదేశం రెండోస్థానంలో ఉండగా, పర్షియన్ గల్ఫ్ మొదటిస్థానంలో, తూర్పు చైనా మూడోస్థానంలో ఉన్నట్టు అధ్యయన నివేదికలో పేరొన్నారు.

ఎందుకంత ఆందోళన..

వడగాలులు మనకేం కొత్త కాదు. కానీ, తట్టుకోలేనంత.. మనుగడ సాగించలేనంత వడగాలులంటే ఎలా ఉంటాయి? దీన్ని ఎంఐటీ శాస్త్రజ్ఞులు ఎలా నిర్ధారించారు? ఏ అంచనాతో ఈ నిర్ణయానికి వచ్చారు? అంటే.. 'వెట్-బల్బ్ టెంపరేచర్' విధానంలో వారు ఈ అంచనాలు రూపొందించారు. థర్మామీటర్‌తో సాధారణంగా ఉష్ణోగ్రతను కొలిస్తే దాన్ని డ్రై-బల్బ్ టెంపరేచర్ అంటారు. అదే థర్మామీటర్ పైభాగంలో ఉండే బల్బుకు తడివస్త్రాన్ని చుట్టి ఉష్ణోగ్రతను కొలిస్తే దాన్ని వెట్‌బల్బ్ టెంపరేచర్ అంటారు. డ్రై-బల్బ్ ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు చేరినా మనకు ప్రమాదం ఉండదుగానీ.. వెట్-బల్బ్ టెంపరేచర్ 35 డిగ్రీలకు చేరితే మాత్రం ప్రాణాలకు ముప్పే. ఆ వేడిలో మనిషి 6 గంటలు కూడా బతకలేడు. గతంలో నిర్వహించిన అధ్యయనాల్లో భూగోళం మొత్తమ్మీదా.. వెట్-బల్బ్ టెంపరేచర్ 31 డిగ్రీలకు మించిన సందర్భాలు అరుదు. కానీ, 2015లో నిర్వహించిన అధ్యయనంలో పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో వెట్-బల్బ్ ఉష్ణోగ్రత దాదాపు 35 డిగ్రీలకు చేరింది. 2015 వేసవిలో దక్షిణాసియా చరిత్రలోనే అత్యంత ప్రాణాంతక వేడిగాలులు వీచాయి. వాటితో పాక్, భారత్‌లో 3500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2100 నాటికి భారత్, చైనాలో వెట్-బల్బ్ ఉష్ణోగ్రత సగటు 31 నుంచి 34.02 డిగ్రీలకు పెరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌లో కొన్ని ప్రాంతాల ప్రజలు 32 డిగ్రీల వెట్-బల్బ్ ఉష్ణోగ్రతలకు గురవుతున్నట్టు తెలిపారు. 2100 నాటికి ఇది మరింత పెరిగి 70 శాతం మంది ప్రజలు ఆ స్థాయి ఉష్ణోగ్రతలకు.. 2 శాతం ప్రజలు 35 డిగ్రీల (వెట్-బల్బ్) వేడికి గురవుతారని, ఈ వేడిగాలుల వల్ల వ్యవసాయ ఉత్పత్తి కూడా తగ్గి ఆహార సంక్షోభం వస్తుందని హెచ్చరించారు. మరోవైపు.. భూతాపం వల్ల 2050 నాటికి 5.3 కోట్ల మంది భారతీయులు ప్రొటీన్ లోపంతో బాధపడతారని మరో అధ్యయనంలో తేలింది.



నిరశనలో మురుగన్

మితాహారం.. సాధువు వేషం.. ప్రాణ పరిత్యాగ యత్నం

చెన్నై, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న మురుగన్.. ప్రాణ పరిత్యాగానికి సన్నద్ధం అవుతున్నాడు. రోజులో ఒక్కపూట మాత్రమే పండ్లు తీసుకుంటూ శరీరాన్ని శుష్కింప చేసుకుంటున్నాడు. ఏడాదికాలంగా గెడ్డం పెంచి, కాషాయ దుస్తులు ధరించి సాధువులా కనిపిస్తున్నాడు. కాగా, తమను చెన్నైలోని పుళల్ జైలుకు తరలించాలని నళిని, మురుగన్ దంపతులు పెట్టుకొన్న దరఖాస్తును అధికారులు తిరస్కరించారు. దీంతో తన కుమార్తె వివాహం జరిపేందుకు ఆరు నెలలపాటు పెరోల్ కావాలని నళిని కోరారు. మురుగన్ మాత్రం తనను జైలు నుంచి విడుదల చేయాలని, లేనిపక్షంలో సజీవ సమాధికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాడు. ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తూ ఆగస్టు 18 వరకు రోజుకు ఒక్కపూట మాత్రమే పండ్లు తీసుకుంటానని, ఆతర్వాత జైల్లోనే సజీవ సమాధి అవుతానని ప్రకటించాడు. ఆమేరకు అతను రోజుకు ఒక్కపూట పండ్లు తీసుకుంటున్నట్లు జైలు వర్గాలు తెలిపాయి.

ఆర్మీ అధికారులపై అమ్మాయిల వల

- ఉర్దూ గజల్స్‌తో ఉచ్చు..ఇంగ్లిష్‌తో ట్రాప్‌లోకి
- మన రక్షణ రహస్యాలకోసం అమ్మాయిల ఎర
- పాక్, చైనా నిఘా సంస్థల ఎత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : మృదువుగా గొంతు, నదురుగా అమ్మాయి! నచ్చి ముందుకెళితే ఉచ్చులో పడిపోయినట్టే! దేశ రక్షణ రహస్యాలు చేజారిపోయినట్టే! మన సైనిక అధికారులకు వలలు వేయడానికి పాకిస్థాన్, చైనా నిఘా సంస్థలు వేస్తున్న ఎత్తులివి! వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని రక్షణ శాఖ.. తన విభాగాలకు ఉత్తర్వులు జారీ చేసినట్టు ఓ జాతీయ ఇంగ్లిస్ మ్యాగజైన్ కథనం ప్రచురించింది. ఈ కథనం ప్రకారం, ఉర్దూ, ఇంగ్లిష్ బాగా మాట్లాడగలిగిన అమ్మాయిలు.. వాట్సప్, ఫేస్‌బుక్‌ల ద్వారా భారత ఆర్మీ అధికారులతో పరిచయం పెట్టుకొంటారు. ఉర్దూ గజల్స్, హిందీ గీతాలు, ఇంగ్లిష్ కవితలను పోస్టు చేయడంద్వారా మానసికంగా దగ్గర అవుతారు. చిన్నగా ఫోన్ సంభాషణలలోకి దించుతారు. 'కట్టుకుపోయేంత డబ్బుంది. అందం ఉంది. మొగుడే సరిగా లేడు. రోజంతా ఒంటరితనం భరించలేకపోతున్నాను" అంటూ సానుభూతిని సంపాదిస్తారు. కొద్దిరోజుల తరువాత 'కలుద్దాం వస్తావా' అంటూ హోటల్‌కు పిలుస్తారు. చొరవతో పక్కన కూర్చొని, లైంగికంగా రెచ్చగొడతారు. ఆ దృశ్యాలను రికార్డు చేస్తారు. ఇలా చాలాసార్లు జరిగాక, వాటిని చూపించి బెదిరింపులకు దిగుతారు. చిన్నగా దేశ రక్షణ రహస్యాలను రాబట్టడం మొదలుపెడతారని రక్షణ శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. చైనా తయారీ స్మార్టుఫోన్లను వాడుతున్న ఆర్మీ అధికారులు..దాదాపుగా ఆ దేశ నిఘా నీడలో ఉన్నట్టేనని హెచ్చరించింది.

రైలును హైజాక్ చేసిన నక్సల్స్

- బిహార్‌లో గార్డు అపహరణ... రైళ్ల రాకపోకల నిలిపివేత

పాట్నా, ఆగస్టు 3: మావోయిస్టుల హింసాత్మక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయంటూ రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్సరాస్ ఆహిర్ బుధవారం ప్రకటించిన కొద్ది గంటల వ్యవధిలోనే బిహార్‌లో నక్సల్స్ మరో దారుణానికి తెగబడ్డారు. ప్రయాణికులతో వెళ్తున్న దనాపూర్-దుర్గ్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేశారు. విధుల్లో ఉన్న గార్డును అపహరించారు. లఖిసరాయ్ జిల్లాలోని భలూయి స్టేషన్‌కు సమీపంలో గురువారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రైలును హైజాక్ చేసిన కాసేపటికే సమీపంలోని ఒక మొబైల్ టవర్‌ను పేల్చేశారు. ఈ సందర్భంగా షాహిద్ జితేంద్ర స్టాప్ వద్ద సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 207 కోబ్రా బెటాలియన్, నక్సల్స్ మధ్య కొద్దిసేపు కాల్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో వారు గార్డును అక్కడే వదిలేసి సమీపంలోని అడవుల్లోకి పారిపోయినట్లు అధికారులు వెల్లడించారు. తాజా ఘటనతో పాట్నా-హౌరా మార్గంలో గురువారం ఉదయం 7గంటల వరకూ రైళ్ల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడ్డాయని, రైళ్ల రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయని రైల్వే అధికారులు ప్రకటించారు. కాగా, పారిపోయిన మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

ఇంగ్లిష్ వస్తేనే అమెరికాకు

- పాయింట్ల ఆధారంగా గ్రీన్‌కార్డు
- అమెరికాలో కొత్త వలస బిల్లు
- పూర్తిగా సమర్థించిన ట్రంప్



వాషింగ్టన్, ఆగస్టు 3: అమెరికాలో వలస విధానం మారబోతోంది! విదేశాల నుంచి ఇక్కడకు వలస వచ్చేవారికి తప్పనిసరిగా ఇంగ్లిష్ భాష తెలిసి ఉండాలని తీరాలని ప్రతిపాదిస్తూ ప్రతిభ ఆధారిత వలస బిల్లు సిద్ధమైంది. దీనిని కాంగ్రెస్ ఉభయసభలు ఆమోదిస్తే.. ఆంగ్ల భాషా ప్రావీణ్యం, ఉన్నత విద్య, అధిక వేతన ఉపాధి అవకాశాలు, వయసు ప్రాతిపదికలుగా పాయింట్ల ఆధారంగా గ్రీన్‌కార్డులు మంజూరవుతాయి. ఈ బిల్లుకు 'పటిష్ఠ ఉపాధికి అమెరికా వలస విధానం సంస్కరణ చట్టం-రెయిజ్ యాక్ట్)గా పేరుపెట్టారు. దీనివల్ల చట్టబద్ధంగా దేశంలోకి వచ్చే వలసదారుల సంఖ్య సగానికి తగ్గిపోతుందని ఈ బిల్లు రూపకర్తలైన సెనేటర్లు టామ్ కాటన్, డేవిడ్ పెర్డూ బుధవారం వెల్లడించారు. దీనిని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా సమర్థించారు. 'ఇతర దేశాలకు చెందినవారికి అమెరికన్ గ్రీన్‌కార్డులు మంజూరు చేసే ప్రక్రియ మారిపోతుంది. ఈ గ్రీన్‌కార్డులు శాశ్వత నివాసం, అధికారిక ఉపాధి కల్పించడమే గాక.. శాశ్వత పౌరసత్వాన్ని అందిస్తాయి' అని తెలిపారు. అటార్నీ జనరల్ జెఫ్ సెషన్స్ కూడా ఈ బిల్లును గట్టిగా సమర్థించారు. కాగా, జాతీయ భద్రతా మండలిలో నిఘా డైరెక్టర్‌గా ఉన్న ఎజ్రా కొహెన్-వాత్నిక్‌ను ట్రంప్ తొలగించారు.

2వేల కోట్ల అక్రమాస్తులు!

- కర్ణాటక మంత్రిపై బిగుస్తున్న ఉచ్చు
- రెండో రోజు 60 చోట్ల ఐటీ సోదాలు
- ఈడీ కేసుతో కొత్త చిక్కులు



బెంగళూరు శివారులోని ఈగిల్టన్ రిసార్టులో గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

బెంగళూరు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం క్యాంప్ నిర్వహిస్తున్న కర్ణాటక మంత్రి డి.కె.శివకుమార్ మరిన్ని ఇబ్బందుల్లో కూరుకుపోయారు. రెండ్రోజులుగా ఐటీ సోదాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కొరడా ఝుళిపించింది. ఆయనపై గురువారం ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. శివకుమార్ దాదాపు 2వేల కోట్ల మేర అక్రమాస్తులు పోగేసుకున్నట్లు ఈడీ గుర్తించినట్లు తెలిసింది. ఇంకోవైపు.. గురువారం మంత్రి, ఆయన సోదరి, మామ, బంధుమిత్రులు, అనుచరుల నివాసాల్లో కనీసం 60 చోట్ల ఐటీ సోదాలు జరిగాయి. హసన్ జిల్లాలో శివకుమార్ ముఖ్య అనుచరుడు సచిన్ నారాయణ నివాసాల నుంచి కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కొన్ని లాకర్లను తెరవడంతో అక్రమాస్తుల డాక్యుమెంట్లు బయటపడినట్లు సమాచారం. పాత నోట్లు కూడా పెద్ద సంఖ్యలో పట్టుబడడంతో మంత్రి, ఆయన అనుచరులకు రద్దయిన నోట్ల మార్పిడితో సంబంధం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. ఇదిలాఉండగా.. ఐటీ అధికారులు నిబంధనలు పాటించకుండా దాడులు జరిపారని ఆ రాష్ట్ర సీఎస్ కేంద్రంకు లేఖ రాశారు. రాష్ట్ర పోలీసులను కాదని, సీఆర్‌పీఎఫ్ భద్రత తీసుకోవడం ద్వారా పోలీసులను అవమానించారని నిరసన తెలిపారు. మరోవైపు... 'దెబ్బకు దెబ్బ' అన్నట్లుగా కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 17 మంది బీజేపీ నేతలపై ఉన్న పాత కేసులను తిరగదోడుతున్నట్లు సమాచారం. సీఎం సిద్ధరామయ్య తన తన అధికార నివాసంలో దాదాపు 2 గంటల పాటు ఏసీబీ అధికారులతో రహస్య సమాలోచనలు జరిపారు.

తిరుమల చూపరా?

- కొడగు కొండల్లో తిప్పరా?.. గుజరాత్ ఎమ్మెల్యేల గుర్రు

బెంగళూరు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వారు గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. మొత్తం 43 మంది.. రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అహ్మద్ పటేల్‌కు ఓటేయకుండా బీజేపీ తన్నుకుపోతుందన్న భయంతో పార్టీ అధిష్ఠానం వీరిని బెంగళూరు శివారులోని ఈగిల్టన్ రిసార్టులో ఉంచింది. తిరుమల శ్రీవారి దర్శనానికి తీసుకెళ్తామని, కర్ణాటకలోని కొడగు కొండలు కూడా చూపిస్తామని వారికి హామీ ఇచ్చింది. కానీ మాట నిలబెట్టుకోలేదు. దీంతో ఆ ఎమ్మెల్యేలు క్యాంప్ నిర్వాహకులపై గుర్రుమంటున్నారు. 'తిరుమలకు ఎప్పుడు తీసుకెళతారు? బాలాజీ దర్శనం చేసుకోకుంటే ఎలా?' అని ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక మంత్రి శివకుమార్‌పై ఐటీ దాడుల నేపథ్యంలో కొందరిలో దడ మొదలై స్వరాష్ట్రం వెళ్లిపోతామని మారాం చేస్తున్నారు.



జబల్‌పూర్‌లోని స్కూలు విద్యార్థులు జవాన్లకు రాఖీలు కడుతున్న దృశ్యం

చైనా రాఖీలు కొనొద్దు!.. ఆరెస్సెస్ ప్రచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: "రాఖీ పండగ వచ్చేస్తోంది! పదపద రాఖీలు కొందాం! అని బయలుదేరారా? మీరు కొన్న రాఖీ ఎక్కడ తయారైందో చూడండి! మేడిన్ చైనా రాఖీలు అస్సలు కొనకండి" అంటూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో ఆరెస్సెస్ స్వయంగా ప్రచారం మొదలుపెట్టింది. "సోదరీ మణులారా... దయచేసి చైనా రాఖీలు కొనవద్దు. దీని బదులు మీ సోదరుడికి ప్రేమతో ఓ ఎర్ర దారం కట్టండి. ఆశీర్వాదం పొందండి" అని ఆరెస్సెస్ సూచిస్తోంది. దీనికి మంచి స్పందన కూడా లభిస్తోంది.

ఆఫీసులో రాఖీలు కట్టండి!

న్యూఢిల్లీ : 'ఈనెల 7న రాఖీ పండుగను అన్ని కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలి. ఆ రోజు మహిళా ఉద్యోగులంతా తమ ఆఫీసులోని పురుష సహోద్యోగులకు రాఖీలు కట్టాలి' ఇది డామన్-డయ్యూ సిబ్బంది వ్యవహారాల కార్యదర్శి గురుప్రీత్‌సింగ్ జారీ చేసిన సర్క్యులర్! ఆరోజు అందరూ ఆఫీసుకు రావాలని, రాని వారి జాబితాను తమకు పంపించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వివాదం కావడంతో వెనక్కి తగ్గారు.

బీఎస్ఎన్ఎల్ రాఖీ కానుక

న్యూఢిల్లీ, ఆగస్టు 3: 'రాఖీపే సౌగాత్' (రాఖీ కానుక) పేరిట బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ కస్టమర్లకు కొత్త రీచార్జ్ ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. రూ.74తో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఫోన్లకు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. 1జీబీ డేటా, రూ.74 టాక్‌టైమ్ కూడా. రీచార్జ్ చేయించుకున్న 5 రోజులు వ్యాలిడిటీ. గురువారం నుంచి ఈనెల 12 వరకు ప్లాన్ అందుబాటులో ఉంటుంది. అలాగే 'కాంబో ప్లాన్'లు కూడా ప్రవేశపెట్టింది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.